THE ANDHRA PATRIKA-MADRAS.

సిద్ధముగ నున్నది! సిద్ధముగ నున్నది!

రా జూ - పే దా -
(మార్క్ ట్వేన్) వెల రు 2-0-0
అనువాదం : నండూరి రామమోహనరావు
ఆంధ్ర గ్రంథమాల, పోస్టు బాక్సు 212, మద్రాసు-1.

ANDHRA PATRIKA LIBRARY MADRAS

ఆంధ్రపత్రిక

318268

శ్రీ మద్భగవద్గీత
వ్యాఖ్యానకర్త :
శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావుగారు
ఆ ర వ ము ద్ర ణ ము
వెల రు 4-0-0 పోస్టేజి రు. 0-10-0
ఆంధ్రగ్రంథమాల, మద్రాసు 1

Regd. No. M, 1118 సంపుటం 39. సంచిక 107 FOUNDER : DESODHARAKA K NAGESWARA RAO గురువారం 17-7-1952 వెల 1 అణా. హాలీ 0-1-2.

"నిర్వివాదప్రాంతాలతో ఆంధ్రరాష్ట్రాన్ని ఏర్పాటు చేయండి"

కొరియాలో సమితి సేనల రక్షణ: అమెరికా సేనాని హెచ్చరిక

"క్రిమి ఆయుధాలు వినా ఇతర రకాల ఆయుధాలన్నింట్నీ వినియోగించగలం"

టోకియో, జులై 15 కొరియాలో సమితి సేనలను సంరక్షించుకోవలసిన అవసరమే కల్గితే, ఒక్క క్రిమియుద్ధం వినా, అవసరమైన అన్ని రకాల ఆయుధాలను కమ్యూనిస్టుల మీద సమితి ప్రయోగించి తీరుతుందని అమెరికా సర్వసైన్యాధికారి జనరల్ లాటన్ కాలిన్స్ నేడిచ్చిన పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ స్పష్టం చేశారు

అమెరికాలో అణు శక్తి నుపయోగించి పరీక్ష చేయబడినాయని, అయితే జ్ఞాన్ ఇంకా ఒకటి రెండు సంవత్సరాలు పోతేనేగాని వినియోగంలోకి రావని ఆయన అన్నారు ఈ పరీక్షలు అనేక కారణాలను పురస్కరించుకొని జరిగాయి అందులో ఒకటి రాజకీయాలకు సంబంధించింది కాదు అన్నారు

కొరియా కమ్యూనిస్టులు యుద్ధ విరమణ సమాలోచనలను పొడిగిస్తూ వున్నంతకాలం వారి మిలటరీ స్థావరాలమీద విమానం దాడులు జరుపుతూనే వుంటాయి కమ్యూనిస్టులమీద ఒత్తిడి తీసుకురావడానికి విమాన బలాన్ని పెంచడంకన్నా వేరు మార్గం లేదనే నా అభిప్రాయం కొరియాలో పరిస్థితి ఇట్లావున్నంతకాలం సమితి సైన్యాలు కొరియానుంచి కదలవు ఎట్టి లోటుపాట్లు లేకుండా ఈ సైన్యాన్ని అద్భుత వుంచడంగూడా తేలికే అదీ కాక, అట్టిపని చేయడంవల్ల ఏమున్నా లాభంవుంటే, కొరియాలో ఈ సైనిక ప్రతిష్టంభనను పగలకొట్టి వేయవచ్చు అని ఆయన అన్నారు

దూరప్రాచ్యంలో పరిస్థితుల ఈ మధ్య భాగా బాగుపడినట్లు జనరల్ కాలిన్స్ వ్యక్తంచేసారు ఇండోచైనాలోను, ఫిలిప్పైనులలోను ఈ మధ్య పరిస్థితులు చాలా బాగుపడ్డాయి అని ఆయన విశదంచేసారు

కొరియాలో విమానదాడుల పై అమెరికా సర్వసేనాని వివరణ

అమెరికన్ 5వ సైన్య కార్యాలయం (కొరియా) జులై 14 "కమ్యూనిస్టులు యుద్ధ విరమణ ఒప్పందానికి అంగీకరించే వరకూ వారిమీద మిత్రరాజ్య విమాన దాడులు తప్పవు" అని అమెరికన్ భూసైన్య సర్వసేనాని జనరల్ లాటన్ నేడిక్కడ స్పష్టపరిచారు

ఈయన ఇటీవలే కొరియా రంగాన్నంతటినీ పరిశీలించి మిత్రరాజ్య సర్వసేనాని జనరల్ క్లార్తో సంప్రదింపులు జరిపారు

"కమ్యూనిస్టులు తిరిగీ దాడి జరిపితే వారిని నిలవరించి నిర్మూలించ గల శక్తి మిత్రసేనలకు ఉన్నదని నాకు విశ్వాసంకలిగింది కమ్యూనిస్టులు దాడి చేస్తే దానిని తట్టుకోగల శక్తి దక్షిణ కొరియన్ సేనకు ఏర్పడ్డదని సమితి సేనానులకు నమ్మకంఏర్పడ్డది మిత్రసేనలు కొరియా నుంచి నిష్క్రమించినప్పుడు ఇది చాలా మంచి అంశంగా ఉంటుందని చెప్పవచ్చును. అయితే ప్రస్తుత పరిస్థితి చక్కబడేంతవరకూ మిత్రసేనలు కొరియాను విడిచి వెళ్ళవు కమ్యూనిస్టులు ఉత్తర కొరియాను విడిచి వెళ్ళేవరకూ సమితి సేనలు వెళ్ళవు"అని ఆయన అన్నారు

తన వ్యక్తిగత అభిప్రాయమని చెప్పుతూ, ఉత్తర కొరియా నుంచి చైనా కమ్యూనిస్టులు వెళ్ళేవరకూ మిత్రసేనలు కొరియా విడిచి వెళ్ళవని ఈయన అన్నారు.

నేడు పాన్ ముంజాన్ యుద్ధ విరమణ సంప్రదింపులలో కమ్యూనిస్టు ప్రతినిధులు ఈ వేళ రెండురోజుల విరామాన్ని కోరగా మిత్ర ప్రతినిధులు అంగీకరించారు ఈకోరిక సంప్రదింపుల్లో కొత్త మార్పును సూచించ వచ్చునని భావించబడుతున్నది

మిత్రవిమానాలు యోంగ్యాన్ ప్యోంగ్యాంగ్ కుంపాంగ్ మొదలైన ప్రాంతాలమీద దాడులు జరిపినవి

అమెరికాలో క్రిమి పరిశోధనలు

న్యూయార్క్, జులై 15 అమెరికాలో కనీసం 5 ప్రభుత్వ శాఖలైనా క్రిమిశాస్త్రంలో తీవ్రపరిశోధనలు చేస్తున్నవని చెప్పటానికి దృష్టాంతాలు దొరుకుతున్నవని అమెరికన్ వార పత్రిక 'న్యూస్' నేడు వెల్లడించింది ఆరోగ్య శిక్షణవ్యవసాయ శాఖ, నౌకా సైన్యశాఖలు ఈపని చేస్తున్నవి

ఈసంస్థలు ఈపరిశోధనలు చేస్తున్నవంటే అర్థం అమెరికా క్రిమి యుద్ధం ప్రారంభిస్తుందని కాదనీ, ఎదటి వాళ్లు ప్రయోగిస్తే ఎదురుదెబ్బ తీయటానికే

మనవీ ఈపత్రిక సమర్థిస్తున్నది

ప్రస్తుతం ఈశాఖల పరిశోధన కేంద్రాల్లో ఈకింది కార్యకలాపం జరుగుతున్నది

(1) ప్రకృతిలో దొరికే మామూలు క్రిములకన్నా భయంకర విషంగల క్రిములను పెంపు చేయటం (2) ఇతరులు ప్రయోగించే క్రిముల వ్యాప్తులను ప్రతిఘటించే తత్వం ప్రజలకు కలిగించటం (3) కొత్త క్రిములను వ్యాపింపచేయటంలో సమర్థమైన పద్ధతులను కనిపెట్టటం

అమెరికన్ క్రిమి శాస్త్రజ్ఞులు అమెరికామీద క్రిమిప్రయోగాన్ని గురించి భయపడటం లేదనీ, పుష్టికరమైన ఆహారాన్ని తీసుకుంటున్న తమ ప్రజలకు భయంలేదని భావిస్తున్నారనీ ఆ పత్రిక వ్రాసింది చైనా, సోవియట్ యూనియన్‌లలో ప్రజలు చాలా తక్కువ రకపుతిండి తింటారు కనుక, అక్కడ క్రిమిప్రయోగంవల్ల లక్షల కొలది జనం మరణించే అవకాశం ఉన్నదనీ ఈ పత్రిక వ్రాసింది

కొరియాలో అమెరికా క్రిమిబాంబులను ప్రయోగిస్తున్నట్లు రష్యా చేసిన ఆరోపణ తాను అమెరికా మీద క్రిములను ప్రయోగించటానికి సాకుగా చేస్తున్నదనే పాదాన్ని క్రిమి శాస్త్రజ్ఞుల్లో అధిక సంఖ్యాకులు తోసిపేస్తున్నారని ఆపత్రిక వ్రాసింది.

కౌన్సిల్ ఆఫ్ స్టేట్స్‌లో తీర్మాన ప్రతిపాదన

ప్రస్తుతానికి పరిపాలనా విభజన చాలునని రంగాగారి సూచన

న్యూఢిల్లీ, జులై 16 మద్రాసురాష్ట్రంలో ఉన్న ఆంధ్రప్రాంతాలతో ప్రత్యేక ఆంధ్రరాష్ట్రాన్ని స్థాపించాలని పైడా వెంకటనారాయణగారు ప్రతిపాదించిన అనధికార తీర్మానంమీద స్టేట్స్ కౌన్సిల్ నేడు చర్చను ప్రారంభించింది

సోషలిస్టు ప్రజాపార్టీ సభ్యుడయిన వెంకట నారాయణగారు తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ ఈ విధంగా హెచ్చరించారు

"ప్రజా ప్రతినిధిసభలో ప్రధాని నెహ్రూ భాషా రాష్ట్ర నిర్మాణ తీర్మానాన్ని ప్రతిఘటిస్తూ, ఒక నిస్పక్షపాతప్రతిపాదనవచ్చినట్లయితే దీనిని ఆలోచిస్తామని వాగ్దానం చేశారు ఇప్పుడు నేను ప్రతిపాదిస్తున్న తీర్మానం నిర్దుష్ట మయినదీ, పరిశీలనయినదీ కనుక, దీనిని ప్రభుత్వం అమలు జరపాలి మద్రాసు రాష్ట్రంలో వివాదం లేని తెలుగు ప్రాంతాలు శ్రీకాకుళం, విశాఖపట్నం, కూర్పు గోదావరి, పడమటి గోదావరి, కృష్ణ గుంటూరు, నెల్లూరు, చిత్తూరు, కడప, కర్నూలు, అనంతపూర్, బళ్లారిలోని మూడు తాలూకాలు విడదీసి ఆంధ్ర రాష్ట్రాన్ని తక్షణమే నెలకొల్పాలి.

మద్రాసు నగరం మొదలైన వివాదగ్రస్త ప్రాంతాల విషయమై సరిహద్దు సంఘాలద్వారా పరిష్కారం చేయటమో, లేక మరొక మార్గాన పరిష్కరించటమో చేయవలెను.

సోషలిస్టు ప్రజాపార్టీ సభ్యుడు కొమ్మారెడ్డి సూర్యనారాయణగారు మాట్లాడుతూ ఆంధ్రులు ప్రత్యేక రాష్ట్రాన్ని కోరటంలో నైతికంగా బలం ఉన్నదని అన్నారు

ఆంధ్రులు, తమిళులు తమలో తాము వివాదాంశాలను పరిష్కరించుకోవాలని ఆయన సూచించారు మద్రాసు భవిష్యత్తును పరిష్కర్తృత్వ సంఘం ద్వారా నిర్ణయించాలని అన్నారు

ప్రస్తుతం పరిపాలనను కేటాయిస్తే చాలు

కృషికర్ లోక్ సభ్యుడు ఎన్ జి రంగాగారు మాట్లాడుతూ ప్రస్తుతానికి మద్రాసు రాష్ట్రంలో ఆంధ్ర ప్రాంతాలను ప్రత్యేకంగా విడదీస్తే చాలునని అన్నారు.

"రాష్ట్రాల స్థాపన జరగాలి అంటే అది భాషా విషయకంగానే జరగాలి ఆంధ్రరాష్ట్రాన్ని వివాద రహితంగా ఏర్పాటు చేయవచ్చు ప్రస్తుత తీర్మానం అమలు జరగటానికి దాదాపు ఒక సంవత్సరమయినా పడుతుంది కనుక, పరిపాలనా విభజన జరిపితే ప్రస్తుతం ఆంధ్రులకు తృప్తి కలుగుతుంది అయితే ఆంధ్ర ప్రాంతాలన్నిటిలోనూ ఆంధ్ర ఉద్యోగులే ఉండాలి ఆంధ్రులకూ, తమిళులకూ గల భేదాలను వీలయినంత వరకూ కుదించుకుని రావలసిన సమయం వచ్చింది"

కాంగ్రెస్ ప్రతినిధి కె రామారావుగారు మాట్లాడుతూ ఆంధ్రరాష్ట్ర సమస్యను అటో ఇటో తేల్చివేయాలన్నారు మిశ్రమ ప్రాంతమయిన మద్రాసు ఎన్నటికీ ఆంధ్ర ప్రాంతానికి చెందదనీ తాను అభిప్రాయపడుతున్నానని, దానిభవిష్యత్తునుపెద్దలు నిర్ణయానికి వదిలివేయాలనీ ఆయన అన్నారు

శాంతి కోరితే ఆంధ్రరాష్ట్రం ఇవ్వాలని నరేంద్రదేవ్

సోషలిస్టు ప్రజాపార్టీ సభ్యుడు ఆచార్య నరేంద్రదేవ తీర్మానాన్ని సమర్థిస్తూ, దేశంలో శాంతికోసం ఆంధ్ర రాష్ట్రం ఏర్పడాలన్నారు మద్రాసు నగరాన్ని విభజించటం మంచిదని సూచించారు కాకాకాలేల్కర్ గారు మాట్లాడుతూ భాషా రాష్ట్రాలు ఎంత త్వరలో ఏర్పడితే

(3-వ పేజీ చూడుడు)

అప్రోప్రియేషన్స్ బిల్లు పై కౌన్సిల్ ఆఫ్ స్టేట్స్‌లో చర్చ

ఆహారధాన్యాలకంట్రోల్ రద్దు పైసభ్యులవిమర్శ

న్యూఢిల్లీ, జులై 16 జనరల్ బడ్జెట్టు రాబోయే అప్రోప్రియేషన్ బిల్లునుగూర్చి నేడు భారత రాష్ట్ర సభలో చర్చ జరిగింది ఈచర్చ కేవటితో అంతమౌతుంది కేవు ఆంధ్ర రాష్ట్రం సమస్యను గూర్చిన అనధికార తీర్మానాన్ని చర్చిస్తుంది.

ఈనాడు అప్రోప్రియేషన్ బిల్లు మీద జరిగిన చర్చలో కమ్యూనిస్టు సభ్యులు, సోషలిస్టు సభ్యులు ఆహారధాన్యాల కంట్రోలురద్దు పద్ధతిని విమర్శిస్తూ, ప్లానింగు అన్నది కంట్రోల్లు లేకుండా జరగదని వాదించారు. వీరిని మినహాయించి, యితర ప్రతిపక్షవర్గాలవారు, కాంగ్రెసు సభ్యులు కంట్రోళ్ళ రద్దును హర్షించడమేగాక, ధైర్యంతో అట్టిపని చేసిన మద్రాసు ముఖ్యమంత్రిని వినుతించారు

ఈచర్చలో సభ్యులు చేసిన ఇతర సూచనలు ఇవి ఇండియా ఋణాన్ని తగ్గించాలి ఇండియా రక్షణ బలాలను బలపరచాలి హీరాకుడ్ ప్రాజెక్టును త్వరలో నిర్మించవలసిందని సేవలధియేటరును నిర్మించవలసిందని గూడా సభ్యులు కోరారు.

ఈఅప్రోప్రియేషన్ బిల్లు ప్రజాసభ ఆమోదాన్ని పొంది రాష్ట్రసభ పరిశీలనకు వచ్చింది శ్రీ చందూలాల్ పటేల్ చర్చను ప్రారంభిస్తూ దేశం ఆహార విషయకంగా స్వయంపోషకం కావలసివున్నదనీ, అందువల్ల నీటిపారుదల సౌకర్యాలకు సంబంధించిన ప్రాజెక్టుల నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేయవలసిందని కోరారు గణతంత్ర పరిషత్తు తాలూకు శ్రీ ప్రఫుల్ల చంద్రభంజ్ దేవ్ మాట్లాడుతూ ప్రభుత్వంతెవజాతీయఋణాన్ని తీర్చివేయాలని, లేకపోతే ముందు తరాలవారు కష్టపడవలసి వస్తుందని హెచ్చరించారు

కమ్యూనిస్టు శ్రీ భూపేశ్ గుప్తా ప్రభుత్వం పరిపాలనా విధానాన్ని ఆహారధాన్యాల కంట్రోలు రద్దు పద్ధతిని తీవ్రంగా విమర్శించారు ఆహారమంత్రి శ్రీ కిద్వాయీ ఎక్కువ ప్రకటనచేస్తూ వుండటం శ్రీ భూపేశ్ గుప్తాకు వచ్చలేదు లక్షలకొద్దీ ప్రజలు అన్నంలేక మలమల మాడి చస్తుంటే, దక్షిణాదిని, ఈ కంట్రోళ్లను రద్దుచేయడం ఏమీ బాగుండలేదు. బుద్ధిమంతుడిచిన కాంగ్రెసు మంత్రుల సలహాలు విని ఇట్టి విధానాన్ని అంగీకరించడంవల్ల బ్లాక్ మార్కెట్టర్లు బాగుపడిపోతున్నారు అని ఆయన అన్నారు. అవినీతినిగూర్చి పత్రికాపాత బుద్ధినిగూర్చి కొంత విమర్శ గూడా ఈయన చేశారు

శ్రీ టి ఎస్ పట్టాభిరామన్ శ్రీ రాజగోపాలాచారి ఆహారధాన్యాల కంట్రోళ్లరద్దు విధానాన్ని గట్టిగా బలపరిచారు. కంట్రోళ్లు వున్నందువల్ల బ్లాక్ మార్కెటర్లకు, అవతల ప్రతిపక్షాల్లో వున్న కొంతమంది దళారీ వ్యక్తులకు మంచి లాభం కల్గింది అని ఆయన అన్నారు ప్రొఫెసర్ ఎన్. జి. రంగా ఆహారధాన్యాల మీద కంట్రోళ్ళను రద్దుచేయవలసిందని కోరారు కంట్రోళ్లు వున్నకొద్దీ బ్లాక్ మార్కెట్టులో బస్తా 1 కి 50 రూపాయలు అమ్మింది ప్రొక్యూర్‌మెంటు ధర 19 రూపాయలు, ఈ లేదా రైతులకు గాక కొత్తరకం వర్తకులకు దక్కింది. పాత వర్తకులను ఈ కొత్తకులు ఈ వ్యాపారం లోకి ఎక్కనీయలేదు ఈ కంట్రోళ్ళు తీసివేసిన తర్వాత ఆ పాత వర్తకులు తిరిగి వ్యాపారంలో ప్రవేశిస్తున్నారు. ఇక ఈ కంట్రోళ్ళను రద్దుచేయడం బ్లాక్ మార్కెటర్లకు, రేషనింగు ఉద్యోగాల్లో పనిచేసే వాళ్ళకు కష్టంగా వుంది ప్రజలలో మాత్రం ఎట్టి అలజడీ లేదు,అని ఆయన అన్నాను శ్రీ దేవీ ప్రసాద్ ఘోష్ (జనసంఘం) మాట్లాడుతూ ప్రభుత్వం కంట్రోళ్ళ కుగాని, కంట్రోళ్ళ రద్దుకుగాని కట్టుబడి వుండరాదని, ఎప్పటికి ఏ విధానం అనువుగా వుంటే, దాన్ని అనుసరించాలని సూచించారు

డా॥ రాధాకుముద ముఖర్జీ (నామినేటెడ్) ప్రభుత్వ ఆదాయం తగినంతగా లేకపోవడమే ఈ ఇబ్బందులన్నింటికి కారణమని అన్నారు శ్రీ పృథ్వీరాజ్ కపూర్ దేశానికి ఒక సేవనల్ థియేటర్ వుండాలని, విద్యలో పం ఎక్కువ మొత్తాన్ని ఖర్చు పెట్టాలని కోరారు శ్రీ పి జి కె రెడ్డి (సోషలిస్టు) ఆహార సబ్సిడీలను రద్దు చేయడం అన్యాయమ అనివాదించారు

శ్రీమతి సీతాప్రసాద్ ప్రజలకు చేకూర్చవలసిన సౌకర్యాలను గూర్చి కొన్ని సూచనలు చేసారు గణతంత్ర పరిషత్తు తాలూకు శ్రీ మహంతి నదీలోయ ప్రాజెక్టులు పని చేస్తున్న విధానాన్ని తీవ్రంగా విమర్శించారు ధరలు పెంగకుండా చూడవలసిందని, క్రమంగా కంట్రోళ్ళను తొలగించవలసిన సమయం ఆసన్నమైనదని శ్రీ ఎం సి షా అన్నారు కనీస వేతనాల పద్ధతిని ఖచ్చితంగా అమలు జరప వలసిందని శ్రీ దాజీ కోరారు.

శ్రీకాకుళంజిల్లా అభివృద్ధి

ముఖ్యమంత్రికి నివేదికల సవరణ

మద్రాసు, జులై 16 శ్రీకాకుళం జిల్లా అభివృద్ధి తీసుకోవలసిన చర్యలను వివరిస్తూ శ్రీ కాకుళం జిల్లా కాంగ్రెసు సంఘ ప్రతినిధులు నేడు ముఖ్యమంత్రి రాజగోపాలాచారిగారికి ఒక వినతికను సమర్పించారు.

శ్రీకాకుళంజిల్లా హరిజన సంఘం తరఫున హరిజనుల అభివృద్ధికి తీసుకోవలసిన చర్యలను సూచిస్తూ హరిజన సంఘ ప్రతినిధులు కొత్తపల్లి నరసయ్యగారి నాయకత్వాన మరొక వినతికను సమర్పించారు.

కలకత్తాలో వామపక్షాల ఊరేగింపు పైలాఠీఛార్జి

50 మందికి గాయాలు - 33 రి అరెస్టు

కలకత్తా, జులై 15 ఊరేగింపులు చేయకూడదనే ఉత్తరువును ధిక్కరించి పశ్చిమ బెంగాలు ఎసెంబ్లీభవనపు పక్షబయత్నించిన 4 వేలమంది ప్రజలపై నేడు పోలీసులు బాష్పవాయువు ప్రయోగించారు; లాఠీఛార్జీ చేశారు. కిద్వాయీ ఆహారపథకాన్ని పశ్చిమ బెంగాలులో అమలుచేయాలని ప్రభుత్వాన్ని బలవంతం చేయడానికి వామపక్షాలవారు ఈ ఊరేగింపును జయలు దెరదీశారు. 50 మందికి గాయాలు తగిలాయి 88 గురు అరెస్టయ్యారు. ఇటీకరాయివల్ల ఒక పోలీసు సిపాయికి గూడా గాయాలు తగిలాయి విద్యార్థులనిరోధక సంఘంవారు యేర్పాటు చేసిన ఈ ప్రదర్శనవల్లో వామపక్షాలు అనేకం చేరాయి కమ్యూనిస్టులు మాత్రం చేరలేదు పోలీసువారు కల్పించిన అడ్డంకులను భేదించి లోపలికి ప్రవేశించినందులకు ఊరేగింపు నాయకులు నలుగురు అరెస్టయినారు. రాత్రి ప్రొద్దుపోయి వారిని విడుదలచేశారు పశ్చిమ బెంగాల్ ఎసెంబ్లీ సభ్యుడయిన శ్రీ హేమంత బోసుగూడా వున్నాడు

శాసనసభ్యుడయిన హేమంత బోసు అరెస్టువల్ల యేర్పడిన పరిస్థితిని స్వయంగా తెలుసుకోడానికి సభ్యులు వాయిదా వేయాలనే ప్రతిపాదనమును అధ్యక్షుడు నిరాకరించగా ఎసెంబ్లీ ప్రతిపక్షవర్గసభ్యులు రెండుసార్లు సభనుండి వెడలిపోయారు ఈ సమస్యను సభాహక్కుల కమిటీ విచారించవచ్చునని అధ్యక్షుడు అన్నారు. ముఖ్యమంత్రి శ్రీ బి సి రాయ్ ప్రతిపాదనమును ప్రతిఘటించారు. పరిస్థితులను స్వయంగా తెలుసుకోడానికి బయటికి వెళ్లిన సభ్యులను పోలీసులు కొట్టారని ఇద్దరు వామపక్ష శాసనసభ్యులు అన్నారు.

కాశ్మీర్ - భారత సంబంధాలు

రాజీ కుదరగలదని ఢిల్లీ వర్గాల విశ్వాసం

న్యూఢిల్లీ, జులై 15 కాశ్మీర్‌లో రాజరికాన్ని రద్దుచేసే విషయమై ఇండియా ప్రభుత్వానికి, కాశ్మీర్ ప్రభుత్వానికి మధ్య రాజీ కుదురుతుందని అభిజ్ఞవర్గాల వారు పేర్కొంటున్నారు

ఇట్టి ఒప్పందం ఇండియా ప్రభుత్వానికి, షేక్ అబ్దుల్లాకు అంగీకారయోగ్యంగా వుండేటట్లు తీయారు చేయబడుతున్నది. దీని ప్రకారం కాశ్మీర్ రాజ్యాంగపరిషత్తు, ఒక రాజ్యాధినేతను ఎన్నుకోగా, ఆతడ్డి, అట్టిడుగా రాష్ట్రపతి గుర్తిస్తారు

ఇట్టి మార్గాన్ని అనుసరించడంవల్ల కాశ్మీర్ రాజ్యాంగ పరిషత్తు నిర్ణయానికి, భారత రాజ్యాంగంలో చెప్పబడివున్న అంశాలకు విరోధం సంభవిస్తుంది కాదు సర్వత్ర చక్కబడిపోతుంది భారత రాజ్యాంగం, ప్రతి రాష్ట్రాధిపతి రాష్ట్రపతి చేత నియమింపబడిన వాడై వుండాలని శాసిస్తున్నది

కాశ్మీర్ ఆర్థిక మంత్రి పండిత గిరిధర్‌లాల్ డోగ్రా, నేడు ఇచ్చటికి వచ్చి వుండటం ఈ వార్తలకు కొంత బలాన్ని చేకూరుస్తున్నది. కాశ్మీర్ రాజ్యాంగ పరిషత్తు అధ్యక్షుడు ఖ్వాజా గులాం మహమ్మద్ సాదిక్ నేటి రాత్రికి ఢిల్లీ చేరుకుంటారు షేక్ అబ్దుల్లా రేపు ఉదయం రైలులో వేంచేస్తారు.

శ్రీయం. బాపినీడుగారు

మద్రాసు, జులై 16: మద్రాసు రాష్ట్రంలో ఆంధ్ర ప్రాంతానికి కమ్యూనిటీ ప్రాజెక్టు ప్రత్యేకాధికారిగా నియమింపబడిన శ్రీ మాగంటి బాపినీడుగారు 18 వ తేదీన ఢిల్లీ వెళ్తారు కమ్యూనిటీ ప్రాజెక్టుల నిర్వహణలో మూడు వారాలు శిక్షణ పొంది తిరిగి వస్తారు.

"సంప్రతింపుల పర్యవసానం తేలే వరకూ సమ్మెనోటీసు ఇవ్వవద్దు"

తంతి తపాలా పనివారికి శ్రీ జయప్రకాశనారాయణ్ సలహా

బొంబాయి, జులై 15: ప్రభుత్వంతో తమ కోర్కెలను గూర్చి కొత్త సమాలోచనలను సాగించనిదే సమ్మె నోటీసును ప్రభుత్వానికి జారీ చేయవద్దని శ్రీ జయప్రకాశ్ నారాయణ్ నేడు అఖిలభారత తంతి తపాలా పని వాండ్రకు సలహా ఇచ్చారు ఈ పని వాండ్ర తాలూకు యూనియన్ కార్యవర్గం గత మూడు లో ఆగస్టు 5 నుంచి సమ్మెను ప్రారంభించడం అవునని తీర్మానించింది

శ్రీ జయ ప్రకాశ్ నారాయణ్ ఆ యూనియన్ అధ్యక్షుడు. నేడు పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ, ఈ పని వాండ్ర విషయమై కొత్త సమాలోచనలు ప్రారంభించడానికి అనువైన అవకాశాన్ని ప్రధానమంత్రి, తంతి తపాలా మంత్రి పార్లమెంటులో తమ ప్రకటనలవల్ల కల్గించారు అందువల్ల ఈ సమాలోచనలు అంతు ఏమిటో చూడకుండా సమ్మెకు దిగడం అనుచితం అని ఆయన అన్నారు ఈ అవకాశాన్ని మనం విడవడం తగదు అంతా అనుకుంటే, ఈకోర్కెల విషయమై ఏదో పరిష్కారం కుదురుతుంది అప్పుడు శ్రీ కిద్వాయీగూడా ముందుకువచ్చి ఇందుకు దోహదం ఇస్తారు ఈయనేగాక, ప్రధానమంత్రి, ఆర్థిక మంత్రి గూడా ఈ విషయంలో ఉదారంగా ప్రవర్తించ గలడనే నేను విశ్వసిస్తున్నాను అని గూడా శ్రీ జయప్రకాశ్ అన్నారు

ఈ సమాలోచనలలో తాను పాల్గొనునని, ఈ ఉపవాసం మూలంగా అట్టి అవకాశం తనకు లేదని శ్రీ జయప్రకాశ్ స్పష్టం చేశారు అయితే పని వాండ్ర యూనియన్ కార్యదర్శి శ్రీ దాల్వీ, ఉపాధ్యక్షుడు శ్రీ లాలా అచింతరాం ఈ సమాలోచనలలో పాల్గొంటారు అని ఆయన చెప్పారు.

సమ్మెకాలం వేతనాన్ని గురించి శ్రీ కిద్వాయీ ఇచ్చిన వాగ్దానాన్ని గూర్చి జరుగుతున్న వివాదాన్ని ఇంతటితో ఆపివేయ వలసిందిగా ఆయన అందరిని కోరారు శ్రీ కిద్వాయీ చెప్పిన మాటలను నేను ఆమోదిస్తున్నాను ఇందులో తప్పంతానాది అ తప్పుకు శిక్షగానే ఈ నిరాహార దీక్ష వహించాను ఇప్పుడు ఇక శ్రీ కిద్వాయీ నిరూపించి లాభంలేదు అని శ్రీ జయప్రకాశ్ అన్నారు

గుజరాత్ తంతి తపాలా పనివారి యూనియన్‌వారు, ఆగస్టు 15 నేడిన సమ్మెను ప్రారంభించాలన్న తీర్మానాన్ని బలపరిచారు.

అఖిల భారత తంతి తపాలా పనివారి యూనియన్ తరఫున ఒక ప్రతినిధి వర్గం జులై 17 వ తేదీ నాడు తంతి తపాలా మంత్రిని, తంతి తపాలా శాఖ డైరెక్టర్ జనరల్‌ను కలుసుకుంటారు ఆ పని వాండ్రు కోర్కెలను గూర్చి చర్చించడానికి రావలసిందిగా ఈ యూనియన్‌కు ఆహ్వానం వచ్చింది ఈ సమాలోచనలు సంతృప్తికరంగా సాగి, ఒప్పందం కుదిరితే నూరనలు కన్పించే పక్షంలో సమ్మెనోటీసును జారీ చేయడాన్ని వాయిదా వేస్తాం అని ఆ యూనియన్ కార్యదర్శి శ్రీ దాల్వీ అన్నారు.

"పార్లమెంటులో భాషారాష్ట్ర తీర్మానఓటమి కాంగ్రెసుఓటమే"

స్వామి సీతారాం అభిప్రాయం

భీమవరం, జులై 15 "భారత యూనియన్ ప్రజాప్రతినిధి సభలో భాషారాష్ట్ర తీర్మానం వీగిపోవడం రాజకీయంగా, పార్టీ విషయకంగా ప్రభుత్వానికి విజయమే అయినప్పటికీ వాస్తవానికది, కాంగ్రెసుకు, భాషా ప్రయుక్తంగా రాష్ట్రాలను పునర్వ్యవస్థీకరించాలనే గాంధి సిద్ధాంతానికి పరాజయమే" అని స్వామి సీతారాం అన్నారు

"భాషారాష్ట్ర తీర్మాన ఓటమి బిటిషు పద్ధతిన విడిపోభావంలో పరిపాలన కొనసాగటానికి విజయం సంప్రాప్తింపచేయడం, ప్రజాస్వామ్య ధర్మసూత్రాలను ప్రత్యక్షంగా ఉల్లంఘించడం బహుజనఓటును పనికిమాలినదిగా చేయడం పౌరులకు తమదేశ పరిపాలన వ్యవహారంలో పాల్గొనగలహక్కును నిరర్థకంచేయడం" అని స్వామీజీ విమర్శించారు

"భాషనుబట్టి రాష్ట్రాలను పునఃవిభజించినట్లయితే, యిప్పుడున్న ఆరు రాష్ట్రాలు పోయి వాటిస్థానే ఆరు కొత్త రాష్ట్రాలు యేర్పడుతవి వచ్చే జనరల్ ఎన్నికలలోగాని, లేదా దక్షిణాదిన ఉపఎన్నికలలోగాని, ఓటర్ల నిర్ణయం

(3 వ పేజీ చూడుడు)

మల్లంపూషా ప్రాజెక్టు

కేంద్రంనుండి కోటిరూపాయలు

మదరాసు, జులై 16 మల్లంపూషా ప్రాజెక్టు నిర్మాణ కార్యమునకై కేంద్ర ప్రభుత్వం ఒక కోటి రూపాయలు ఋణము యిచ్చేందుకు అంగీకరించియున్నందున డబ్బులేని కారణంగా మందగింపుచేసిన ఆ ప్రాజెక్టు ఇప్పుడు పూర్తి ఉధృతంతో తిరిగి పాగింపబడుతోందని పబ్లిక్ వర్క్స్ మంత్రి శ్రీ ఎస్ రంగారెడ్డిగారు అసెంబ్లీలో ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు

పాక్ సైనికులకూ ఫక్తూన్లకూ మధ్య 12 గంటల ప్రచండయుద్ధం

కాబూల్, జులై 15: గత వారం మిరాన్‌షావద్ద పాకిస్తాను సైనికులకును ఫక్‌తూన్లకును 12 గంటల పర్యంతము జరిగిన యుద్ధంలో 15 మంది పాకిస్తానీ సైనికులు. ముగ్గురు ఫక్‌తూన్లు మరణించారని ఆఫ్‌తార్ వార్తాసంస్థ ప్రకటించింది పర్యవక్‌తూన్‌స్థానులోని తమ సైనికులకు ఈ పాకిస్థానీ సైనికులు 18 వాంటెలమీద ఆహారపదార్థాలు తీసుకొనివెళ్లుతూ వుండగా ఫక్‌తూన్లు అడ్డంకొట్టారు అంతట ఉభయపక్షంకు హోరాహోరీగా పోరాటం జరిగింది వాంటెలు, వాంటెలమీదవున్న ఆహారపదార్థాలు అన్నీ ఫక్‌తూన్ల వశమైనవట.

గంటల పంచాంగం

పందన సంవత్సర ఆషాఢ బ॥ ఏకాదశి

1952 సం॥జూలై 17 గురువారం

గు॥ ఏకాదశి రా॥9-31 కృత్తిక ప 2-11 వర్జ్యం లేదు

బ॥ ద్వాదశి జూలై 18 శుక్రవారం

శు॥ ద్వాదశి రా॥ 10-50 రోహి పా॥4-3 వర్జ్యం ఉ 7-25 ల 9-8 కు ఖ రా॥ 10-9 ల 11-54 కు.

ఆంధ్రపత్రిక

ఒరులేయవి యొనరింపని పరమన
ప్రియము తన మనుజుల కగి కా
పురులకు పలికెడుటకిది పరాయణము
పరమధర్మపదము కాళిన్ (మహాభారతము)

పందన సం॥ ఆషాఢ బ॥ ఏకాదశి

గురువారం

పరిపాలనా పద్ధతులు

దేశం పర్యవ్యవతంత్రం కావడానికి పూర్వం ప్రభుత్వ వ్యవహారాలు ఎలా సాగుతూ వుండేవో ఇప్పుడూ అలాగే సాగుతూవున్నవి పరిపాలనలో విశేషమైన మార్పు ఏమీ రాలేదు 1947 కు పూర్వం ప్రజలు ఏ చిన్న పని కావాలన్నా ప్రభుత్వ కార్యాలయాలవద్ద పడికాపులుకాస్తూ వుండవలసివచ్చేది ఆ అవస్థ సామాన్య ప్రజలకు ఇప్పటికీ తప్పలేదు ప్రభుత్వోద్యోగులు ప్రజాసేవకులు అనే భావం అధికారులలో కలుగలేదు దేశాన్ని పరిపాలించడం అంటే దేశంలోని ప్రజల కష్టాలను విచారించి వాటిని తొలగించడం, ప్రజల అవసరాలను తెలుసుకొని వాటిని తీర్చడం అన్న భావం ప్రభుత్వోద్యోగులకు లేదు. ప్రభుత్వ యంత్రాగారంలోని యంత్రాల్లాగానే అధికారులు పరిపాలనా బాధ్యతలను నిర్వహిస్తున్నారు. ఈ పరిస్థితి పూర్తిగా మార్పుచెందాలని, అధికారులకు అందే ప్రతివిజ్ఞాపన, ప్రతి అక్షేపణ నిర్జీవ ప్రతిమలకు సంబంధించినదికాదని, ప్రజల జీవితానికి సంబంధించిందని అధికారులు గ్రహించాలని ప్రధాన మంత్రి పండిట్ నెహ్రూ ఈ మధ్యనే హెచ్చరించారు ఈ హెచ్చరికను ప్రభుత్వోద్యోగులు గమనించినట్లుకన్పించదు ప్రజలు, వారు ఏ తరగతికి చెందినవారైనప్పటికీ అధికారుల వద్దకు తమ కష్టనిష్ఠురాలను విన్నవించుకునేందుకు వెళ్ళినప్పుడు, అధికారులు మర్యాదగా ప్రవర్తించడమే గాక, ప్రజల విజ్ఞాపనలను సావధానంగా విని, అప్పటి కప్పుడు శాంత చేయడానికి అవకాశం వుంటుందో అంతా చేసిగాని, లేక ప్రజలు కోరిన పనులను పూర్తిచేయుటలోగల సాధకబాధకాలను నచ్చచెప్పిగాని పంపిన, తమ పని కాకపోయినా అయినట్లే ప్రజలు తృప్తిపడగలరు మంచిపని చేయగల శక్తి సామర్థ్యాలు లేకపోయినా కొందరు అధికారులకు మంచి మాట చెప్పే నేర్పరితనమైనా వుండదు దాదాపు రెండు మండల సంవత్సరాలుగా వస్తున్న ఈ "సంప్రదాయానికి ఒక్కసారి స్వస్తిచెప్పడం సాధ్యం గాకపోవచ్చు మనస్తత్వం ఒక్కసారి మార్పు చెందదు

అయితే క్రింది అధికారులకు పై అధికారులు మార్గదర్శకులు కావాలి. అధికారి లందరికి ప్రజాప్రతినిధులు, మంత్రులు మార్గదర్శకులు కావాలి గత అయిదారు సంవత్సరాల్లోనూ ప్రతి ప్రభుత్వ కార్యాలయం ఇంచుమించు ఒక పంచాయతీ బోర్డు ఆఫీసుగా తయారైంది పరిపాలనా వ్యవహారాల్లో "ప్రజాప్రతినిధులు"ఎక్కువగా జోక్యం కల్గించుకున్నారు కొన్ని సందర్భాల్లో ఈ ప్రజాప్రతినిధులే ప్రభుత్వాధికారులుగా ప్రవర్తించడం కూడా జరిగింది వీటన్నింటి వల్ల రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం గాక పార్టీల ప్రభుత్వం ఏర్పడింది

రాజగోపాలాచారిగారు ముఖ్యమంత్రిగా రాష్ట్ర పరిపాలనాబాధ్యతను స్వీకరించిన తరువాత ఈ పరిస్థితి పూర్తిగా మారిపోయింది ప్రజాప్రతినిధులు తమ బాధ్యతలను, స్థానాన్ని తెలుసుకొని వ్యవహరిస్తున్నారు కాని అధికారుల మనస్తత్వం మాత్రం పూర్తిగా మార్పుచెందలేదు "జిల్లా పరిపాలన,""ప్రభుత్వసిబ్బంది" డిమాండ్లపై ఖూడు రోజుల పర్యంతం జరిగిన-చర్చను పరిశీలించితే సభ్యులందరూ ఇదే అభిప్రాయాన్ని వెల్లడించినట్లు స్పష్టమౌతుంది ప్రభుత్వోద్యోగులు ఎంతెంత జీతాలు తీసుకున్నా ప్రజలకు ముఖ్యమైంది తమ అవసరాలను తీర్చడంలో అధికారులు ప్రదర్శించే వైఖరే రాజగోపాలాచారిగారు రివెన్యూ బోర్డును రద్దుచేయకపోవచ్చు పరిపాలనా వ్యయాన్ని తగ్గించేందుకు కొంత సిబ్బందిని తగ్గించడానికి ఇష్టపడకపోవచ్చు ఇందుకు ప్రజాసామాన్యం ఆక్షేపించదు. అధికారులు తమంతట తాము ప్రజల కష్టాలను తెలుసుకుని, వాటిని తొలగించేందుకు ప్రయత్నించకపోయినా ప్రజలు తెలుపుకున్నా అధికారులు ప్రజల విన్నపాలనైనా విచారించి తగు చర్య తీసుకుంటే, ప్రజలు తృప్తిపడతారు ఇట్టి మార్పులను తీసుకురావడానికే శ్రీ రాజగోపాలాచారిగారు ప్రయత్నించాలి ప్రభుత్వోద్యోగుల్లో ఈ మార్పు వస్తే లంచగొండితనం అవినీతి వాటికవే నిర్మూలనమౌతవి లంచాలిచ్చి పనులు చేయించుకోవలసిన అవసరం ప్రజలకు వుండదు

జిల్లాల పరిపాలనక్రిందరు 6 కోట్ల ఖర్చుకు అసెంబ్లీ ఆమోదం

సభ్యుల విమర్శలకు రివెన్యూమంత్రి జవాబు

మదరాసు, జూలై 16 మదరాసు అసెంబ్లీలో నిన్న రివిన్యూమంత్రి శ్రీ యం ఏ మాణిక్యవేలు నాయకరు గారు జిల్లా పరిపాలనా పద్దు కుగాను రు 59615400 మొత్తమును ప్రభుత్వానికి మంజూరు చేయవలసిందిగా ప్రతిపాదన గావించారు.

శ్రీ తెన్నేటి విశ్వనాథంగారు ప్రసంగం చేయకుండా పై డిమాండునుండి వందరూపాయలు తగ్గించవలసిందని కోత తీర్మానము ప్రతిపాదించారు

శ్రీ పెద్దిరెడ్డి తిమ్మారెడ్డిగారు (పీలేరుకృషికర్లోక్) గత అయిదేళ్లు అనుభవం బట్టి జిల్లా పరిపాలనా విషయంలో ప్రభుత్వానికి కంట్రోలు లేకపోయింది జిలా అధికారులు యథేచ్ఛగా తమ యిష్టానుసారం అధికారం చలాయిస్తూ వచ్చారు రాయలసీమలో ఖనిజసంపద విశేషంగా ఉన్నది ఆ ఖనిజములను ప్రయోజనకరమైన విధముగా ఎంతవరకు ఉపయోగించుకొనవచ్చునో విచారణ చేయించాలి రాయలసీమలో ఖనిజ సంపద అభివృద్ధి చెయ్యాలంటే కాలేజి స్థాపించాలి

రాయలసీమ యందలి ప్రతి జిల్లాకు విద్యుచ్ఛక్తితో నడుపబడే డ్రిల్లింగ్ పరికరములు సప్లయి చేయాలి

శ్రీ చిన్నతంబి శేఖర్ గారు ఆంధ్ర జిల్లాలకు ఆంధ్రులు పరిపాలనాధ్యక్షులుగా నియమిస్తే పక్షపాతం లేకుండా పనులు ఆదర్శంగా జరుగునని సూచించారు

శ్రీ కమతం షణ్ముగం (కందుకూరు-కాంగ్రెసు) మంత్రిగారి ప్రతిపాదనను బలపరుస్తూన్నాను కందుకూరుతాలూకా రాళ్ళపాడు ప్రాజెక్టు పని మందం చేసినట్లు తెలుస్తున్నది 50 లక్షలు ఖర్చు పెట్టి పాకలుఅన్నీ పూర్తి అయిపోయిన తర్వాత ఇప్పుడు ఆ పనిని నిలిపితే ఎంతనష్టమో గమనించి ఆ పనిని నిలుపకుండా త్వరితంగా పూర్తి చేయిస్తారని ఆశిస్తున్నాము.

పాలేరుస్కీము విషయములో 6 కోట్ల లెవల్స్ తీసివారు ఎన్నో సంవత్సరములనుండి ఆందోళన చేస్తున్నను, ఆ పనిని చేయలేదు

రెడ్డికాలువ అవకట్టవద్ద నీళ్ళు పార్లకాలువలోకి 8 మైళ్ళవఱకు వచ్చి అచ్చట కట్టతెగిన కారణం చేత నీళ్ళన్నీ ఏటికి పోయినవి

రేవేల ఏకరాల సాగుబడిగల యీ చెఱువు స్వభావసిద్ధముగ నిండినను కట్టతెగి నీళ్ళన్నీ వృథా అయిపోయినవి. అందుచేత అచ్చటి రైతులు దీనురై విలపిస్తున్నారు

మొన్న మే నెలలో సంభవించిన గాలివానలకు కందుకూరు పాదిలి తాలూకాలలో చాల చెఱువులకట్టలు తెగిపోయినవి ఆ తెగిన చెఱువుల మరమ్మతుకు ప్రభుత్వం వెంటనే పూనుకొని చదివించే వర్షఋతువు లోపల చక్కచేయకుంటే 4-5 నుండి వర్షాలులేక కరువుతో బాధపడుచుండు ఆ రెండు తాలూకాలు మరింత ఆధ్వాన్న పుస్థితికి రాగలవు

కందుకూరు తాలూకాలో ప్రవహించు పాలేరునదికి జిల్లేళ్ళమూడి-విక్కిరాలపేటవద్ద ఆనకట్ట కట్టుటకై 17½ లక్షలు ఎస్టిమేటు వేసియున్నారు

ఈ పని ఎస్టిమేట్ ప్రకారం పూర్తి అయితే బ్రిటిషుంట-పాకల సోమరాజుపల్లి - బంగినపల్లె - మున్నగు పెద్ద గ్రామాలకు ఆ నీరు పారి ఇప్పుడుండే సాగుబడిగాక ఇంకా ఎన్నో వేల ఎకరాలు సాగులోనికి వచ్చి తాలూకాకంతకు క్షేమమే లేకుండా పోతుంది.

కందుకూరులో సబ్ మేజస్ట్రేటు కోర్టు పత్తివేయుటచేత 40 మైళ్ళ దూరములో నున్న కావలికోర్టుకు వెళ్ళవలసి యున్నది

సింగరాయకొండ కందుకూరు కొండపి గుడ్లూరు ఈ పోలీసు స్టేషనల నుండి ప్రతిచిన్న కేసుకుగూడా కావలికి వెళ్ళవలసి యుండుటచేత పోలీసువారికి ఖర్చులు ఎక్కువగుటయేగాక పార్టీలు నానా ఇబ్బందులకు లోనగుచున్నారు

ఇంతేగాక కందుకూరు కావలి తాలూకాలకు కలసి ఒక మేజస్ట్రేటు ఉండుటచేత కేసులుగూడా ఆలస్యమగుచున్నవి.

ఈ ఇబ్బందులను గమనించి ఆ కోర్టును తిరిగి కందుకూరులో ఉంచునట్లు ఉత్తర్వు లివ్వవలెను

జాతీయ భాషయగు హిందీ హైస్కూళ్ళలోవారానికి 3 పీరియడ్సు ఉండగా 2 పీరియడ్సే చేసినారు హిందీ పండితులకు ఇతర పండితులతో పాటు 1948 నుండి వ్యత్యాసపు జీతాలు కట్టివ్వక 1949 నుండే ఇచ్చినారు

ఎస్ ఎస్ ఎల్ సి గా నుండి హిందీలో విశారదడిగ్రీ పొందినప్పటికి అవర్డ ఉపాధ్యాయులతో సమానంగా రు 40/- స్థిరజీతంగా నిర్ణయించియున్నారు

కనీసం III ఫారంవఱకు బోధించు హిందీ పండితులకు 45-5-85 వఱకైనా స్కేలు నిచ్చి తిగిన ప్రోత్సాహమిచ్చిదిరనిన్నీ ప్రాథమిక పాఠశాలల టచర్లందరూ వారికిచ్చే వేతనాలతో జీవనాలు గడుపుకోలేక నానా అవస్థలు పడుతున్నారు. కావున వారి యొక్క వేతనాభివృద్ధిని గురించిన్ని ఆలోచించాలి

కఱువు ప్రాంతమైన కందుకూరు పాదిలి తాలూకాలలోని వ్యవసాయదారులకు జీవనభృతి ఋణాలు తక్కావి ఋణాలు విరివిగా నిచ్చి యీ కఱవు సర్దుకొంటేవఱకు తగిన సహాయం చేయవలెను

కావలితాలూకా పెదపవని ఎస్టేటు యిలాకాలో భీమవరప్పాడు గ్రామహరిజనులు 40 కుటుంబములవారు భూమిలేని పేదవారు. ఆ గ్రామములో వుండే పోరంబోకు భూమిని సాగుచేసుకొనుటకై వీలు చెయ్యాలి

హరిజనులకిచ్చే స్కాలర్ షిప్పులలో గతసంవత్సరం యిచ్చిన దానికంటె ఈ సంవత్సరం 2 లక్షలు తగ్గింపబడినది

హరిజనవిద్యార్థులు కాలేజీలలో ఫీజు వగైరాలకు కట్టవలసియున్నది అది కట్టుటకు శక్తిలేక అనేకమంది విద్యార్థులు చదువునే చాలించుకొనుచున్నారు హాస్టల్సులో 'కాషుకుమసీ' అనే పేర్కొంద కొంత పైకం చెల్లించమంటున్నారు ఈ మొత్తమును ప్రభుత్వమువారే చెల్లించుటగాని లేక హాస్టలు మేనేజర్లకు హామీ ఇచ్చుటగాని చేసి హరిజనవిద్యార్థుల ఉన్నత విద్యాభివృద్ధికి దోహద మిస్తారని ఆశిస్తున్నాను

రెండవరోజు చర్చ

మద్రాసు, జూలై 16 నేడు అసెంబ్లీ శ్రీ జె శివషణ్ముగంపిళ్లై అధ్యక్షతన సమావేశమైనప్పుడు "జిల్లా పరిపాలన డిమాండ్"పై చర్చ కొనసాగింది జిల్లా పరిపాలనను పలువురుసభ్యులు తీవ్రంగా విమర్శించారు

శ్రీ ఎ గోవిందస్వామి కోతి ప్రతిపాదనను బలపర్చారు

శ్రీ ఆర్ వి స్వామినాథన్ - కలెక్టర్లకు వారి విచక్షణ వినుసరించి ఖర్చు చేయుటకు కొంత గ్రాంటు వుంది ఈ గ్రాంటు ఎక్కడ ఎల్లా కలెక్టర్లు వినియోగించినదీ తెలుసుకొనగోరుచున్నాను ప్రభుత్వం గ్రామాలపట్ల ఎక్కువ శ్రద్ధవహించాలి

శ్రీ కొల్లా వెంకయ్య జిల్లా పరిపాలన అవినీతి, పక్షపాతము భూయిష్టంగ వుంది గ్రామ కరణాలలో చాలమంది అవినీతిపరులుగ వున్నారు మువసబులు కూడ అంతే గ్రామాలలో రైతులు సుఖంగా వుండాలంటే పరిపాలనా యంత్రాంగంలో మార్పు జరగాలి 10, 15 ఏళ్లనుండి పాగుచేయుచున్న పోరంబోకులకు పట్టాలు ఇవ్వటం లేదు అవినీతితొలగవలెనంటే రెండు చర్యలు తీసుకోవాలి లంచం ఇవ్వటం నేరంచేస్తూ కేంద్రం శాసనం తీసుకొనవచ్చింది తప్పనిసరియై ప్రజలు లంచం ఇస్తున్నారు భూమి లేనివారికి భూమిఇస్తే లంచం ఇవ్వటం తగ్గుతుంది గ్రామోద్యోగులకు జీతాలు బాగాఇస్తే లంచం పుచ్చుకోటం పోతుంది అసలు గ్రామోద్యోగులను తీసివేసి ఆ కార్యనిర్వహణకు గ్రామ కమిటీలను ఏర్పాటు చేయాలి అప్పుడు ముఖ్యమంత్రి వాంఛించినట్లు అవినీతి తొలగిపోతుంది ప్రజలను విశ్వాసంలోకి తీసుకొని అవినీతికి కారణములను తొలగించాలి. కాని ముఖ్యమంత్రికి ప్రజలను విశ్వాసంలోకి తీసుకోదలచలేదు

జనాబ్ పీతీపాహెబ్ ప్రభుత్వం మలబార్ జిల్లా ప్రజల సౌకర్యంగూర్చి ఏమీచర్యలు తీసుకొనటంలేదన్నారు

శ్రీ కోవి రామయ్యచౌదరి జిల్లాలో పరిపాలన మాంత్రీకుడు పెను భూతమును సృష్టించి దానికి ఆహారం పెట్టలేక ప్రజలను పీక్కుతినమనివదిలినట్లుగ వుంది. ప్రజలఎడల ఉద్యోగులకు గౌరవంలేదు రివిన్యూడిపార్టుమెంటు ప్రభుత్వానికి శత్రువుకుమించిన శత్రువు అయింది ఆర్డర్లు అమలు జరగవు క్షామనివారణ పనులు దరిమిలా ప్రజలకు గ్రామస్థులకు ఉపయోగించేటట్లు జరుగుటలేదు. ఉదయగిరి తాలూకాలో గంజికేంద్రాలను మూసివేసినట్లు వర్తమానం వచ్చింది సమాజ వికాస కేంద్రాలకు అనధికార ఉద్యోగులను నియమించడంలో ఈ ప్రభుత్వంగూడా పూర్వమంత్రివర్గ పంథానే అనుసరించింది ఇది శోచనీయం

ఆంధ్రరాష్ట్రం గూర్చి ఏదోవ్రాసి ఏమీ వ్రాయలేదని ముఖ్యమంత్రి అన్నారు నెస్పేదిఒకటి చేసేదిఒకటి మంత్రులుస్థిరపడితే ఇల్లూవుంటే యధారాజా తథా సేవకః అన్నారు వరదలవల్ల మర్రిగుంట వాసులకు నష్టం కలిగిందని తెలిపినా ప్రభుత్వం ఆలసత్వం లేకుండా వుంది

శ్రీ యం పెంటన్నాయుడు కొండజాతులపట్ల ప్రభుత్వం శ్రద్ధ వహించాలన్నారు.

శ్రీ పేటరామారావు -జమీందారీ ప్రాంతంలో రైతులకు అడవులలో పశువులను మేపుకొనే అధికారంలేకుండా వుంది. ప్రభుత్వం జమీందారీ ప్రాంతములను వశపరచుకొన్న తరువాత భూమిలేని వారినుండికూడ శిస్తువసూలు చేస్తున్నది జమీందారీ ప్రాంతంలో ప్రజలస్థితి చాల నికృష్టంగా వుంది ప్రజలు ఏవిన్నపం చేసుకున్నా ఉద్యోగులు నిరంకుశంగ వ్యవహరిస్తున్నారు.

శ్రీ పద్మప్రభ గౌండర్ -వైజాగ్ కాలనీ ప్రజల వెనుకబాటుతనానికి అభివృద్ధి కి ప్రభుత్వం ప్రత్యేకశ్రద్ధ తీసుకోవాలి

శ్రీ రాజా చిదంబరం -ముఖ్యమంత్రి మదరాసు పెరియారు దేశంలోకల్లా సమర్థమైందనిఅన్నారు జిల్లాల్లో కూడ సమర్థమైన పరిపాలన లేనిచో పరిపాలన సక్రమంగ జరుగదు జిల్లా పరిపాలనలో ఈస్టుఇండియా కంపెనీ చాయ పోలేదు రోజులు మారాయి జిల్లా పాలకుల స్వభావం మారాలి బోర్డు స్టాండింగ్ ఆర్డర్ల పనుసరించిపరిపాలన జరగటం పోవాలి స్థానిక అధికారులకు అధికారాలు లేనందున చిన్నచిన్న పనులు గూడ శీఘ్రంగ జరుగుటలేదు జిల్లా బైనందిన పరిపాలనలో ప్రభుత్వం ఎక్కువగ కల్పించుకోగూడదు.

శ్రీ లక్ష్మీపతి నాయకర్ ఘాట్లాడుతూ జమీందారీ గ్రామాల్లోని గ్రామోద్యోగులకు గవర్నమెంటు గ్రామ ఉద్యోగులకు ఇచ్చే వేతనాలు ఇవ్వాలి అదీకాక జమాబందికి వచ్చే గ్రామోద్యోగులకు అలవెన్సు ఏదైనా ఇవ్వాలి

శ్రీ సిద్దన్న గౌడుగారు -జిల్లాఅధికారులు జమాబంది జరుపునపుడు గ్రామోద్యోగులు వారికి సప్లయిలు చేసే పద్ధతి మాన్పించాలి అన్ని శాఖలలో మామూళ్లు తీసుకొనే ఆచారం నిర్మూలించాలి గ్రామోద్యోగుల జీతాలను పెంచకపోతే లంచగొండితనము అవినీతి నిర్మూలించడం కష్టసాధ్యం కాగలదు. జమాబంది పద్ధతిని అసలు మానాలి

శ్రీ చెంచుగారునాయుడు (కందుకూరు) గారు డిమాండును బలపరుస్తూ యిల్లా చెప్పారు "జిల్లా అధికారులు సామర్థ్యవంతులు ప్రజాసేవాశక్తి గలవారు అయియుండాలి అప్పుడే ప్రజోపయోగకరమైన కార్యములను చేయగలరు కనిగిరి పాదిలి తాలూకాలలో యిర్రిగేషను స్కీములు మంజూరు చేయాలి గరువు పనులు పంటకాలం వరకు సాగించాలి

శ్రీ కే వీరన్న పడాల్ — విశాఖ ఏజెన్సీ ప్రాంతాల అభివృద్ధి పరచాలి ప్రజలకురాకపోకల సౌకర్యాలు కలిగించాలి ఉచిత భోజన సౌకర్యములతో హాస్టెలు పెట్టాలి నరసిపట్నంబోర్డు హైస్కూలు ప్రభుత్వం తీసుకొని నిర్వహించాలి కొండజాతి ప్రజల తాలూకా భూములు ఇతరులు స్వాధీనపరుచుకొన్నవాటిని తిరిగి వారికి సంక్రమింపచేయాలి ఏజెన్సీ ప్రాంతానికి ఒక ప్రత్యేక కలెక్టరును నియమించాలి కాంగ్రెసు ప్రభుత్వం వచ్చిన తరువాత ఒక్క కలెక్టరు ఏజెన్సీ ప్రాంతాలలో పర్యటన చేయలేదు ఆ ప్రాంతాలలో మలేరియాను నిర్మూలించి ప్రజల ఆరోగ్యమును రక్షించాలి.

మంత్రిగారి సమాధానం

రెవన్యూశాఖా మంత్రి ఎం ఏ మాణిక్యవేలు నాయకర్ గారు చర్చకు సమాధానంగా ఇల్లా చెప్పారు

"సుబ్రహ్మణ్యం కమిటీ భూమి సంస్కరణ నివేదిక సిఫార్సులు, అభిప్రాయం నివేదిక రాఘవేంద్ర రావు నివేదిక ప్రజాభిప్రాయాన్ని ప్రభుత్వం పరిశీలిస్తోంది యీ ఆలోచన పూర్తి అయ్యాక తగు చర్య తీసుకుంటాము రెవన్యూబోర్డు వారి వ్యవహార సరళి విస్తృతమైనందున ఈ బోర్డును రద్దుచేయ వీలులేదు పైగా విధాన నిర్ణయాల్లో ఈ బోర్డు చాలా తోడ్పడుతోంది వారు చేసే పనితో పోల్చినప్పుడు వారి నిమిత్తం అయ్యే ఖర్చు చాలా తక్కువ ప్రత్యేక ఉద్యోగులుగా ఉంచడంకన్న బోర్డు రెవన్యూశాఖ మంత్రాంగాలలోగా ఉంచడమే వీలు అంతమార్పు అవసరంలేదని కమిటీవారునూచించి ఉన్నారు గాని బోర్డు మెంబర్లహోదా ఎక్సు అఫిషియో సెక్రటరీలుగా ఉండాలని సిఫార్సు చేశారు ఈ సిఫార్సులన్నీ ప్రభుత్వ ఆలోచనలో ఉన్నవి ఏజెన్సీ ప్రాంతాలు చాలా పనకపడి ఉన్నవి వీటి అభివృద్ధికి ప్రభుత్వం తగువిధంగా యత్నిస్తోంది

'1949 రాయలసీమ అభివృద్ధి సలహా సంఘ సిఫార్సుల ననుసరించి పెన్నారు కుముద్వతి, ఎనుప పెన్నారు, పైన వానితిప్ప ప్రాజెక్టులకు ప్రభుత్వం లూనుకొన్నది పి పెంటు, లీథాఫాక్టరీల స్థాపనకు ప్రభుత్వం నిర్ణయించినది రోడ్డు అభివృద్ధి కార్యక్రమానికి పూర్తి గ్రాంటులు ప్రభుత్వం ఇచ్చింది రాయలసీమ వారంటే వాళ్ళకొంతకష్టం దక్షిణ దేశంలో రైతులకు, యజమానులకు ఉన్న స్నేహాన్ని వృద్ధిచెయ్యడానికి నేను బడ్జెటు సమావేశానంతరం అక్కడకు పడితాను రెవెన్యూశాఖను సమర్థంగా నిర్వహించి, శిస్తువసూళ్లు బాగా జరుపబడినవి కొంత లంచగొండితనం దాన్ని నివారించడానికి దండన యంత్రాంగాన్ని ప్రభుత్వం నియమించింది అది న్యాయవహరిస్తోంది. ఇక ప్రతిపక్ష నాయకులు పరసులు గనుక కోత తీర్మానం ఉపసంహరించుకుంటారని ఆశిస్తున్నాను

ప్రతిపక్ష నాయకులు: నేను పరసుణ్ణి గనుక నేకోత తీర్మానాన్ని ఉపసంహరించుకోవడం లేదు (నవ్వు) కోత తీర్మానం ఓటుకుపెట్టబడి వీగిపోయింది రెవెన్యూపద్దుకు సభివారు అంగీకరించారు

అంతితో సభ మధ్యాహ్నం 2½ గంటలకు వాయిదాపడింది

తిరుపతి పురపాలక సంఘం

వీధులు సందులు బాగుచేయుటకు 50 వేలరుల మంజూరు

తిరుపతి, జూలై 14 తిరుపతి పురపాలకసంఘంవారు యీ రోజున చైర్మన్ పి యన్ రామయ్యగారి అధ్యక్షతన సమావేశమై పట్టణంలో వీధులు, సందులు బాగుచేయించే నిమిత్తం 15 వేలరూ లకు చేయబడిన అంచనాలను మంజూరుచేశారు ఈ మంజూరును కోరుతూ ప్రతిపాదింపబడిన తీర్మానంపై నిరాసమునిరెడ్డి కె రంగస్వామి అయ్యంగారు ప్రసంగిస్తూ యిలాంటి అంచనాలెన్నో యిరవలో ఆమోదింపబడినవనీ, అయితే పనిమాత్రము జరగడం లేదని, దీని కంతకూ, కాన్సిల్లరుకు సంబ్రాయిణీ చెప్పుకొనే బాధ్యత ఉన్నదీ, అదీగాక త్వరలోనే మళ్లీ ఎన్నికలు రానున్నవి గనుక, యీ పనులన్నింటినీ వీలైనంత తొందరగా పూర్తి చేయించాలని కోరారు

ప్రపంచ ఆరోగ్యవారమును జులైలో జరుపుటకు పురపాలక సంఘంవారు తీర్మానిస్తూ, యిందునిమిత్తం హెల్త్ ఫిసరు కోరిన మొత్తమును మంజూరు చేశారు

తిరుపతి గంజికేంద్రానికి 2 వందలరూ లను విరాళమిస్తు పురపాలక సంఘంవారు చేసిన తీర్మానానికి ప్రభుత్వం అనుమతి నిరాకరిస్తూ పంపిన ఉత్తర్వును పురపాలకసంఘంవారు రికార్డుచేశారు.

తిరుపతిలో నిర్బంధవిద్య ప్రవేశపెట్టుటగురించి జిల్లా విద్యాధికారి నివేదిక కొంతతడవు చర్చించి, బడ్జెటును చర్చనాటికి వాయిదా వేశారు

చిత్తూరు మునిసిపాలిటి రజతోత్సవం

వెయ్యి రూపాల మంజూరు

చిత్తూరు, జూలై 12. మునిసిపల్ చైర్మన్ శ్రీ పి రఘుపతి శెట్టిగారి యాజమాన్యముక్రింద 10వ తేదీ జరిగిన చిత్తూరు మునిసిపల్ సంఘ సాధారణ సమావేశమున, మున్సిపాలిటీ రజతోత్సవమును జరుపుటకు తీర్మానించడమైనది ఇందుకుగాను 1,000 రూపాలు మంజూరు చేయబడినవి ఒక కమిటీ గూడా ఏర్పాటు కావబడినది.

అవినీతి నిర్మూలన

క్రిమినల్‌లా సవరణకు ప్రజాసభ ఆమోదం

న్యూఢిల్లీ, జూలై 15 నేడు పార్లమెంటు ప్రజాసభ దండనీతి సవరణ బిల్లును ఆమోదించింది ఈబిల్లు వల్ల లంచాలు ఇచ్చేవారుగూడా దోషులక్రిందనే పరిగణింపబడతారు ఈ బిల్లు నేగాక ప్రభుత్వ సాయుధ రక్షక భటుల బిలును గూడా ప్రజా సభ ఆమోదించింది.

దండనీతి సవరణ బిల్లుకు శ్రీ ఆర్ వెంకటరామన్ 2 సవరణలు ప్రతిపాదించారు ఈ 2 సవరణలను సభ వారు ఆమోదించారు ఈసవరణలు అవినీతిని గూర్చి విచారణచేసే అధికారులను గూర్చి, ఇట్టి అభియోగాలేమన్నా, మేజిస్ట్రేటుల ముందు వుంటే వాటిని స్పెషల్ జడ్జీలముందుకు వెంటనే పంపించడాన్ని గూర్చి ప్రతిపాదించబడ్డాయి.

ఆతర్వాత హోంమంత్రి డా॥ ఖట్జూ అవినీతి నివారణ (రెండో సవరణ) బిల్లును ప్రతిపాదించారు ఇది ప్రస్తుతం వున్న అట్టి బిల్లులో కొన్ని సవరణలు చేయడానికి ఉద్దేశించబడింది దీనిమీద ప్రస్తుతానికి చర్చ వాయిదా వేశారు

అనంతరం వాణిజ్యమంత్రి శ్రీ టి టి కృష్ణమాచారి ఇండియన్ టీ కంట్రోలు బిల్లును సభవారి ముందు వుంచారు తేయాకు పంటక్రిందవున్న నేలలు ఇతరమైన వాటికి మార్చేముందు యీ తేయాకు తోటలవారు టీలైసెన్సింగు బోర్డువారి అనుమతిని విధిగా పొందాలని ఈ బిల్లు కాశిస్తున్నది

ఈ బిల్లుమీద జరిగిన చర్చలో శ్రీ ఏ వి థామస్, శ్రీ కె. పి త్రిపాఠీ, శ్రీ ఆర్. వెంకటరామన్, శ్రీ దాసాదరమీనన్‌లు పాల్గొన్నారు. తేయాకు మీద ఎగుమతి పన్ను రద్దుచేయాలని శ్రీ థామస్, తేయాకును ఉత్పత్తిచేసే దేశాలను సమావేశపరచవలసిందని శ్రీ త్రిపాఠీ సూచించారు అంతర్జాతీయ తేయాకు ఒప్పందంవల్ల ఇండియాకు నష్టమో, లాభమో పరిశీలించవలసిందని శ్రీ ఆర్ వెంకట్రామన్, తేయాకు పంటక్రిందవున్న నేలను పెంచవలసిందని శ్రీ దాసాదరమీనన్ సూచించారు

చర్చకు సమాధానం యిస్తూ, ఈబిల్లు ద్వారా టీ పంట క్రిందవున్న నేలను పెరక్కుండా చూడాలన్నది ప్రభుత్వం ఆశయం కాదని, అదివరకే ఏర్పడివున్న ఒక ఆచారాన్ని చట్టబద్ధం చేయడమే ఈ బిల్లు ఉద్దేశమని వాణిజ్య మంత్రి చెప్పారు అంతర్జాతీయ తేయాకు ఒప్పందానికి ఇండియా యే విధంగానూ కట్టుబడిలేదని, యెప్పుడు దాన్ని సవరించినా, ఆ సవరణవల్ల ఇండియాకు నష్టం వచ్చేటట్లు వుంటే ఆ సభ్యత్వాన్ని ఇండియా ప్రభుత్వం వదులుకోగలదని ఆయన చెప్పారు కార్మికులకు శ్రేయస్సు గూర్చుడమే ప్రభుత్వాశయమనిగూడా ఆయన ఈ సందర్భంలో వ్యక్తం చేసారు

హైదరాబాదుకు కిద్వాయ్ ఆగమనం

సోషలిస్టుల ప్రదర్శనం విరమణ

హైదరాబాదు, జూలై 16 భారత ప్రభుత్వ ఆహారమంత్రి రఫీ అహ్మద్ కిద్వాయ్ నేడు ఇక్కడికి వచ్చారు వీరు ఇక్కడికి సమీపంలో గల ఘట్‌కేసర్ స్టేషనులోనే రైలుదిగి కారులో వచ్చారు ఆ స్టేషనులో రాష్ట్ర సప్లయి మంత్రి డాక్టర్ మర్రి చెన్నారెడ్డిగారు ప్రభృతులు వారికి స్వాగతమిచ్చారు

సికింద్రాబాదు స్టేషన్‌వద్ద సుమారు 200 మంది సోషలిస్టు వలంటీర్లు ఆహార ధాన్యాలధరలు పెరుగుదలకు, సబ్సిడీలు రద్దుకు ప్రతికూలంగా ప్రదర్శనం చేయ తలపెట్టారని తెలిసి కిద్వాయి ముందు అక్కడికి వెళ్ళారు ఆ వలంటీర్లతో తాముఇక్కడవుండే 3 రోజులలో వారు చెప్పదలిచింది వింటామని చెప్పారు దానితో ఆ వలంటీర్లు వెళ్ళిపోయారు.

కిద్వాయ్ ఈ 3 రోజులలో ఆహార ధాన్యాలపై కంట్రోలు రద్దు, అధికోత్పత్తి స్కీములు గురించి రాష్ట్ర అధికారులతో చర్చిస్తారు.

కిద్వాయ్ నేడు సప్లయి మంత్రి చెన్నారెడ్డి గారితో రేపనింగు, కంట్రోళ్ళ రద్దు వగైరాల గురించి ప్రసంగించారు

కిద్వాయి 18 ఉదయం హిమాయత్ నగర్ లో వ్యవసాయ పరిశోధన రసాయనశాలకు శంకుస్థాపన జరిపి ఆ సాయంత్రం విజయవాడ వెడతారు

జులై 19న మద్రాసుకు శ్రీ కిద్వాయ్ రాక

మదరాసు, జూలై 15 యూనియన్ ఆహార శాఖామంత్రి రఫీ అహ్మద్ కిద్వాయిగారు జూలై 19వ తేదీని గ్రాండు ట్రంక్ ఎక్స్‌ప్రెస్‌లో మదరాసు రానున్నారు వారు మదరాసులో 3 రోజులుండి రాష్ట్ర ప్రభుత్వాధికారులతో రాయలసీమ సహాయ్య పనులగూర్చి చర్చలుజరిపి రాష్ట్ర ఆహారస్థితి విషయమై తెలుసుకొంటారు ఈలోగానే ఆయన రాయలసీమ తెనాలి బాధిత ప్రాంతాలలో కొన్నిచోట్లకు పయిలం వల్లివస్తారు జూలై 23వ తేదీని మంత్రిగారు కోజికోడుకువెళ్లి జూలై 25వ తేదీ కొచ్చినీ చేరారు

సంపాదకునకు లేఖలు

కరువు ప్రాంతాల్లో శిస్తు వసూళ్ళు

ఆర్యా,- సెల్లూరు జిల్లా కనిగిరి తాలూకా ప్రజా ఆందోళన ఫలితముగా కఱవు ప్రాంతముగా గుర్తించికొన్ని ప్రాంతాల్లో మెట్టభూముల రెమిషన్ యిచ్చింది. శిస్తు వసూళ

అనుభవజ్ఞులైన అధికారులు లేకుండా పరిపాలన సాగించడం కష్టం

రివెన్యూబోర్డురద్దు స్థాధ్యంగాదని ముఖ్యమంత్రి ప్రకటన: అసెంబ్లీ-విమర్శకు రాజాజీ జవాబు

మద్రాసు, జూలై 16 "మంత్రుల శిక్షణాలు రాష్ట్రపరిపాలన" పద్దుపై జరిగిన చర్చకు ముఖ్యమంత్రి శ్రీ రాజగోపాలాచారిగారు నిన్న సాయంత్రం అసెంబ్లీలో సమాధానమిస్తూ రివెన్యూ బోర్డును రద్దుచేయడం సాధ్యంగాదన్నారు అనుభవంగల అధికారులు లేకుండా పరిపాలనను కొనసాగించడం కష్టమన్నారు డిమాండుంపై చర్చ మొన్న ప్రారంభమై నిన్నముగిసింది.

మంగళవారం మధ్యాహ్నం అసెంబ్లీ సమావేశం కాగానే శ్రీ ఎం. ఆర్. కృష్ణయ్యర్ (స్వతంత్ర-కుతుపరంబ) మాట్లాడుతూ యిది సామ్రాజ్యవాద తత్వంగల ప్రభుత్వమనీ, కనుక అట్టి ప్రభుత్వం తయారుచేసిన బడ్జెటును ఆమోదించ జాలనన్నారు కనుక కోత ప్రతిపాదనను బలపరుస్తున్నాను. ఈ పద్దు కేవలం ప్రజా వ్యతిరేక పద్దు. రాయలసీమ తెనాలితో బాధపడుతుండగ గవర్నరు, గవర్నరు దర్బారు కోసం యింత ధనం కేటాయించటం సిగ్గుచేటు అన్నారు. ప్రభుత్వాధికారం వికేంద్రీకరణ జరగాలి

శ్రీ గొతులచ్చన్న (కృషికర్-లోక్ పోంపేట) ప్రభుత్వ విధానం మారాలనే విషయాన్ని దృష్టికి తీసుకొని వచ్చుటకుగాను కోత ప్రతిపాదనను బలపరుస్తున్నాను ప్రజలు చిన్న విషయానికి దరఖాస్తు చేసుకుంటే సమాధానం కొన్ని నెలలైనా రాదు ఈ విధానం పర్యవసానం మార్చుకొందటం అవసరం. శాసనసభ్యులు వ్రాసిన అత్యవసర విషయాలకు గూడ సమాధానం రావటంలేదు. ఇటీవల ఒక అత్యవధి ప్రశ్న పంపితే దానిని అత్యవధి ప్రశ్నగ అంగీకరించుటకు వీలులేదని సమాధానం రావటానికి పదిరోజులు పట్టింది ప్రభుత్వం తమమిన్నపములపై ఏమి జరుగుతుందో తెలిస్తేగాని ప్రజలకు ప్రభుత్వంపై విశ్వాసం కుదరదు ఆహార ఉత్పత్తి గురించి ప్రాధాన్యం ఇచ్చి లక్షల రూపాయలను వెచ్చించుచున్నది కాని పంజే భూములు వెడిపోకుండా నీటివనరులను బాగుచేయాలని చెప్పకుంటే రెండేళ్ళ తరువాత ఈబాటికి అతీగతి లేకుండా పుంది. దీనినిబట్టి ఆధిక ఆహారఉత్పత్తి విధానమును మవస్థూర్గగ అమలు జరిపే ఉద్దేశ్యము లేనట్లు రుజువు అవుతుంది. మరమ్మతులు చేయకుండా రివిన్యూ వసూలుచేయటం నైతికంగా న్యాయంకాదని మనవి చేస్తున్నాను. మేజరు ఇరిగేషనులు తలపెట్టనప్పుడు చిన్న పనుల వలనా నిర్వహించకప్పుడు వలగరు ఛీఫ్ ఇంజినీర్లు ఎందుకో తెలియకుండా పుండి ఈనాంరైతుల హక్కుల రక్షణకు తిరుగాసవము ను ప్రభుత్వం వెంటనే తీసుకొనిరావాలి. జమీందారీ ప్రాంతాల్లోని ఈనాంరైతులను భూస్వామందులు తొలగించకుండా వెంటనే శాసనం చేయాలి లేకపోతే చాలగందరగోళం జరుగగలదని ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాను

వ్యవసాయ కూలీలకు కనీస మజూరీలను నిర్ణయించాలి ధాన్యపుశిస్తును తొలుపుశిస్తుగ మార్చుటంలో జరిగిన అన్యాయమును తొలగించాలి. మరమ్మతులు చేయకుండా రెండువందలకు నీటితీరువా వసూలుచేయటం శోచనీయం కొండజాతికి ప్రత్యామ్నాయ శిక్షణ పాధి చూపకుండా చోదిశానును నిషేధించటం అన్యాయం.

జనాబ్ కున్హి మహమ్మద్ సాహెబ్ (ముస్లింలీగ - పెరింతాళ్ళ మన్నా) శ్రీ ఎం. ఆర్. కృష్ణస్వామినాయుడు (కాంగ్రెసు - ఎడికోట) డిమాండును బలపర్చారు

విమర్శలకు ముఖ్యమంత్రి సమాధానం

స్వామి సహజానంద్ (కాంగ్రెసు) ప్రసంగించిన తరువాత ముఖ్యమంత్రి చర్చకు సమాధానం ఇస్తూ ఇల్లా అన్నారు

స్వామి సహజానంద్ చెప్పిన దానికి ముందు తమిళనాడులో కొద్దిగ విమర్శలకు సమాధానం ఇస్తాను సహజానంద్ మంత్రివర్గ నిర్మాణం గూర్చి విమర్శించారు మంత్రివర్గమును అల్లా పరిశీలించిన పని జరగదు హరిజనుల పట్ల వారు కోపం ఏమీ లేదు.

అసెంబ్లీ అధ్యక్షులుగ వున్నవారు హరిజన ప్రముఖుడే సంగతిని సహజానంద్ గ్రహించాలి పరిపాలన వ్యయం ఎక్కువగ వున్న మాట నిజమే ఆరు అంశాలు, ఏడు అంశాలను చూసి గవర్నరు ఖర్చును విమర్శిస్తున్నారు గవర్నరుకు వాస్తవంగ ఎంత గిట్టుబాటు అవుతుందనే విషయాన్ని గమనించాలి గవర్నరు పన్నులు మినహాయింపులు పోను నికరంగా 8146-1-0 మిగులుతుంది. ఇది హైకోర్టు జడ్జీజీతం కంటే తక్కువ. ఏమైనాతన విషయాలను రాజ్యాంగ పరిషత్ సమగ్రంగ చర్చించే నిర్ణయించారు గవర్నరు గూర్చి ఇంతి పరిశీలన చేయవలసిన అవసరంలేదు. చేయటం మర్యాదగూడాగాదు గవర్నరు జీవితంలో సుఖం ఏమీలేదు అదినాకు తెలుసును అన్ని విషయాలనుపరిశీలించి రాజ్యాంగపరిషత్ దేశం అంతకూ వర్తించే ఒక నిర్ణయం చేసింది. గవర్నరు పదవి మంత్రుల హోదాశ్వర్యాన్ని పెంచింది పద్దును మంజూరు చేశారు.

బస్సు ఛార్జీలపై సర్ ఛార్జి

ప్రభుత్వానికి బస్సుయజమానుల సూచనలు

మదరాసు, జూలై 16 రాష్ట్రంలోని బస్సు యజమానులు సమావేశమై బస్సుఛార్జీలమీద సర్ ఛార్జిని ప్రభుత్వం విరమించుకొనేవిధంగ పెట్రోలు మీద గాలనుకు 2 అణాల చొప్పున విధించిన అదనపు పన్నునుండి తమకు వచ్చే ముదరాను వదులుకొనుటకు సంసిద్ధత తెలుపుతూ తీర్మానించారు.

బస్సు ప్రయాణీకుల నుండి సర్ ఛార్జి వసూలుచేయటం పరోక్షంగ పన్నును పెంచుటయేనని, అదీగాక ఈ పన్నును వసూలు చేయటంకూడా కష్టమని పథవారు అభిప్రాయపడ్డారు

బస్సు ప్రయాణీకులమీద సర్ ఛార్జి విధింపును విరమించుకొన గోరుతూ రాష్ట్ర ప్రభుత్వమునకు మధురై రు 8 కోట్ల అదనపు ఆదాయం చేకూర్చగల మోటారు వాహనముల (సవరణ) బిల్లు మోటారు వాహనములపై పన్ను విధింపు మూర్తాలబిల్లు, మోటారు వాహనముల పన్ను పంపిణీబిల్లులను వెంటనే ప్యాసుచేయవలసిందిగా కేంద్రప్రభుత్వమును కోరవలెనని సమావేశం మదరాసు ప్రభుత్వాన్ని కోరింది

ఖామనివారణ బిల్లుద్రింద కనీసం రు 8 కోట్లను సహాయంగా ఇవ్వవలసిందిగా కేంద్రమును కోరాలనికూడా సూచించారు

పెయింట్ మెరీస్ హోల్లో జరిగిన సమావేశమును డా॥ పి. సుబ్బరాయన్ ఉపక్రమించారు శ్రీ వి ఎస్ కుద్వా అధ్యక్షతన వహించారు. రవాణామంత్రి డా॥ యు కృష్ణారావు, రవాణాశాఖ ఉద్యోగులు పలువురు హాజరయ్యారు. సుమారు 250 మంది ప్రతినిధులు వచ్చారు

ఆవ్వేన సంప్రదాయతుడు శ్రీ టి ఎస్. సంతానం స్వాగతమిస్తూ బస్సుల నిర్వహణఖర్చు విపరీతంగా పెరిగిపోయిందని బస్సు వ్యాపారం లాభసాటిగా లేదని అన్నారు

డా॥ వి సుబ్బరాయన్ సమావేశమును ప్రారంభిస్తూ ఇల్లా అన్నారు సంతానంగారు బస్సు యజమానుల ఇబ్బందులను వివరంగా చెప్పారు బస్సు పర్మిట్లకోసం ఎగబడటంవల్ల ప్రభుత్వం ఈ వ్యాపారంలో లాభం ఎక్కువగా వున్నదని అభిప్రాయపడుతున్నది ప్రభుత్వ ఆర్థికస్థితినిగూడా మీరు గమనించాలి. బడ్జెటు లోటును భర్తీచేయుటకు ప్రభుత్వం ఆలోచిస్తున్నది లండన్ ట్రాన్స్‌పోర్టు సమావేశాలో బస్సులను విడిచిన భాగం టుంది ప్రభుత్వానికి ఆదాయ మార్గములను మీరు సూచించాలి

సభాధ్యక్షుడు శ్రీ వి ఎస్ కుద్వా ఉపన్యసిస్తూ ఇల్లా చెప్పారు: బస్సు ప్రయాణీకులపై సర్ ఛార్జీవలన బస్సు వ్యాపారానికి క్లిష్టస్థితి ఏర్పడింది 1949 లో ఇల్లాగే సర్ ఛార్జి విధించదలచి అందులోగల పాడకభాధకములను గమనించి బస్సు పన్నును రు 17 ల నుండి రు 60 లకు పెంచారు బస్సు వ్యాపారంపై ఇంక ఎంతోత్రం పన్ను వేసినా బంగారుగుడ్లు పెట్టే బాతును చంపిన చందముగావుంటుంది మోటారువాహనములవలన ప్రభుత్వానికి రు 6 కోట్ల 84 లక్షలు వస్తోంది పన్ను వేసిన ఆదాయం తగ్గిపోతుంది అదీగాక ఈ పన్నువలన బస్సు యజమానులకు ఉద్యోగుల వలన పింప యొక్కువ అవుతుంది. ప్రయాణీకులనుండి సర్ ఛార్జి వసూలు చేయటం కష్టం. సర్ ఛార్జివలన బస్సులు మూలబడి ప్రభుత్వానికి ఆదాయం తగ్గటేగాక ప్రయాణీకులకు అసౌకర్యం యొక్కువ అవుతుంది పర్మిట్లకోసం ఎగబడటం వ్యాపారం ఎక్కువ లాభంగా వుందనుకోకూడదు. కనీసం పది బస్సులు వుండాలి. పర్మిట్లు ఇచ్చేటప్పుడు జాయంటు స్టాకు కంపెనీలకు, సహకార సంస్థలకు ప్రాధాన్యం ఇవ్వాలి

తీర్మానాలు

సమావేశం ఈ క్రింది తీర్మానములు చేసింది.

"అదనపు పెట్రోలు పన్నునుండి తమకు వచ్చే ముదరాను వదులుకొనుటకు యీ సభవారు సుముఖంగా వున్నారు"

"బస్సు ప్రయాణీకులపై సర్ ఛార్జి పరోక్షంగాపన్నును పెంచుటయేయని, చెల్లించుట వసూలు చేయుట కష్టమని ఈసభవారు అభిప్రాయపడుతున్నారు

"ఖామ నివారణ కార్యక్రమమునకు కనీసం 8 కోట్లు సహాయం ఇవ్వాలని కేంద్రమును అర్థించవలసిందని ప్రభుత్వమును కోరడమైంది"

శ్రీ టి ఎస్. కృష్ణ, శ్రీ ఎ ఎ రామబ్రహ్మంగార్లు తీర్మానములను బలపర్చారు.

పార్లమెంటుకు సభ్యులుగా ఎన్నుకోబడిన బస్సు యజమానులకు శ్రీ యం ఆర్. మణుగ్గసుందరం అభినందన పత్రం సమర్పించారు

శ్రీ సంతానంగారి అభినందనలు తెలిపారు ప్రీమియర్ ఆటో మొబైల్స్ ప్రతినిధి శ్రీ పేజవాన్ ప్రతినిధులకు ఆల్పాహారమిందు చేశారు

సోషలిస్టువార్టీ కార్యవర్గ సమావేశం

సికింద్రాబాదు, జూలై 16 అఖిల భారత సోషలిస్టుపార్టీ కార్యవర్గ సమావేశం ఆగస్టు 2-వ వారంలో పూనాలో 4 రోజులపాటు జరుగుతుందని తెలిసింది సోషలిస్టు-కె ఎం పి కలయికగురించి ఈ సమావేశంలో తుది నిర్ణయం చేస్తారట.

ప్రత్యేకశిస్తుల బిల్లుపై హైద్రాబాదు శాసనసభ తొలి పరిశీలన సమాప్తి

పి. డి. ఎఫ్. వాకౌట్‌పై ముఖ్యమంత్రి ఆక్షేపణ తీర్మానం

(స్వకీయ విలేఖరి)

హైదరాబాదు, జూలై 15 కొన్నిభూములపై ప్రత్యేక శిస్తు విధించేందుకు ముఖ్యమంత్రి ప్రతిపాదించిన బిల్లు తొలి పరిశీలన నేడు పూర్తిఅయింది.

ప్రతికూల పక్షంవారు బిల్లును విమర్శించి ఇటువంటి 'తీవ్రమైన' చర్య సందర్భంలో తాము అన్నిపంగతులూ ఆలోచించవలసి వున్నందున చర్చను వచ్చే సమావేశానికి వాయిదా వేయాలని కోరారు

పి డి ఎఫ్ నాయకుడు కేశవ్ పాండే, రైతులకు ఉపకరిస్తుం దనుకొనే కొలుబారీ చట్టాన్ని ప్రతిపాదించేందుకు ప్రభుత్వం జాగు చేస్తున్నదనీ, పన్నుభారం మోపే బిల్లులను మాత్రం త్వరితగతిగా తెస్తున్నదనీ అన్నారు. బొంబాయి మొదలైన ఇతర రాష్ట్రాలలో కంటే ఈ రాష్ట్రంలో పన్నులభారం ఎక్కువన్నారు. పునర్నిర్మాణానికి పెద్దమొత్తాలు కావలసినమాట నిజమే అయినా అందుకు పేదలపై భారంపడని మార్గాలు వెతకాలన్నారు.

గ్రామ పునర్నిర్మాణశాఖ మంత్రి దేవీసింగ్ చౌహాన్, ఈ బిల్లువల్ల అదనపుపన్ను ఉద్దేశించారనటం అబద్ధం అన్నారు భూమిశిస్తును ఒక పన్నుగాయికి లేవడం ప్రభుత్వ ఉద్దేశం అది దృష్టిలో వుంచుకొనే ఎన్నడో శిస్తు ఎక్కువ చేయవలసి వుండిన భూములపై ఇప్పుడు ఎక్కువచేయ తలపెట్టారు. ఈ కారణంవల్లనే శిస్తులు చాలా హెచ్చుగావుండిన ఇదివరకటి జాగీరు గ్రామాలలో శిస్తు మిగతాపోట్లతో బాటుగా వుంటేటట్లు తగ్గించడమవుతోంది.

మందుముల వరసింగరావు, శ్రీనివాసరావు ఎఖేలికర్ బిల్లును సమర్థించారు కె ఎల్ నరసింహారావు, బి. డి దేశఘుఖ్, అబ్దుర్ రహ్మాన్ (పి డి ఎఫ్), గోపీ, డి ఐ గంగారెడ్డి, (సో) బిల్లుకు ప్రతికూలంగా మాట్లాడారు

ముఖ్యమంత్రి బూర్గుల రామకృష్ణరావుగారు చర్చకు సమాధానమిస్తూ కాంగ్రెసు ఎన్నికల సందర్భంలో చేసిన వాగ్దానాలను విస్మరిస్తున్నదన్న మాట అసత్యం అన్నారు ఎన్నికలప్పుడు చేసినానీ, మా పార్టీ సభ్యులలో ఎవ్వరునానీ, పన్నులు రద్దుచేస్తామనినానీ, తగ్గిస్తామనినానీ చెప్పలేదు. ప్రతికూల పక్షంవారు అట్టి వాగ్దానాలు చేసివుంటే అందుకు వారే బాధ్యులు. కాంగ్రెసువారు రామరాజ్యం స్థాపించాలంటూ ఆనాటి తక్కువ పన్నుల సంగతి మరుస్తున్నారనీ, అంతకంతకు పన్నులు ఎక్కువ చెస్తున్నారనీ ఒకరు విమర్శించారు అది సరికాదు ఆ కాలంలో భూమిమీదవచ్చే ఆదాయంలో ఆరోవంతు పన్నుగా కట్టించేవారు ప్రజ ఈనాటి శిస్తులు ఆదాయంలో ఇరవయ్యోవంతు వుంటాయేమో (ఈ సందర్భంలో ముఖ్యమంత్రి రఘువంశీయుంనుంచి ఒక శ్లోకం చదివారు) అప్పటి ప్రభుత్వాల బాధ్యత శాంతిని కాపాడుతూ ప్రజలను రక్షించడమే ఈనాటి ప్రభుత్వాలబాధ్యత ప్రజలకు విద్య, వైద్యం, రోడ్లు, వ్యవసాయ పదుపాయాలు అన్నీ కల్పించడం ప్రభుత్వం ప్రజలకు యొక్కువ సౌకర్యాలు కలిగించాలంటే వారిపై యొక్కువ పన్నులు వేయాలి మెట్టభూములకు సంబంధించి నంతవరకూ పన్ను ఇతర రాష్ట్రాలలో కంటే ఎక్కువగా లేదు అన్నారు

దీనిని తప్పక గమనించాలి స్పీకరు ఈ పథకాలు కక్షిదారుల అధికారానికీ, గౌరవానికి చిహ్నం. ఆయనపై విధి నిర్వహణలో పక్షపాతం ఆరోపణ చాలా తీవ్రమైనది. ఈవిధంగా నిందించడం సభాహక్కులను అతిక్రమించడమే స్పీకరునూ, సభనూకూడా ధిక్కరించినట్లేకనుక ఈవిషయాన్ని హక్కులసంఘం పరిశీలనకు పంపించాలని కోరుతున్నాను

ఆసభ్యుడు ఉద్రేకంలో రూలింగు నుగురించి ఆమాటలు. అని వుండవచ్చు తర్వాత పశ్చాత్తాప పడివుండవచ్చు కాని విషయం చాలా తీవ్రమైనదిగ మనించ తగ్గది తర్వాత స్పీకరు ఈ తీర్మానాన్ని హక్కుల సంఘ పరిశీలనకు విధించేందుకు ఎవరికైనా ఆక్షేపణ ఉన్నదా అని అడిగారు ఏ రాజారెడ్డి (పి డి ఎఫ్) తమకు అభ్యంతరం ఉన్నదన్నారు. అయితే ప్రతిపాదనకు అనుకూలంగా వున్నవారి సంఖ్య కనీస సంఖ్యను మించి వుండడంచేత ప్రతిపాదనను హక్కుల సంఘ పరిశీలనకు విడిచి పెట్టారు

గోగన్నపాడు గ్రామ హరిజనుల పిటిషను

గోగన్నపాడు గ్రామ హరిజనులు తోగుబాగయ్య మొదలైన 29 మంది చేవ్రాళ్లు చేసిన ఒక పిటిషను పి డి ఎఫ్ సభ్యుడు కె బాయిరెడ్డిగారు సమర్పించగా దానిని స్వీకరించి పిటిషను విచారణసంఘ పరిశీలనకు పంపించారు. ముఖ్యమంత్రి బంధువు మధుసూధనరావు ఆనే ఆయన హరిజనుల అధీనంలోని 170 ఎకరాల భూమిని వారికి కాకుండా చేయడానికి ప్రయత్నిస్తున్నందున గ్రామంలో శాంతికి భంగం కలిగే ప్రమాదం ఉన్నదని ఆపిటిషన్‌లో తెలిపారు.

పోలీసుచర్య అనంతరం కరీంనగర్ జిల్లాలో అరెస్టులు

కరీంనగరం జిల్లాలో, పోలీసుచర్య అనంతరం 118 గురిని అరెస్టుచేయడమైనదని, 57 గురు నిర్బంధచేయబడ్డారనీ హోంమంత్రి దిగంబరరావు బిందూ నేడు ఒక ప్రశ్నకుసమాధానమిచ్చారు అరెస్టుచేసిన వారిలో ఇంకా ఇద్దరు మాత్రమే జైలులో వున్నారనీ మిగతావారు విడుదల అయారనీ కూడా చెప్పారు. పోలీసుచర్యకు పూర్వం అరెస్టుల, మరణాల వివరం తెలియదన్నారు

హైదరాబాదులోసహకారోద్యమ వ్యాప్తికి ప్రభుత్వపంచవర్షప్రణాళిక

హైదరాబాద్, జూలై 16: ఈ రాష్ట్రంలో సహకారోద్యమ వ్యాప్తికి ప్రభుత్వమొక పంచవర్ష ప్రణాళిక తయారు చేసింది 40 లక్షల రూపాయలు ఖర్చు అంచనా వేసిన ఈప్రణాళికలోని ముఖ్యాంశాలు ఇవి. భూమి తనఖా బాంకులను, మార్కెటింగు సొసైటీలను ఎక్కువ చేయడము సహకారశాఖలోని దిగువ ఉద్యోగులకూ సంఘాల కార్యదర్శులకు, ఉద్యమంలో ఆసక్తికల ఇతరులకు శిక్షణ ఇచ్చేందుకు ప్రాంతీయ పాఠశాలలో ఏర్పాటు చేయడము సహకారోద్యమ లాభాలగురించి ప్రజలలో ప్రచారం చేయడము.

ఒక కేంద్రభూమి తనఖాబాంకును ఏర్పాటుచేసి దానికి అనుబంధించి శాఖలు ఏర్పాటుచేస్తారు. వాటిద్వారా రైతులకు ఋణాలిస్తారు పాఠశాలల్లో 8 ఏండ్లలో 2 వేల మందికి శిక్షణ ఇవ్వాలని సంకల్పించారు ప్రచారంలో శ్రవణదృశ్య విద్యా సాధనాలను ఉపయోగిస్తారు. కుటీర పరిశ్రమల అభివృద్ధికి ఒక పథకాన్ని పారిశ్రామిక సహకార సంఘాలను ఒక కేంద్రసంఘంతో ఏర్పాటుచేస్తారు. ఈసంఘాలుకుటీర పరిశ్రమలకు ముడి పదార్థాలు సమకూర్చి, తయారైనవస్తువుల అమ్మకానికి తోడ్పడతాయి

చిలకలపూడి భక్త నరసింహం అరెస్టు

జామీనుపై విడుదల

బందరు జూలై 16 కీరపంగారీ పురస్కర్త స్థాపకులు, సుప్రసిద్ధ భక్తుడు నగుటేకి నరసింహంగారిని రాబర్ట్సన్‌పేట పోలీసువారు అరెస్టు చేయడంతో పట్టణంలో పెద్ద సంచలనంగా ఉంది

చిలకలపూడి వాస్తవ్యులు పాలేపల్లి సోమసుందరంగారు, తన ఎనిమిదేండ్ల కుమారుణ్ణి, భక్త నరసింహంగారు మంటపస్థంభానికి కట్టివేసి కొట్టాడని ఫిర్యాదు చేయగా, పోలీసులు అరెస్టు చేశారు నరసింహంగారు జామీనుపై విడుదలైనారు దర్యాప్తు జరుగుచున్నది.

హైదరాబాదు సికింద్రాబాదులలో మినహా ఇతరత్రా రేపనింగు రద్దు

స్వామి సీతారాం అభిప్రాయం

(1-వ పేజీ తరువాయి)

తెలుసుకోవడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉండాలి అని స్వామీజీ ప్రశ్నిస్తున్నారు

"ఆంధ్రుల ప్రత్యేకరాష్ట్రాంధ్రకు ప్రజాసభలో, నైతిక విజయం లభించడం కొంత సంతృప్తి కరంగాఉంది నిర్వివాదప్రాంతాలతో ఆంధ్రరాష్ట్రమును యేర్పర్చాలని, వివాదగ్రస్తమైన విషయాలను సక్రమమైన యేదోఒక పద్ధతిన పరిష్కరించాలని, ప్రతిపాదించినమాచన స్థూలంగా పార్లమెంటు ఆమోదం పొందింది వివాదగ్రస్త పరుష్యల పరిష్కారం విషయంలో, తన పలుకుబడి ఉపయోగించి సహాయపడగలవని ప్రధాని నెహ్రూ చెప్పడం, యీ సమస్యా పరిష్కారంలో తోడ్పడడానికి ప్రెసిడెంటు రాజేంద్రప్రసాద్ అంగీకరించినట్లు ఊహించడానికి అవకాశమిచ్చిన, రాజాజీ ప్రసంగం, యిటన్నీ, ఆంధ్రరాష్ట్ర సమస్యా పరిష్కార ప్రయత్నమును బలపరుస్తున్నట్టివి

హోంమంత్రి కట్టూ, భాషా రాష్ట్ర నిర్మాణమునకు కొనవలెనని ఉదహరించిన లక్షణం ఆంధ్ర రాష్ట్రమునకు ఉన్నదిగనుక, త్వరలోనే ప్రభుత్వం ఆంధ్ర రాష్ట్ర నిర్మాణ కానమును తేగలదని ఆశిస్తున్నాను"అని స్వామీజీ అన్నారు.

ఆంధ్రరాష్ట్రం : సోషలిస్టు సత్యాగ్రహం

భీమవరం, జూలై 12. పోలీటిచిన వెంకటసుబ్బయ్యగారి నాయకత్వాన ఆకివీడు పోలిస్టులు మంచెం మాధవరావు, కాపెడ్డి సీతారామయ్య, పంచకర్ల వీంరాఘవులు పిట్ట పున్నారెడ్డి, గమిడి చిన్నసుబ్బరావు యివ్వాళ-సత్యాగ్రహం చేశారు వీధుల్లో పోలీసు పత్యాగ్రహులు పర్వరామే ఆంధ్రరాష్ట్రం నిర్మించాలని వీధుల్లో ఊరేగింపు జరిపారు ఉత్తర ప్రత్యుత్తరాలు తెలుగులోనే జరపాలని ప్రభుత్వ కార్యాలయాలవద్ద పికటింగు చేశారు (స్వ వి)

ఢిల్లీకి అబ్దుల్లా ఆగమనం

న్యూఢిల్లీ, జూలై 16. రాజ్యాంగ రీత్యా కాశ్మీర్‌కు ఇండియాకు వుండవలసిన సంబంధ బాధ్యతలనుగూర్చి భారత ప్రధాని పండిట్ నెహ్రూగోపాలస్వామి అయ్యంగారు ప్రభృతులతో సంప్రతింపులు జరిపేనిమిత్తం కాశ్మీర్ ప్రధానమంత్రి షేక్ అబ్దుల్లా ఈరోజు ఢిల్లీవచ్చారు.

షేక్ అబ్దుల్లా పండిట్ నెహ్రూ నివాసంలో బసచేస్తున్నారు

సికింద్రాబాదు, జూలై 16 హైదరాబాదు, సికింద్రాబాదు నగరాలలో తప్ప రాష్ట్రమంతటా పూచీ, పేలూచీ రేపనింగును రద్దు చెయడానికి కేంద్రరాష్ట్ర ప్రభుత్వాధి కారులు నేడు ఇక్కడ జరిపిన సమావేశంలో ఒక నిర్ణయానికి వచ్చినట్లు తెలిసింది

ఈ సమావేశంలో భారత ప్రభుత్వాధి కారులకు కిద్వాయి, రాష్ట్ర ప్రభుత్వాధి కారులకు పట్టాయి మంత్రి చెన్నారెడ్డిగార్లు నాయకత్వం వహించారు

కిద్వాయి, ముఖ్యమంత్రి బూర్గుల రామకృష్ణ గారితోనూ, ఇతర మంత్రులతోనూ సంప్రతించాక, ఆహార కంట్రోళ్ల విధానం గురించి రేపు నిర్ధారణగా ప్రకటిస్తారని తెలిసింది

హైదరాబాదుసికిందరాబాదులలో రేపనింగు విషయం పాలు హెచ్చించడానికీ, గోధుమసర తగ్గించడానికీ గల అవకాశాలను ఇవ్వాళ చర్చించినట్లు తెలిసింది.

ఈ జంట నగరాలలో కూడా కొన్ని నిబంధనల సడలింపు జరుగుతుందని తెలిసింది

యుద్ధవిరమణ చర్చల్లో ప్రతిష్టంభన

పరిష్కారానికిభారతదేశంకృషి

లండన్, జూలై 16 కొరియాయుద్ధ విరమణ సమాలోచనలలో యేర్పడిన ప్రతిష్టంభనను తొలగించడానికి ఆంగ్లో-అమెరికన్ వర్గాలవారు ఇండియా ద్వారా చేసిన ప్రయత్నాలన్నీ ఎట్టి ఫలితానికిగాని దారితీయనట్లు నేడు బ్రిటిష్ అధికారిక వర్గాలవారు పేర్కొంటున్నారు

ఇండియాకు శ్రీ కృష్ణమీనన్ రావడం, ఢిల్లీలో నెహ్రూతోను, సర్దార్ పణిక్కర్‌తోను మాట్లాడటం, తిరిగి లండన్‌కు పోవడం, పోయి సీడ్నీ లాయిడ్‌తో మాట్లాడ్డం ఇవ్వన్నీ అంతకు ముందునుంచీ కొన్ని వారాలు ఇండియా ద్వారా సెకింగును కదిపి చూడ్డం కోసం చేసిన ప్రయత్నాలుగానే భావించబడుతున్నాయి. తిరిగి ఎప్పుడైనా ఇట్టి ప్రయత్నాలు చేయవలసిన అవసరం కల్గితే, ఇండియా ద్వారానే అని జరగవలసని గూడా ఈ వర్గాలవారు చెబుతున్నారు

స్టేట్స్ కౌన్సిల్‌లో ఆంధ్రరాష్ట్ర తీర్మానం

[1 వ పేజీ తరువాయి]

అంతే మంచిదని సూచించారు

కమ్యూనిస్టు సభ్యుడు సుందరయ్యగారు మాట్లాడుతూ భాషారాష్ట్రాల ఆందోళన అన్నది మాతృభాషలో పరిపాలించబడాలన్న కోరికేనని అన్నారు ఉత్తరప్రదేశ్, బీహార్, మధ్యప్రదేశ్ మొదలైన హిందీరాష్ట్రాల్లో ఇది జరుగుతున్నప్పుడు ఆంధ్రప్రాంతంలో ఎందుకు జరగరాదని ప్రశ్నించారు మద్రాసు, హైదరాబాదులనుంచి ఆంధ్రరాష్ట్రాన్ని హైదరాబాదు రాజధానిగా విడదీయటం చాలా సులభమని అన్నారు.

తమిళ ప్రధాని వచ్చినప్పుడే ఆందోళన

తమిళ కాంగ్రెసు సభ్యుడు టి ఎస్ పట్టాభిరామన్‌గారు మాట్లాడుతూ ఇంతవరకూ ఆంధ్రరాష్ట్రం రాకపోయిందంటే దానికి ఆంధ్రులకే నిందించాలని అన్నారు. మద్రాసుకు ముఖ్యమంత్రిగా తెమిళుడువస్తే ఆంధ్ర రాష్ట్రాందోళన పెరిగిపోతుంది కాని, ప్రకాశంగారు లాంటి ఆంధ్రుడువస్తే అడుకువపడుతుందని ఆయన విమర్శించారు

ప్రశస్తమైన రాజపరిమళము

మైసూరు చందన తైలము ప్రపంచములో శ్రేష్ఠతకు ప్రమాణమని అంగీకరింపబడినది.

మైసూరు ప్రభుత్వపు సీలు, లేబిల్ కలిగియున్న అసలు కంపెనియర్లకే మీరు పొందగలుగునట్లు తగు జాగ్రత్త తీసికొనుడు.

అనుమతి పొందిన విజయట్లద్వారాగాని, సేల్ ఫ్యాక్టరీ ద్వారాగాని మీ సప్లయిలకు ఆర్డర్లు యివ్వండి

గవర్నమెంటు సాండల్‌వుడ్ ఆయిల్ ఫ్యాక్టరీ, మైసూరు

ఇప్పుడు! భోజనమయిన తక్షణమే దంతములను శుభ్రముచేసిన దంతశాస్త్రమునసరించి

కాల్గేట్ డెంటల్ క్రీము

దంతక్షయమును పూర్తిగా ఆపును

గొప్పవైన యూనివర్సిటీలో వందలకొలది శేషుల మీద రెండు సంవత్సరముల తరబడి చేసిన పరిశోధనల వలన దంతములను భోజనానంతరము కోల్గేట్ రిబ్బన్ క్రీమతో శుభ్రము చేయుచున్న యెడల దంత క్షయము బాగా ఆగిపోవునని రుజువు చేయబడినది! ఆరోగ్యమునకు తరితర గృహ చికిత్సా పద్ధతులు కంటే ఇది ఎక్కువ ఉపయుక్తమైనది రుచుగా వ్యాపించు మీ పరుగు దంతముల సందులో చేరు ఆహార పలుమలను వెదలించి పోట దుర్గంధము లేకుండాచేయును.

దంతముల శుభ్రము చేయు
✓నప్పుడే దుర్వాసనగూడా పోవు
✓దీనికాల్గేట్ రిబ్బన్ క్రీమును వాడి దంత
✓క్షయము ఆపుటకు సహాయపడుడు.

COLGATE RIBBON DENTAL CREAM

కర్షకులకోసమును
కిర్లోస్కర్
పొలం పనిముట్లు
నాగలి
చెరకు మర
గింజల మర
సెంట్రిఫ్యూగల్
పంపులు
వివరములకు వ్రాయండి:
కిర్లోస్కర్ బ్రదర్సు
లిమిటెడ్
కిర్లోస్కర్ వాడి, సతారా.

Use
NOPAIN
for
IMMEDIATE
RELIEF
FROM ALL
Pains
A Calchemico
PRODUCT
మద్రాసు ఆఫీసు
5/149, బ్రాడ్వే, జి టి మద్రాసు.

మనోహ్లాదమైన చల్లదనం
హాయి కలిగించును
బెంగాల్ కెమికల్ వారి
గోల్డెన్ అమ్లా
తల మాడు
దాని వాణ్యత, సువాసన పాటిలేనివి
పుష్కలముగా శిరోజములను పెంచుటకు వ్రశస్తమైనది
చేట నుండి వాడటం మొదలు పెట్టండి, పెద్ద పావులన్నిటిలోను దొరకును
బెంగాల్ కెమికల్
కలకత్తా - బొంబాయి - కాన్పూర్
ఏజంట్లు:
ఎస్. దేశాయ్ గొండర్ & కంపెనీ,
41, ఐందరుపేటి, మద్రాసు.

అనేక సంవత్సరముల అనుభవము గల
రెడ్డి అండ్ కో. (రజిస్టర్డ్)
స్త్రీ మేహ వ్యాధి రోగ నిపుణులు
స్త్రీల బాధ్యత శీఘ్రగా రంటీ చికిత్స
ఆలస్యము అనర్థము.
రెడ్డి అండ్ కో., గోపాలపురం
(మధురలకు రుగ్ణ లేఖ)

చెన్నరాష్ట్ర విభజనకు ఇది అదను గాదని అసెంబ్లీసభ్యుల వాదం

ప్రధానమంత్రికి విజ్ఞప్తి: తమ వైఖరి నెహ్రూ వైఖరికి అనుగుణంగానే వుందట

మదరాసు, జూలై 15 "ఇప్పటికే సంతత క్షామపీడితమై క్షీణావస్థలో ఉన్న రాయలసీమవంటి వెనుకపడిన ప్రాంతములకు చెన్నరాష్ట్రమును ఇప్పుడు విభజించుటవల్ల, తీవ్రఖరీదులు కలిగి, రాయలసీమ ఆర్థికాభివృద్ధి, బాగా కుంటుపడగలదు పరిపాలన, ఆర్థిక, కారణములవల్ల నేగాక సాంస్కృతిక కారణములవల్ల కూడా రాయలసీమ ఆంధ్రరాష్ట్ర నిర్మాణమును ప్రతిఘటనను పునర్నిరణ చేయుచున్నది థార్ కమిషనువారు ఈ విషయమై పూర్వం అనుకూలముగా వ్రాసికొనినప్పుడు దీనికి ఇంతవరకు తిరుగుచెప్పినవారు లేరు ఈ విషయాలన్నిటినీ నిర్లక్ష్యముచేసి ఆందోళన పరులనోరుకట్టడానికి భారత ప్రభుత్వం కర్తవ్యానికి లూనుకొనేటట్లయితే ఈ వినాశనమునుంచి రాయలసీమను తప్పించవలెనని ప్రార్థించుచున్నాము, ప్రస్తుతం మద్రాసులోఉంటే ఇతర వర్గాల సౌహార్దములో శాంతియుత అభివృద్ధికి రాయలసీమ, వ్యవహరించుటకు అనుమతించవలెనని కోరుచున్నాము" అని మద్రాసు శాసనసభ కాంగ్రెసుపక్ష కార్యదర్శి టి ఎన్ వెంకటసుబ్బారెడ్డిగారి అధ్యక్షతన 20 మంది రాయలసీమ, నెల్లూరు మండలాల శాసనసభ్యులు పండిత జవహర్‌లాల్ నెహ్రూకు విజ్ఞప్తిపై సంతకాలు చేసినవారు ఇంకా కొందరు రాయలసీమ శాసనసభ్యుల సంతకాలు చేయించుటకు యత్నిస్తున్నారు ఇప్పటికి సంతకాలు చేసినవారిలో ఈ క్రిందివారు ఉన్నారు

శ్రీ జి రామబ్రహ్మం, పిడతల రంగారెడ్డి, కమతం పణ్ముగం, కె. ఆదికేశవులు నాయుడు, ఎ బలరామిరెడ్డి, బి కృష్ణమూర్తిరావు, పెళ్లకూరు గోపాలకృష్ణరెడ్డి, ఆర్. వాదమునిరెడ్డి, ఎం. దొరెకణ్ణు, పి. వెంకటస్వామి రెడ్డి, ఎస్ నాగభూషణం, చెంచురామానాయుడు పి సుబ్బయ్య, కె వెంకటశెట్టి, బి చిదానందం, ఎస్ వెంగట్రాయశెట్టి, పంచా నారాయణప్ప, హర్షగిరి రామలింగారెడ్డి, మల్లు సుబ్బారెడ్డిగారలు ఇందులో ఎస్ జయరామ రెడ్డి ఎం ఎల్ ఎ గారి సంతకంగూడా ఉంది

ఈ విజ్ఞప్తి పంపడం ఆంధ్ర కాంగ్రెసు తీర్మానానికివ్యతిరేకం గనుక ఆంధ్ర కాంగ్రెసు శిక్షణను ఉల్లంఘించినటుల గాదా అని వెంకట సుబ్బారెడ్డిగారిని ఆంధ్రపత్రిక ప్రతినిధి అడిగా "మేము అంతకన్న పైసంస్థ అఖిలభారత కాంగ్రెసు అధ్యక్షులఅభిమతప్రకారంవర్తిస్తున్నాము అందువల్ల శిక్షణ భంగము పేదిలేదు" అని అన్నారు భాషారాష్ట్రాలు తమకు ఇష్టంలేదనీ, దేశైక్యతకు అవిభంగకరమనీ నెహ్రూ అన్నారని సుబ్బారెడ్డిగారు అన్నారు.

ఆంధ్రరాష్ట్ర నిర్మాణ సందర్భాన ఈ తమ అభిప్రాయం నెహ్రూ వర్తించదని అన్నారుగదా అని అడిగా శ్రీ రెడ్డిగారు "ఆంధ్రులను కొంతపరచడానికి నెహ్రూ అన్నారు అంతే" అన్నారు ప్రజాభిప్రాయం కనుక్కుంటే 100 కి 90—95 మంది ఆంధ్రులు అనుకూలంగా రాష్ట్రం కోరుతున్నారని నెహ్రూ అన్నారుగదా అని ప్రశ్నించగా అది రాయలసీమకు వర్తించదన్నారు

ఈ శాసనసభ్యులు సంతకాలు పెట్టిన విజ్ఞప్తిలో ఇంకా ఇట్లాఉంది "భాషా రాష్ట్రాల నిర్మాణానికి ముఖ్యంగా ఆంధ్రరాష్ట్ర నిర్మాణానికి తిరిగి యత్నాలు జరుగుతూండటం ఈ సంతకాలు చేసిన సభ్యులు తీవ్ర ఆందోళనతో పరికిస్తున్నారు మన దేశాన్ని ఆర్థిక, రాజకీయ సమస్యలు ఎదుర్కొన్న ఈ తరుణంలో భాషా రాష్ట్రాలుగా దేశాన్ని విడిపించడం దేశైక్యతకు భంగకరం పైగా 1930 లో ఆంధ్ర విభిజనను గూర్చి చర్చించినప్పటినుంచి, ఈ విషయం పునః ఆలోచించడానికి తిగిన సందర్భాలు ఏమీ కలుగలేదు 1950 జనవరి 30 తేదీన భారత ప్రభుత్వం వ్రాసిన లేఖలోని హంశాలు అన్నీ పరిష్కారంగాక అల్లానే ఉండిపోయినవి ఆర్థిక పరిస్థితి బాగుపడలేదు సరిగదా చెడిపోయినది కొత్త రాష్ట్రం లోటు బడ్జెటుతో నేగాక, ఏ అవసరం వచ్చినా ఆ పరాలేమీ లేకుండా ఉండిపోగలదు."

ఆంధ్రరాష్ట్రం: స్వామి సీతారాం అభ్యర్థన

భీమవరం జూలై 14 భాషారాష్ట్ర తీర్మానంపై ప్రజాప్రతినిధి సభలో జరిగిన స్టేట్సు కౌన్సిల్ లో జరుగనున్న చర్చ పర్యవసానంగా, రాజ్యాంచట్ట నిబంధనల ననుసరించి ఆంధ్రరాష్ట్ర నిర్మాణానికి ప్రభుత్వం ఉత్తర్వు చేయాలి. ఎంత త్వరగాచేస్తే అంత మంచిది అని స్వామిసీతారాంగారు భారతప్రభుత్వానికివిజ్ఞప్తిచేస్తున్నారు

ఈ ఉత్తర్వు ప్రకటించకపోతే పార్లమెంటులోజరిగిన తతంగంమంతా డబ్బు, కాలము, శక్తి అంతా దండుగ కాగలదు రాయలసీమ అవరోధమును గురించి, కూలంకషంగా వివరించగలరని ఆశిస్తున్నానని స్వామి జీ అన్నారు. (స్వ వి)

కలరాకు కారణ మౌతున్న గంజి సప్లయి

అసెంబ్లీలో ప్రశ్న: మంత్రి సమాధానం

మదరాసు, జూలై 15 అసెంబ్లీలో ఇవాళ ప్రశ్నోత్తరాల సందర్భంలో శ్రీ యం శివారెడ్డిగారి ప్రశ్నకు సమాధానంగా రాయలసీమ గంజి కేంద్రాలలో సంకటి సప్లయి చేయమని వచ్చిన విజ్ఞప్తిని ఖర్చు ఎక్కువగనుక కారణమున ప్రభుత్వం నిరాకరించినదని ఆ కేంద్రాలలో అదివరకు సప్లయి చేసిన గంజి పేర పదార్థములతో కలిపి వృద్ధి చేసి యిపుడు సప్లయి చేయబడుతున్నదని రెవిన్యూ మంత్రిగారు చెప్పారు

శ్రీ నాగిరెడ్డి -గంజి కేంద్రాలలో సప్లయి అవుతున్న గంజి ఆరోగ్యకరము కాదని కలరాకు కారణమౌతుందని డాక్టర్లు అభిప్రాయం తెలిపిన విషయం ప్రభుత్వం దృష్టికి వచ్చిందా?

ప - ఈ కేంద్రాలలో సప్లయి అవుతున్న గంజికి అది వర్తించదు

శ్రీ సుబ్బారెడ్డిగారు - గుంటూరు జిల్లా పల్నాడు తాలూకాలో ఇంకా ఎక్కువ గంజి కేంద్రాలు ప్రభుత్వం స్థాపించగలదా?

ప -అవసరమైన చోట్లలో అట్టి కేంద్రాలు స్థాపించటానికి ప్రభుత్వం ఆలోచిస్తుంది

గంజికేంద్రాలలో సంకటి యివ్వకపోవటానికి కారణాలు తెలుపుతూ దానివల్ల ఖర్చు ఎక్కువ పట్టగలదని అదీకాకుండా దానివల్ల అక్రమాలు జరగటానికి కూడా ఎక్కువ అవకాశము ఉండునని తోచినందున ఆ పద్ధతిని ప్రభుత్వం తలపెట్టలేదని మంత్రిగారు చెప్పారు

వేరొక ఉపప్రశ్నకు జవాబుగా గంజి కేంద్రాలలో ఖర్చు మనిషి 1 కి అదివరకు 9 దమ్మిడీలు యిపుడు ఒక అణాసుండి అణ్నార వరకు అవుతుందని అన్నారు.

చెరువు గర్భాలలో సాగు

చెరువుల అంతర్భాగములలో 1950 సెప్టెంబరుకు పూర్వం అయిదేళ్లుగా అధికారుల అనుమతిమీద సాగుచేస్తున్న వారిని అక్కడనుండి కదల్చకుండా వారు వ్యవసాయం చేసుకోడానికి అనుమతించవలెనని 1950 సెప్టెంబరులో ప్రభుత్వం ఉత్తరవు చేసింది అధికారం లేకుండా సాగుచేస్తున్నవారిని మాత్రం వెడలగొట్టాలనికూడా ఉత్తరవులో తెలిపింది పై ఉత్తరవు, హరిజనులు యితర జాతులకు వ్యత్యాసం చూపుటలేదు తటాకముల సమీపంలో సాగుచేసుకొంటున్న హరిజనులను వెడలగొట్టమని ప్రత్యేకంగా యెట్టి ఉత్తరవు చేయలేదు అని రెవిన్యూ మంత్రి శ్రీ యం ఏ మాణిక్యవేలు నాయకరుగారు శ్రీ పి. వెంకటసుబ్బయ్యగారి ప్రశ్నకు బదులుగా చెప్పారు.

చాలా ఏండ్లుగా యీ భూములను సాగుచేస్తున్నవారికి పట్టాలు యిస్తారాయని శ్రీ పి వెంకటేశ్వరులుగారు ప్రశ్నించారు

హరిజనులకు తదితరులకు అధికారోత్పత్తి స్కీముల సందర్భంలో యీ సౌకర్యం యివ్వబడిందని పట్టాలిచ్చే విషయం ప్రత్యేకంగా ఆలోచించవలసి యుండునని రెవిన్యూమంత్రిగారు అన్నారు

పది పదిహేను సంవత్సరాలనుండి హరిజనులు ఆక్రమించుకొన్న భూములకు పిలాల్టి ఏమైనా వస్తున్నారాయని శ్రీ గారపాటి సత్యనారాయణగారు తెలుగులో ప్రశ్నించగా మంత్రిగారు అరవంలో సమాధానం యివ్వబోయారు అపుడు స్పీకరు అడ్డుతగిలి ఆంగ్లములోనే బదులు చెప్పమనిమంత్రిగారిని కోరగా ప్రతి కేసును ఆయా సందర్భాలకు అనుగుణ్యంగా ఆలోచించడమనునని మంత్రిగారుచెప్పారు

హిందీలో ప్రశ్న

హాజ్ యాత్రికుల కమిటీలలో ప్రాతినిధ్యానికి సంబంధించిన ప్రశ్న సందర్భంలో శ్రీ పి రామమూర్తిగారు హిందీలో ఒకప్రశ్న వేయగా న్యాయశాఖామంత్రి సమాధానం అవ్వకపోయారు అనంతరం శ్రీ రామమూర్తిగారు హిందీ జాతీయభాష కాగలదు గనుక హిందీలో ప్రశ్న వేయదలచినట్లు చెప్పారు

జాతీయభావనప్రోత్సహించేసంగతి తమకు సంబంధించినదికాదని మంత్రిగారు అన్నారు

మద్రాసు 'జూ' కు తిరుపతి కోతులు

తిరుపతి, జూలై 16 మద్రాసు కార్పొరేషన్ 'జూ' (జంతుశాల) లో పెట్టిపోషించేందుకు, తిరుపతి కొండపైన కోతులుపట్టుకొంటున్నారు.

చాంగ్ కైషేక్: అమెరికా వైఖరి

బ్రిటిష్ మాజీ మంత్రి స్టోక్స్ అభిప్రాయం

లండన్, జూలై 14: "అధ్యక్ష ఎన్నిక పూర్తికాగానే అమెరికా జనరల్ చాంగ్ కైషేక్ పట్టి ముంచుతుందని నేను కలలుకొన్న పలువురు బాధ్యతగల అమెరికన్లు విశ్వసిస్తున్నారు" అని మాజీ పోషిస్టు మంత్రి రిచర్డ్ స్టోక్సు లండన్‌లో ఒక వరలో ఉపన్యసిస్తూ అన్నారు కార్మికపక్ష మంత్రి వర్గంలో ముదినడుకల మంత్రిగా వుండిన రిచర్డ్ స్టోక్సు అంగ్లో-ఇరానియన్ నూనె తగాదా సందర్భమున జరిగిన సంభాషణలలో పాల్గొనివుండెను

'రాయలసీమలో ఆకలి చావుల మాట అబద్ధం'

అసెంబ్లీలో మంత్రి రంగారెడ్డిగారి ప్రకటన

మదరాసు, జూలై 14 మదరాసు అసెంబ్లీలో బడ్జెటు చర్చకు పబ్లిక్ వర్క్సుమంత్రి శ్రీ యమ్ రంగారెడ్డిగారు నేడు బదులుచెబుతూ రాయలసీమలో ఆకలి చావులు సంభవించెనని శ్రీ టి నాగిరెడ్డిగారు (కమ్యూనిష్టు) చేసిన ఆరోపణ ఆధారరహితమైనదని ఉద్ఘాటించారు

శ్రీ నాగిరెడ్డిగారు ఆ చావులకు ఋజువు కావలిస్తే పత్రికలలో ప్రకటింపబడ్డ వార్తలు చూడవచ్చునని అన్నారు

రాష్ట్రంలో ఇతరచోట్ల ప్రజలు చనిపోయేలాగునవనే రాయలసీమలో కూడా చనిపోతున్నారని మంత్రిగారు చెప్పారు

రాష్ట్రమున యితరచోట్లలోచావుల సంఖ్య పెర్యుకి 16 20 అయియుండగా రాయలసీమలో పెర్యుకి 16 68 చావులు సంభవిస్తున్నట్లు లెక్కలు నిరూపిస్తున్నవని దీనిబట్టి రాయలసీమలో ఆకలిచావులు కలవా లేవా అనే సంగతి ఊహించవచ్చుననిఆయన అన్నారు

రాయలసీమలో క్షామంఉంటేమాట మాత్రం వాస్తవమేగాని ఆకలి చావులు సంభవించాయన్న విషయం నిరాధారమైనదని వారు చెప్పారు.

ముఖ్యమంత్రి వద్దకు మిల్లు యజమానుల రాయబారం

మద్రాసు, జూలై 15 వరప్రసూర్యచంద్రరావు ఎం. ఎల్ ఎ గారి అధ్యక్షతన పశ్చిమ గోదావరి బియ్యం మిల్లుల యజమానులు కె ఎల్ నరసింహారావు, రావూరి అప్పారావు కె నాగభూషణం ఎం వెంకటనారాయణ ఎన్ సూర్యరాజు, కె సూర్యప్రకాశరావుగారలు అసెంబ్లీ దగ్గిర మంత్రుల భవనంలో ముఖ్యమంత్రిని కలుసుకొని ప్రస్తుత ధరలు తగ్గడానికి సూచనలు చేస్తూ నిన్న మధ్యాహ్నం ఒక విజ్ఞప్తిని సమర్పించారు చర్చల అనంతరం కొంతవరకు ప్రభుత్వ నిల్వల విడుదల చెయ్యడంవల్ల పరిస్థితి బాగుపడగలదనీ, ఈ విషయమై వచ్చే వారం ఇక్కడకు వస్తున్న భారత ప్రభుత్వ ఆహారమంత్రిని సంప్రదించి కొంతవరకు విడుదలచేస్తామని ముఖ్యమంత్రి అన్నారని రాయబారవర్గం వారు పత్రికా ప్రకటన చేశారు ఉన్న నిల్వల్లో 25% విడుదలచేస్తే ధరలు పర్దుబాటు కాగలవని రాయబార వర్గంవారు తెలుపుతున్నారు.

మైసూరు మంత్రుల శాసనసభ్యుల జీతాలు

సెలెక్టుకమిటీ రిపోర్టు

బెంగుళూరు, జూలై 14 మైసూరు శాసనసభలో నేడు ప్రశ్నోత్తరాల అనంతరం న్యాయశాఖామంత్రి ఎ. జి రామచంద్రరావు గారు మంత్రుల శాసనసభ్యుల జీతభత్యాలకు సంబంధించిన బిల్లుపై సెలెక్టుకమిటీ రిపోర్టును ప్రవేశపెట్టారు మంత్రులకు నెలకు రూ 900/-జీతం వుండాలనీ, ముఖ్యమంత్రికి నాలీనా గౌరవవేతనం రూ 5000/-వుండాలనీ, శాసనసభ్యులకు నెలకు రూ 150/-వుండాలని సూచింపబడింది.

ఆర్థిక ఒప్పందంవల్ల రాష్ట్రానికి దెబ్బ

ముఖ్యమంత్రి కె హనుమంతయ్యగారు ఒక ప్రశ్నకు ప్రత్యుత్తరమిస్తూ, కేంద్రప్రభుత్వంతో చేసుకొన్న ఆర్థికఒప్పందం రాష్ట్రానికి నష్టదాయకంగా ఉన్నందున దానిని పునః పరిశీలించవలసిన అవసరమును ఆర్థిక కమీషనుకు తెలియపరిచామని చెప్పారు

కంటోన్మెంటుకు నీటిసప్లయి

కంటోన్మెంటు ప్రాంతానికి నీటి సప్లయి బాధ్యతను వహించే విషయమై ప్రభుత్వం ఆలోచిస్తున్నదని స్థానిక స్వపరిపాలనమంత్రి టి చెన్నయ్యగారు చెప్పారు.

స్పీకర్ రూలింగ్‌కు అసమ్మతిగా హైద్రాబాద్ అసెంబ్లీనుంచి పి. డి. యఫ్. సభ్యుల వాకౌట్

హైదరాబాదు, జూలై 14 నేడు శాసనసభలో ఒక వాయిదా తీర్మానంపై స్పీకరు రూలింగుకు నిరసనగా పి డి ఎఫ్! కు చెందిన 32 మంది సభ్యులు వాకౌట్ చేశారు

వెంకట్రామారావుగారు [పి. డి ఎఫ్] ప్రతిపాదింప కోరిన వాయిదా తీర్మానం, నల్లగొండ జిల్లాలో మునిసిపల్ కౌన్సిలర్ల, పి డి ఎఫ్ కార్యకర్తల అక్రమ డిటెన్షను, పి డి ఎఫ్ ఆఫీసు సోదా, రికార్డులను స్వాధీనం చేసుకొనడము, పి. డి ఎఫ్. ఆఫీసును కాంగ్రెసు వాదులు, పోలీసువారు 12 గంటలసేపు స్వాధీనంలో వుంచుకొనడము, ఉప్పలముల్లచూర్ (ఎం ఎల్ ఎ) ను 8 గంటలసేపు డిటెయిన్ చేయడము గురించి చర్చించ కోరింది

ఈ విషయం పరిపాలనకు సంబంధించినదనీ, మామూలు పద్ధతులలో పరిష్కరించుకోగలదనీ, కనుక దీనికోసం సభా వ్యవహారం ఆపనక్కరలేదనీ స్పీకరు రూలింగు ఇచ్చారు

పి డి యఫ్ నాయకుడు పి డి దేశపాండే వెంటనే నిలబడి 'ఈ రూలింగు ప్రభుత్వ విధానాను గుణంగా వుంది. దీనిని మేము సహించం' అన్నారు స్పీకరు ఆర్డర్ ఆర్డర్ అన్నారు కాని దేశపాండే రూలింగును నిరసిస్తున్నామంటూ తన పార్టీ సభ్యులతో బయటికి వెళ్లిపోయారు

యునైటెడ్ పీపుల్స్ పార్టీ, స్వతంత్రులు, షెడ్యూల్డు జాతుల ఫెడరేషన్ సభ్యులు వాకౌట్‌లో పాల్గొనలేదు

వాయిదా తీర్మానం ప్రతిపాదింపగోరుతూ వెంకట్రామారావు గారిల్లా అన్నారు: ముల్లచూర్, ఉపఎన్నికల సందర్భంలో పి. డి ఎఫ్ అభ్యర్థి డిపాజిట్ కట్టి, నామినేషన్ పాత్రలో చేయడానికి మిర్యాలగూడెం వెడుతూండగా పోలీసులు అతన్ని 8 గంటలసేపు డిటెయిన్ చేశారు పి డి ఎఫ్ కార్యకర్తలను ఈ విధంగా వెడరించడం అరెస్టు చేయడం, డిటెయిన్ చేయడం వెలన్నరగా ఒక పద్ధతి ప్రకారం జరుగుతున్నది ఉప ఎన్నికల దృష్ట్యా ఈ అంశాన్ని జాగ్రత్తగా పరిశీలించవలసి వుంది

ముఖ్యమంత్రి రామకృష్ణారావుగారు సమాధానమిస్తూ వెంకట్రామారావుగారి ఆరోపణలను ఖండించారు ఒక పద్ధతి ప్రకారం జరుపుతున్నది. ప్రభుత్వం కాదు పీపుల్స్ డెమొక్రాటిక్ ఫ్రంటే ఒకపద్ధతిని అశాంతి రెచ్చగొట్టడానికి ప్రయత్నిస్తున్నది. శాంతి భద్రతల సంరక్షణార్థం నిరోధక్యలనుభంగించడానికి ప్రభుత్వం తగుచర్యలు తీసుకోక తప్పడంలేదు పి. డి ఎఫ్ సభ్యుని అరెస్టునుగానీ, డిటెన్షనును గానీఉపఎన్నికలకుముడిపెట్టడంతప్పు పి డి ఎఫ్ సభ్యులు నామినేషన్లు వేయకుండా నిరోధించాలని ప్రభుత్వ ఉద్దేశం అయినట్లయితే, 8 గంటలు కాదు 24 గంటలసేపు అతనిని డిటెయిన్ చేసేవారు. కాని వాస్తవం ఏమిటంటే, అభ్యర్థులందరూ అప్పటికి తమ నామినేషన్లు దాఖలు చేశారు పి. డి ఎఫ్ సభ్యులను ఆబద్ధపు ఆరోపణలపై అరెస్టుచేస్తున్నారన్నదికూడా నిరాధారమైనదే అజ్ఞాతంగా వుంటున్న ఒక కార్యకర్తకు పి డి ఎఫ్. ఆఫీసులో ఆశ్రయమిచ్చారు. అతనివద్ద తుపాకులు, మందుగుండు సామాను కనపించాయి అతనిని అరెస్టుచేయడానికి ఆఫీసుపై పోలీసులు దాడిచేస్తే తప్పపట్టడమెందుకూ? అన్నారు

తిర్వాతి, ఇవన్నీ దైనందిన పరిపాలనకు సంబంధించినవని, వాయిదా తీర్మానానికి అవసరంలేదనీ ముఖ్యమంత్రి అన్నారు

దేశపాండే ఈ ఘటనలకూ ఉపఎన్నికలకూ సంబంధం కలదనీ, ఈ విషయమై చర్చించే అవకాశం సభకు ఉండాలనీ అన్నారు

వాకౌట్ చేసిన వారు నేడు తిరిగి సమావేశంలో పాల్గొనలేదు.

ఇంతకుముందు స్పీకరు కాళీనాథరావు వైద్యా, పెండెం వాసుదేవ్ (ఎం. ఎల్ ఎ) అరెస్టు విషయమై తమకువచ్చిన టెలిగ్రాము సభకు చదివివినిపించారు వాసుదేవ్ గచ్చేల్‌లో భువనగిరి పోలీసువారు క్రిమినల్ కోర్టు, సమీపించి 12 వ అరెస్టుచేసి దరిమిలాను జామీనుపై విడుదల చేసినట్లు ఆ టెలిగ్రాములో వుంది.

వాసుదేవ్, మరికొందరు పి డి ఎఫ్ సభ్యులతో కలిసి భువనగిరిలోని ఒక కాంగ్రెసువాదిపై ముట్టడి జరపడానికి యత్నించినట్లు ఆరోపణ జరిగిందని యు ప్రెస్ వార్త దర్యాప్తు జరుగుతున్నదట.

తుంగభద్రా ప్రాజెక్టువల్ల నష్టపడేవారికి పరిహారం

తుంగభద్రా ప్రాజెక్టువల్ల భూములు మునిగిపోయి నష్టపడేవారికి, ఇళ్ల విషయంలో పి డబ్ల్యు డి, భూముల విషయంలో రివెన్యూ నిబంధనల ప్రకారం పరిహారం ఇస్తారని పబ్లిక్ వర్క్సు మంత్రి నవాబ్ మొహీనవాజ్ జంగ్ నేడు శాసనసభలో తెలిపారు

ఈశ్వర్‌రాజ్ మధుర్

హైదరాబాదు సమాచారశాఖ అసిస్టెంటు డైరెక్టరు ఈశ్వర్‌రాజ్ మధుర్‌ను అమెరికా పబ్లిక్ రిలేషన్స్ సొసైటీ ఆక్టివ్ మెంబరుగా ఎన్నుకొన్నారు ఇండియాలో ఈ హోదా పొందిన వారిలో వీరు రెండవవారు మొదటి వారు మనూరుసానీ

కార్మికయూనియన్ వ్యవహారాలు

హైదరాబాదు బొగ్గుగనుల కార్మికుల ఫెడరేషన్ అధ్యక్షుడు పి. చలపతిరావు, కె. ఆర్ అబ్బయ్య, కేముల లక్ష్మీనారాయణగారు ఈ మధ్య రెండురోజులు చర్చలు జరిపి కార్మికుల యూనియన్ నిర్వహణ విషయమై ఒక నిర్ణయమునకు వచ్చి ఒప్పందపత్రం వ్రాసుకొని సంతకములు చేశారు ఒప్పందం ఈ విధంగా వుంది: కార్మిక యూనియన్ సభ్యుని నిస్టులు చేతబట్టి, పార్టికి ప్రాముఖ్యతయిస్తూ కార్యక్రమమును పాటించబూనారు దీనికి మేము అంగీకరించుటలేదు అందుచే యిద్దరు ఇండియన్ నేషనల్ ట్రేడుయూనియన్ స్థాపించ దలచినాము. యీ సంస్థను స్థాపించి, మేము కార్మిక శ్రేయస్సుకొరకు పూనుకొనెదము కార్మికులను ఏపార్టికి చెందినవారినిగా తయారుచేయము (స్వ వి)

అడవిపంది దోటువల్ల యువకుని మరణం

మహబూబ్‌నగర్ జిల్లాలో అడవిపందిపోటువల్ల ఒక యువకుడు మరణించాడు పంది ప్రొద్దుపనే గ్రామంలోకి వచ్చింది గ్రామస్థులు దానికొంటబడి తరిమారు అది పారిపోతూ దారిలో అడ్డువచ్చిన యువకునిపై బడి పొడిచింది అతనిని దవాఖానా ఆస్పత్రికి తీసుకుపోకుండగా తోవలోనె చనిపోయినాడు. (స్వ వి.)

ఎక్కువ పాఠశాలల ఆవశ్యకత

వరంగల్ జిల్లా విద్యాశాఖాధికారి కృష్ణారెడ్డి గారిని స్థానిక హైస్కూల్ ఫండు కమిటీసభ్యులు కొందరు కలసి, ఒక విజ్ఞాపనపత్రమును యిస్తూ, దాదాపు 60,000 జనాభాకలిగిన, ఈ గ్రామంలో మరికొన్ని స్కూళ్ళు అవసరమనిన్నీ, హైస్కూల్ గమ్యంగా క్లాసులు అభివృద్ధి అవుచున్న మిడిల్ స్కూల్‌లో సమర్థులైన ఉపాధ్యాయుల ఆవశ్యకతనుగురించి, జాతీయభాషయగు హిందీని బోధించుటకు తెలుగు మాతృభాషగా గల ఉపాధ్యాయులనే వుంచమని కోరినారు.

కృష్ణారెడ్డిగారు, కొత్తగూడెంవంటి పారిశ్రామిక ప్రదేశంలో. కంపెనీ సహకారంలేనిదే ప్రభుత్వం ఏమీ చేయజాలదనీ, కాలరీ మేనేజుమెంటు ఉపాధ్యాయులకు, తమ పరివారము నకు సమకూర్చే విధంగానైనా, నివాస గృహావసతులు కల్పించవలెనని, అన్నారు స్కూల్ భవనములను అద్దెలేకుండా యీయవలెనని, ఏమైనా యీ విషయమై ఉన్నతాధికారులకు తెల్పెదనని చెప్పినాడు

కాలరీని నిర్వహించుచున్న ఇండస్ట్రియల్ ట్రస్టుఫండు కమిటీ అధ్యక్షుడైన ఆర్థిక మంత్రికి హైస్కూల్ ఫండుకమిటీ, యీ పరిస్థితులను వివరించ దలచినట్లు తెలుస్తున్నది.

ట్యునీషియాపై సమితి ప్రత్యేక సభ

ఆసియావర్గం నిరాశ

న్యూయార్క్, జూలై 15: ట్యునీషియా సమస్యను చర్చించటానికి ఐక్యరాజ్య సమితి ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు అవుతుందన్న ఆశను ఆసియా ఆరబ్ రాజ్యాలు వదులుకున్నవని నిన్న తెలియవచ్చింది ఇప్పటికి 28 దేశాలు మాత్రమే ప్రతిపాదనకు ఆమోదం తెలిపినవి 31 దేశాలు ఆమోదించినప్పుడే ప్రత్యేక సమావేశం సాధ్యం దక్షిణ అమెరికా రాజ్యాలతో పాటు లభించదనే భావించ బడుతున్నది

తిరిగీ ఆంగ్లో-ఈజిప్షన్ సంప్రదింపులు

కొత్త ప్రాతపదికపై జరుగుతవట

కైరో, జూలై 14. బ్రిటన్, ఈజిప్టుల సంబంధాలకు కొత్త ఆధారాన్ని ఒకదానిని ఏర్పాటుచేసే నిమిత్తం ఈజిప్టు బ్రిటన్‌తో సంప్రదింపులు ప్రారంభించ బోతున్నదని ఈజిప్టు హోంమంత్రి డా॥ మహమ్మద్ హాషీం నేడు వెల్లడించారు. ఈయన ప్రధాని నిక్రీ పాషాకు అల్లుడు.

పశ్చిమ రాజ్యాలపట్లనూ, మధ్యప్రాచ్య రక్షణపట్లనూ ఈజిప్టు వైఖరిని నిర్ణయించటానికి కూడా ఈ సంప్రదింపుల్లో ప్రయత్నం జరుగుతుందని ఆయన తెలియ జేశారు

వాఫద్ పార్టీ కార్యదర్శి వఫద్ ప్రభుత్వంలో హోంమంత్రి అయిన సిరాజ్ ఎల్‌దిన్ పాషాఇటీవలే నిర్బంధంనుంచి విడుదల అయినారు. ఈయన ఈవేళ ప్రాన్సుకు బయలు దేరారు, వఫద్ నాయకుడు నహాస్ పాషాకూడ వచ్చేవారంలో విడుదల కావచ్చునని తెలుస్తున్నది.

సుంకాల చట్టం సవరణ బిల్లు

ప్రజాసభలో శ్రీ కృష్ణమాచారి ప్రతిపాదన

న్యూఢిల్లీ, జూలై 14 భారత సుంకాల చట్టాన్ని (ఇండియన్ టారిఫ్ ఆక్టు) ఇంకా సవరించే ఒక బిల్లును నేడు వాణిజ్య, పరిశ్రమలశాఖ మంత్రి శ్రీ టి టి కృష్ణమాచారిగారు ప్రజాసభలో ప్రతిపాదించారు

ఈ బిల్లు ఉద్దేశాల కారణాల నిర్వచనం ఇలా వున్నది -"ఏ వస్తువుమీదనైనా ఎగుమతి పన్ను విధించే ఉద్దేశ్యంతోను, ఇదివరకు వున్న ఎగుమతి పన్నును హెచ్చించే ఉద్దేశ్యంతోను 1934 సం॥పు భారత సుంకాల చట్టంలోని రెండవ షెడ్యూలును ఒక ప్రకటన ద్వారా సవరించే అధికారమును సదరు చట్టంలోని 4-వ సెక్షను ప్రభుత్వానికి యిస్తున్నది కానియిట్టి ప్రకటన చట్టమునందలి మూడవసబ్ సెక్షను మూలమున 1952 సం॥ మార్చి 1 తేదీ తరువాత అమలులో వుండ వీలులేదు ఈ అధికారాలు యింకా అవసరమై వున్నవి కనుక మూడవ సబ్ సెక్షను పరిమితం చేస్తున్న ఈ ప్రకటన జీవితాన్ని పొడిగించడమే ఈ బిల్లు ఉద్దేశ్యము

* * *

ప్రివెంటివ్ డిటెన్షను బిల్లుకు సవరణలు

ప్రివెంటివ్ డిటెన్షను (రెండవ సవరణ) బిల్లును ప్రజాభిప్రాయానికి పంపాలనే ఒక ప్రతిపాదన ముందు ప్రజా సభలోని ముగ్గురు సభ్యులు, ఒక కాంగ్రెసు సభ్యుడు, ఒక కమ్యూనిస్టుపార్టీ సభ్యుడు, ఒక సోషలిస్టు-ప్రజాపార్టీ సభ్యుడు నోటీసిచ్చారు. ఈ బిల్లుపై 1952 సం॥ డిసెంబరు 31 తేదీవరకు ప్రజాభిప్రాయం తీసుకోవాలనే మరొక సవరణ ప్రతిపాదించ శ్రీ ఎ. శ గోపాలన్ నోటీసిచ్చారు ఈ బిల్లును సెలెక్టు కమిటీ విచారణకు పంపాలనే మరి రెండు సవరణలకు ఇంకా యిద్దరు ప్రతిపక్షవర్గ సభ్యులు నోటీసిచ్చారు.

గుంటూరుజిల్లా యువజన కాంగ్రెసు కార్యవర్గ సమావేశం 27 వ తేదీ సాయంత్రం తెనాలిలో జరుగనున్నది, కార్యదర్శి కొంటి వెంకట్రామయ్యగారు తెలుపుతున్నారు

గ్రామం నివేదికకు చాలా వారాలు పట్టవచ్చు

వచ్చేనెలలో మండలి చర్చ జరగాలని పాక్ పట్టుదల

న్యూయార్క్, జూలై 15 కాశ్మీర్ మధ్యవర్తి డా॥ గ్రాహం భద్రతా మండలికి తన నివేదికను సమర్పించటానికి చాలా వారాలు పడుతుందని సమితి వర్గాల ద్వారా తెలుస్తున్నట్లు పి టి ఐ విలేఖరి తెలియజేస్తున్నాడు గ్రాహం సంప్రదింపులు ఏమయినా సరే, భద్రతా మండలి ఆగస్టులో కాశ్మీర

రాజమండ్రిలో గాంధీజీ 84-వ జయంతి

84 రాట్నములతో సూత్రయజ్ఞం

రాజమండ్రి, జులై 11. 84వ గాంధీ జయంత్యుత్సవములు ఈరోజు మధ్యాహ్నం 3 గంటలకు జిల్లా కమర్షియల్ అండ్ ఇండస్ట్రియల్ మ్యూజియం ఆవరణలో, జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ వీరభద్రస్వామిగారి అధ్యక్షతన, మద్రాసు ప్రభుత్వ గ్రామాభ్యుదయ శాఖడైరెక్టరు శ్రీ జి వెంకటాచలపతి గారిచే ప్రారంభింపబడినవి. ఈ రోజున ప్రారంభించి 84 రోజులు గాంధీ జయంతి కార్యక్రమము నిర్వహించుటకు నిర్ణయింపబడినది. వేదమంత్రములు, బైబిలు వాక్యముల ప్రార్థనలతో కార్యక్రమము ప్రారంభింపబడినది. 84 రాట్నములతో ఒక అరగంట కాలము సూత్రయజ్ఞము జరుపబడినది.

గాంధీ జయత్యుత్సవ కమిటీ కార్యదర్శి శ్రీ యం వి శాస్త్రి (అడ్వొకేటు), వైజ్ఞానికశాఖ కార్యకర్త శ్రీ కొండూరి అచ్యుతరామయ్య, వారి సహాభ్యుదయశాఖ కార్యకర్తలు శ్రీ భైతిన సుబ్బారావు, సర్వోదయ కళాశాల స్థాపక సంఘసభ్యురాలు శ్రీమతి కోలేటి శేషమాంబగార్లు వారి వారి శాఖలు ఈ 84 రోజులలో చేయదలచున్న కార్యక్రమమును వివరిస్తూ శ్రీ వెంకటాచలపతి గారికి ఆహ్వానమిచ్చారు.

పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీ యర్రా పార్థసారథిస్వామి యీ ఉత్సవముల నిర్మాణ కార్యక్రమమును గురించి చెప్పారు. అధ్యక్షులు శ్రీ వీరభద్రస్వామిగారు గాంధీజీయొక్క జీవితము నుండి ఆదర్శప్రాయమైన కొన్ని ముఖ్య ఘట్టముల వివరించి ఆదర్శప్రాయమైన వారి జీవిత విశేషాలను అవలంబించుట మన కెంత అవసరమో చక్కగా చిత్రించి చెప్పారు.

శ్రీ వెంకటాచలపతిగారు తెలుగులో ఉపన్యసిస్తూ గాంధీ జయంత్యుత్సవములు జరుపుట ఎంతయో ఆవశ్యకమనీ-భారత ప్రజలందరికీ విధి అనీ, భద్రరు కట్టినవారంటే గాంధీజీ జీవించియున్న రోజులలో యెంత విలువయుంటూ వున్నదీ - ఇప్పుడెట్లున్నదీ వివరించి నిర్మాణ కార్యక్రమమును దైనిక జీవితములో అవలంబించకపోతే, అధోగతి తప్పదనీ గాంధీజీ బోధల అవలంబించిన చెక్కు చెదరని స్వయం సంపూర్ణతగల దేశముగా వుండుటకు మనదేశమునకు ఎక్కువ అవకాశమున్నదని చెప్పారు. సత్యం-అహింస-ప్రేమ నిర్మాణ కార్యక్రమము విస్మరిస్తే నినాశమే నన్నారు రష్యా-అమెరికాలతో మనదేశాన్ని పోల్చుకుని ఆ దేశాల మాదిరి అభివృద్ధి, జాగరికత కావాలంటే అది యీర్ష్య, అసూయ, అనుమానాలతో పోటాపోటీలు పడుతూ వుంటే పరిస్థితి తప్పదన్నారు గాంధీజీ బోధలే ప్రపంచశాంతికి తోడ్పడగలవనీ-ఆయన సిద్ధాంతముల మీద నే గ్రామాభివృద్ధి జరిగినచో శాశ్వత శాంతి సాధన జరుగునని చెప్పారు. స్వ వి

రాజమండ్రిలో మరొక కొత్త హైస్కూలు

మున్సిపల్ చైర్మన్ ప్రారంభోత్సవం

రాజమండ్రి, జులై 10. స్థానిక పురపాలక సంఘమువారు దానవాయిపేట జాంపేట, లక్ష్మీవారపుపేట విద్యార్థులకొరకార్థం జాంపేట లో కొత్తగ హైస్కూలును ఏర్పాటుచేశారు మున్సిపల్ చైర్మన్ డా॥ వి బి నాగేశ్వరరావుగారి చే నూతన హైస్కూలు ప్రారంభోత్సవము యీ ఉదయం జరుపబడినది. అధ్యక్షులు మున్సిపల్ కౌన్సిలులో మొదటిసారి గాంధీర్మాసము తెచ్చి యీ హైస్కూలు పెట్టమని కోరిన శ్రీ పాలకోలేటి సూర్యప్రకాశరావుగారినీ దరిమిలా కష్టపడి దానికి చందాలు వసూలుచేసి క్రమపడిన వార్డు కౌన్సిలరు శ్రీ లంకరాములు గారినీ అభినందించారు విద్యాశాఖవారు పర్మిషన్ యివ్వటములో చాలకాలం విలంబనము చేస్తే విద్యాశాఖా మంత్రి డా॥ ఎం వి కృష్ణరావు గారికి తెలుపు తుత్తరం వ్రాయటంతో వారు వెంటనే టెలిగ్రాఫ్ ఆర్డర్లు జారీచేయించారని చెప్పి వారికి తమ కృతజ్ఞత తెలిపారు ఈ ప్రారంభోత్సవంలో పురప్రముఖులు పలువురు పాల్గొన్నారు శ్రీయుతులు పాలకోలేటి సూర్యప్రకాశరావు, శ్రీ కేశవరాజు సత్యనారాయణ (టెయినింగు కాలేజి ప్రిన్సిపాలు) ముక్కపల్లి సూర్యనారాయణ, కమీషనర్ కృష్ణయ్యశెట్టి, శ్రీవిడి లింగరాజు మెదలగు పెద్దలు స్కూలు అభివృద్ధి కోరుతూ ఉపన్యసించారు ఉపాహారవిందు జరిగినది. - స్వ వి

రాజమండ్రి ఆర్ట్సు కాలేజీ

హిస్టరీ గ్రూపులో రెండవషిఫ్టు పెట్టించాలని విజ్ఞప్తి

స్థానిక గవర్నమెంటు ఆర్ట్సు కాలేజీలో యింటర్మీడియిటు క్లాసులో 3వ గ్రూపు (హిస్టరీ) బోధనకు 2వ షిఫ్టు ఈవిద్యా సంవత్సరములో పేర్పాటు చేయించి, మరి 40 మంది విద్యార్థులకు ఈ కాలేజీలో ప్రవేశమిచ్చే అవకాశము కల్గించమనీ-అందుకు అవసరమైన అదనపు అధ్యాపకులను వెంటనే నియమించవలసినదిగా మదరాసు ప్రభుత్వమును కోరుతూ నిన్న సాయంత్రము హిందూసాహూజములో శ్రీబోడపాటి శివరామ కవిగారి అధ్యక్షతన జరిగిన పురప్రముఖుల సభలో తీర్మానించబడినది - స్వ వి

బాపట్ల తాలూకా మాగాణి భూములకు నీటి కరువు

అధికార్లకు రైతుల విజ్ఞప్తి: బందరు తాలూకాలో మూసీ నీటి ఇబ్బంది

చీరాల, జులై 9. కారంచేడువాస్తవ్యులు, రైతు ప్రముఖులు దగ్గుపాటి జనార్దనరావు, యార్లగడ్డ వెంకటేశ్వర్లు చౌదరి, స్వర్ణవాస్తవ్యుడు తిరుమల శెట్టి వల్లవెంకటయ్యగార్లు ఈవిధముగా తెలుపుతున్నారు

"బాపట్ల తాలూకా కొమ్మమూరు కాలువ క్రింద అవగాహన వర్సాయిపాలెం లాకువద్ద నుంచి పంతిరావూరు లాకు వరకు మాగాణి క్రింద ఉన్న భూములకు గాను వరివార్లు రైతులు పోసుకొని యున్నారు ఘనూరు 20 గ్రామాదుల రైతులకు వరివార్లకు నీరు అందక చాలా యిబ్బంది పడుతున్నారు పోతుకట్ల, కుంకలమర్రు, వీరన్నపాలెం, కారంచేడు, స్వర్ణ, తిమ్మసముద్రం, పంతిరావూరు మొదలు గాగల గ్రామములలో ఘనూరు 25 వేల యకరాల ఆయకట్టులో యిప్పటికి 3 వేల యకరాల వాట్లు ఎండి పోయినవి మిగతా 22 వేల ఏకరముల వాట్లు ఎండిపోతూ ఉన్నవి వర్సాయపాలెం లాకుపైన నీరు చాలా ఉన్నది నీరు వదలక పోయినందువల్ల రైతులు అనేక యిక్కట్లకు లోనవుతున్నారు గాన వెంటనే పై గ్రామముల వారికి అధికారులు తగు చర్య తీసుకొని నీటి సప్లయి చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాము" (స్వ వి)

కృష్ణా కొమ్మమూరు బ్రాంచికాలువ కమిటీ

మంత్రి రంగారెడ్డివద్దకు రాయబారం

మద్రాసు, జులై 10. జులై 2 తేదీ కృష్ణా కొమ్మమూరు బ్రాంచి కాలువ కమిటీసభ్యులు 12 మందిన్నీ ఒంగోలు తాలూకా రైతుసంఘ అధ్యక్షుడు బుర్గి సుబ్బరామిరెడ్డి మూదాల నారాయణస్వామి (యం యల్ ఎ) కసుకుర్తి మూలకొండయ్య (యం యల్ ఎ) గారలు పబ్లిక్‌వర్క్సు శాఖా మంత్రి రంగారెడ్డిగార్ని కలిసికొని పై కాలువకు సంబంధించిన 14 గ్రామాల ప్రజల సంతకాలతో గూడిన మహజరును సమర్పించారు కృష్ణ కొమ్మమూరు బ్రాంచి కాలువకొరకు 1907 సంవత్సరమునుంచి ఆందోళన జరుగుతున్నదనియు యీ ప్రాంత పుభూములు చవిటివిగాన కాలువరానిచో నిరుపయోగమనియు వివరించడం జరిగింది. అంతే గాక 1947 లో యీ కాలువకై లెవెలుతీసి 5 లక్షల రూపాయలకు అంచనా వేయుటగూడా జరిగిందని ద్రాక్షారపు చంద్రమౌళి భూములకు నీరియిచ్చి యీ గ్రామాలప్రజలను అశ్రద్ధ చేసినచో తీవ్ర అసంతృప్తికి దోవదీసినవారియు అందుకే యీ సంవత్సరపు బడ్జెట్టులో యీ స్కీమును చేర్చాలని మంత్రిగారికి చెప్పారు తగు శ్రద్ధతో యీ స్కీమును పరిశీలిస్తానని మంత్రిగారు సమాధాన మిచ్చారు అనంతరం పైరాయబారవర్గం చీఫ్ యింజనీరును కలసికొని ప్లానుచూపించి చర్చించారు

బందరు తాలూకాలో వరిపైర్లకు నీటి కరువు

బందరు, జూలై 9 బందరు తాలూకాలో ఈ సంవత్సరము వరిపైర్లు నాట్లు ప్రారంభమైనవి కాని పంట కాల్వలలో నీరు పారుదల లేని కారణమున నాటువేసిన వరిమొక్కలు యర్రబారినవనియు కొన్ని ఎండిపోతున్నయనియు నాట్లు వేయుటకు నీరు పనికి లేనందున తియారైయున్న వరి ఆకుమళ్ళు కూడా ఎండి మాడిపోతున్నవని రైతులు ఆందోళన చేస్తున్నారు ఎండలుకూడా తీవ్రంగా ఉన్నవి వర్షములు లేవు ఈ కారణముచే వరినాట్లు చాలా ఆలస్యమగుటయేగాక ప్రస్తుత పరిస్థితులే యింకా వారం రోజులయం దైతే వరిఆకుమళ్లు ఎందుకు పనికి రావనియు తెలుస్తున్నది వాతావరణ స్థితికి తిగినట్లు పంట కాల్వలలో నీరు లేకుండుటచే రైతుల అవస్థలు హెచ్చుతున్నవి.

వరినాట్లుకు కూలి ఖర్చు సామాన్యముగా అమలులో యుండే కూలీగా హెచ్చుగా అడుగుటవల్ల రైతుల బాధ మరి దుర్భరమై వ్యవసాయము చేయాలా, మానాలా అనే ప్రశ్న వారిని ఎదుర్కొంటోందని తెలుస్తున్నది స్వ వి

మునిసిపల్ ఎన్నికల్లో కాంగ్రెసు పోటీ

చిత్తూరుపట్టణకాంగ్రెసునిర్ణయం

చిత్తూరు, జూలై 14 పట్టణ కాంగ్రెసుసంఘ అధ్యక్షుడు, శ్రీ విశ్వనాథంగారి అధ్యక్షతన నిన్న సాయంత్రం సమావేశమైన కాంగ్రెసువాదుల సభలో, ఆంధ్రప్రదేశ కాంగ్రెసు సంఘం తీర్మానము ననుసరించి, రానున్న చిత్తూరు మునిసిపల్ ఎన్నికలలో అభ్యర్థుల నియమించి పోటి చేయుటకు తీర్మానించారు

ఈ విషయమై జరిగిన చర్చలో జిల్లాసంఘ కార్యదర్శి శ్రీ శ్రీనివాసయ్యంగారు, శ్రీ గాదిరాజు, రామమూర్తిగారు, శ్రీ కే జి నరసింగరావుగారు, శ్రీ శ్రీనివాసన్ గారు ప్రభృతులు, పట్టణ కాంగ్రెసుసంఘ కార్యవర్గసభ్యులు, తదితర అభిమానులున్నూ పాల్గొన్నారు

సత్తెనపల్లి తాలూకాలో దుర్భర స్థితి

తొలకరిపైర్ల నష్టం: పశుగణానికి మేత కరవు

గుంటూరు జిల్లా కాంగ్రెసు సభ్యుడు దార్ల వెంకటేశ్వరరావుగారు మద్రాసు ప్రభుత్వానికి యీ విజ్ఞప్తి చేస్తున్నారు

"ఈ తాలూకాలో మే నెలలో కురిసిన వర్షంతప్ప మళ్లీ చినుకు లేదు ఆ వర్షాలకు వేసిన పురాన పైర్లు మలమలమాడిపోతున్నవి. వేసవికాలంలో వరి ఎండ, గాడ్పులుమాచి, రైతులు నిరాశపడిఉన్నారు మేతలేక పశువుల ఘోష దారుణంగా ఉంది రేపు నీరు కంట్రోలు పోయినా ధాన్యం కొనుక్కోవేందుకు రైతులవద్ద డబ్బులేదు 8 రూపాయల వడ్డీకికూడా దొరకడంలేదు ఇక కూలీల అవస్థ వర్ణనాతీతం

ప్రతి గ్రామంలో పరపతి సంఘాలు ఏర్పరచి రైతులకు విరివిగా ఋణాలు లభించేటట్లు చేసి కూలీలకు కరవుపనులు కల్పించి ప్రభుత్వం ఆదుకోవాలి

తుంగభద్ర హైలెవెల్ ఛానల్ వెంటనే అమలు జరపాలి

ధర్మవరం తాలూకా కాంగ్రెసు విజ్ఞప్తి

ధర్మవరం, జులై 12 ఈ తాలూకా పట్టణ కాంగ్రెసు కార్యవర్గం సంయుక్త సమావేశము శ్రీ పట్టి శంకరరావుగారి అధ్యక్షతన హనయోగాశ్రమమున 7వ తేదీనాడు జరిగినది ఈ క్రింది తీర్మానములు ఏకగ్రీవముగా నామోదింపబడినవి

ఇక్కడ ప్రకృతము దుర్భిక్షవగా వ్యాపించియున్న క్షామపరిస్థితులలో ప్రభుత్వమువా రెక్కువ శ్రద్ధతీసికొని పశువులకు గ్రాసము, పనివారికి కూలి, బావులలో నీటి పొదుపు కలుగునట్లు చేయవలెను

ధర్మవరము ఫీర్కా వెనుకపడ్డ ప్రాంతముగాన ఫీర్కా స్కీమును ఇచట అమలుజరుపవలెను.

ఎఱ్ఱనేలల పరిశోధన నిమిత్తం అగ్రికల్చరల్ ఫారము నిచట ఏర్పాటు చేయవలెను

వ్యవసాయ చేనేత పరిశ్రమల కనుకూలముగాఅనంతపురముధర్మవరమ్ స్టేషను నుండి విద్యుచ్ఛక్తిని పొడిగించి తిర్వాత తుంగభద్ర హైడ్రో విద్యుచ్ఛక్తితో జతపరుపవలెను.

ఈ పట్టణములోనున్న 16000 మంది జనులకు ఇచట జిల్లాబోర్డు ఆస్పత్రిలో వైద్యసౌకర్యములు చాలకున్నందున దానిని గవర్నమెంటు ఆస్పత్రిగా మార్పు చేయవలెను.

ఇచట 5000 మంది మాత్రమే యున్నకాలమున ఏర్పాటుచేయబడిన నీటిపంపులలో నీరిప్పటికి ½ గంట ప్రకారము మాత్రమే వదలుచున్నందున త్రాగునీటికి కలుగుచున్న ఇబ్బందిని గుర్తించి పంచాయతీ బోర్డువారికి ఋణమైనా ఇచ్చి నీటి పొదుపుకును హెచ్చింపవలెను.

ధర్మవరము తాలూకాలో చెఱువులకు నీటి సరఫరా సరిగాలేక వేలకొలది ఎకరాలు పాడుపడి మాటిమాటికి క్షామమునకు గురియగుచున్నారు గాన తుంగభద్ర హైలెవల్ కాలువ స్కీమును అమలులోనికి తేవలయును

మద్రాసుప్రభుత్వమువారు క్రొత్తగా వేయదలచిన భూమి పన్ను సర్ఛార్జి 100-0-0 లకు పైగా చెల్లించువారికి వర్తింపచేయవలెను

శ్రీబాగ్ ఒడంబడిక కనుగుణముగా రాయలసీమ ఆంధ్రరాష్ట్రములో చేరుటకు వీలగునని యీ ఇందుకు విరుద్ధముగా జరిగిన ప్రతిఘటన తప్పదనియు సభివారు మరో తీర్మానం చేశారు.

మద్రాస్ అసెంబ్లీలో శ్రీమాన్ రాజాజీ మంత్రివర్గముపై విశ్వాసమును ప్రకటించినందులకు సభ్యులను ఈ సభివారభినందించారు (స్వ వి)

కదిరి తాలూకా కాంగ్రెసు

క్షామనివారణపనులు హెచ్చించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి

కదిరి, జూలై 4 ఈ తాలూకా కాంగ్రెసు కార్యవర్గసమావేశము జూన్ 29 తేదీన జి బయ్యారెడ్డిగారి అధ్యక్షతన జరిగినది.

ఆంధ్రప్రదేశ కాంగ్రెసు ఆదేశం ప్రకారం శ్రీ ఆచార్య వినోబాభావేగారి కార్యక్రమమును, భూదాన యజ్ఞము, యీ తాలూకాలో జయప్రదము చేయుటకు నిశ్చయించారు సమావేశంలో యింకా యీ దిగువ తీర్మానాలు ఏకగ్రీవంగా ఆమోదింపబడినవి

తాలూకాలోని యిరిగేషన్ పనులను త్వరలో ప్రభుత్వదృష్టికి తేనున్న తాలూకా యిరిగేషన్ కమిటివారిని అభినందిస్తూ, ఆ కమిటికి బలయుతంతపహకారము చేయుటకు తీర్మానించారు

తాలూకాలో యింతవరకు వర్షము లేదు. విత్తనములు పేయు కౌతెలుకూడ వచ్చినవి, రైతులు యిప్పటికే భయపడి పలు కష్టములు పాలగుచున్నారు గాన క్షామనివారణ పనులు హెచ్చుచేసి, గండికోట్రదములు కావలసినచోట స్థాపించవలెనని ప్రభుత్వమును అర్థిస్తూ తీర్మానించారు.

తాలూకాలో భూస్వాములకు, ధనవంతులకు బయావ అప్పులు త్వరలో మంజూరి అగుచున్నవనియు, బీదరైతులు పెట్టుకొన్న అప్పు దరఖాస్తులు విషయములో కాలవిలంబజరుగుతున్నట్లు తెలియుచున్నది గావ ప్రభుత్వమువారు జాగ్రత్తగా బీదరైతులకు అప్పు దరఖాస్తులు మంజూరు చేయవలెనని విజ్ఞప్తిచేశారు

తాలూకాలో వెనుకబడిన జాతులవారు హెచ్చుగా వున్నారు విద్యాసౌకర్యములు చాల తక్కువగాన లేబరుస్కూళ్లు వలయునన్ని స్థాపించవలెనని జిల్లా కలెక్టరుగారిని, జిల్లా లేబరు ఆఫీసరుగారిని కోరుతూ తీర్మానించారు

కదిరి తాలూకాలోను కదిరి పట్టణములోను యీ క్షామకాలములో కలరావ్యాధి పల్లెలలో వ్యాపించుచున్నది ప్రభుత్వమువారు తక్షణ చర్యలు గైకొని క్షామపీడితులైన బీదరైతు, కూలీలను రక్షించవలసినదిగా ప్రభుత్వమువారికి విజ్ఞప్తిచేశారు

కమ్యూనిస్టు నాయకులపై కేసుల ఉపసంహరణ

మదరాసు, జూలై 15 కమ్యూనిస్టు నాయకులైన శ్రీ పి రామమూర్తి శ్రీయుం కళ్యాణసుందరం గార్లమీద పెండింగులోఉన్న కేసులను ప్రభుత్వం ఉపసంహరించుకొన్నదని తెలుస్తున్నది.

కృష్ణా - పెన్నార్ ప్రాజెక్టు నిర్మాణాన్ని ఆపి సిద్ధేశ్వరం, నందికొండ ప్రాజెక్టులను వెంటనే నిర్మించాలి

ప్రథమ కడపతాలూకా రైతుమహాసభ తీర్మానాలు

(స్వకీయ విలేఖరి)

కడప, జూలై 14 కడప తాలూకా ప్రథమ రైతు మహాసభ 15 రోజులవాడు కంగాయపల్లెలో జరిగింది శ్రీ కె వెంకట్రామ రెడ్డిగారు జిల్లా రైతుసంఘ-కార్యవర్గ సభ్యులు అధ్యక్షతన వహించారు రాష్ట్ర రైతుసంఘ కార్యవర్గ సభ్యులు శ్రీ గజ్జల మల్లారెడ్డిగారు మహాసభను ప్రారంభించారు

మహాసభకు 30 గ్రామాలనుంచి 62 మంది ప్రతినిధులు హాజరయ్యారు

అధ్యక్షులు శ్రీ కె వెంకట్రామ రెడ్డిగారు తమ ఉపన్యాసంలో జిల్లా కరువు పరిస్థితులపై మాట్లాడుతూ దారుణంగా వున్న కరువు తీవ్రతను అరికట్టడంలో ప్రభుత్వం చేస్తున్న సహాయం సముద్రంలో కాకిరెట్టలాగ వుందన్నారు

కృష్ణా-పెన్నారు ప్రాజెక్టు ఆంధ్రప్రజల ప్రయోజనాలకు వ్యతిరేకమని తీవ్ర ఆందోళన సాగుతున్నా ప్రభుత్వం పెడచెవినిబెట్టి దాని నిర్మాణానికే ఘనమోసపడాన్ని విమర్శిస్తూ అందువల్ల కడపజిల్లా రాజంపేట, సిద్ధవటం తాలూకాల్లో సుమారు 50,000 ఎకరాలభూమి 4000 ఎకరాల పండ్లతోటలతోసహా మునిగి పోతుందని జిల్లా ప్రజలంతా ఈ ప్రాజెక్టును వ్యతిరేకిస్తూ ఆందోళన చేయాలని హెచ్చరించారు కృష్ణా-పెన్నారు కంటె తక్కువ ఖర్చుతో ఆంధ్రప్రజలందరికీ ఉపయోగకరమైన సిద్ధేశ్వరం, నందికొండ ప్రాజెక్టులను నిర్మించడం ప్రభుత్వ ధర్మమన్నారు రైతాంగం సంఘటితమై రైతుల హక్కులకు తీవ్ర ఆందోళన చేయాలన్నారు

తర్వాత శ్రీ గజ్జల మల్లారెడ్డిగారు మాట్లాడుతూ సత్వర ఆంధ్రరాష్ట్ర నిర్మాణంకోసం సర్వపక్ష సమావేశం జరుపవలసిందిగా అన్ని రాజకీయ పక్షాలపై ఒత్తిడి తేవాలన్నారు ప్రత్యేకరాష్ట్రం వొచ్చినపుడైతయల సీమ ఆర్థికంగా సాంస్కృతికంగా అభివృద్ధి చెందుతుందని రాయలసీమ మహాసభ పేరిట కొంతమంది వ్యక్తులు చేస్తున్న ప్రకటనలను విమర్శిస్తూ అవి కేవలం వారి స్వంత అభిప్రాయాలని రాయలసీమ ప్రజలు గాఢంగా ఆంధ్రరాష్ట్రాన్ని కోరుతున్నారని అన్నారు. కృష్ణా-పెన్నారు ప్రాజెక్టుకోసం మద్రాసు ప్రభుత్వ పుబలాటం ఆంధ్రులకు మరోసారి అన్యాయం చేయడమేనని దీన్ని వ్యతిరేకిస్తూ తీవ్రాందోళన చేయాలన్నారు

పుపన్యాసాల తర్వాత తాలూకా రైతుసంఘ కార్యదర్శి శ్రీ యన్ వాగిరెడ్డిగారు రైతుసంఘ కార్యకలాపాలను గూర్చి నివేదిక యిచ్చారు

తర్వాత యీ క్రింది తీర్మానాలు ఏకగ్రీవంగా ఆమోదించారు.

సత్వర ఆంధ్రరాష్ట్ర నిర్మాణంకోసం అన్ని పక్షాలతో సమావేశం జరపాలని స్వామి సీతారాంగారు ఈ కృషిలో ప్రధానపాత్ర వహించాలని కోరడమైనది. కమ్యూనిస్టుపార్టీ యీ కృషిలో ముందంజ వేసినందుకు అభినందిస్తూ అన్ని పక్షాలు రాజకీయ విభేదాలను పాటించక రాష్ట్ర సమస్యపై కలసి పనిచేయాలని విజ్ఞప్తి చేయడమైనది.

ఆంధ్ర ప్రజల ప్రయోజనాలకు వ్యతిరేకమైన కృష్ణా-పెన్నారు ప్రాజెక్టును ఆపివేసి ఆంధ్రులందరి కుపయోగకరమైన సిద్ధేశ్వరం నందికొండ ప్రాజెక్టులను నిర్మించాలి

కడప తాలూకాలో సుమారు 20,000 ఎకరాలు సాగయ్యే తుమ్మలూరు ప్రాజెక్టును వెంటనే నిర్మించాలి

రైతులకు, ఎద్దులు, ఎరువులు, విత్తనాలు కొనుటకు విరివిగా అప్పులివ్వాలి.

ఏటి కాల్వలు పూట కాల్వలక్రింద సాగయ్యే భూమిపై విధించబడిన నీటి పన్నును రద్దు చేయాలి

తాలూకా రైతుసంఘ అధ్యక్షుడుగా శ్రీ జి పెద్దిరెడ్డిగారిని, కార్యదర్శిగా శ్రీయన్ నాగిరెడ్డిగారిని, మరి 9 మందిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకోవడం జరిగింది

రాత్రి 8 గం॥ కు 4000 మందితో బహిరంగసభ జరిగింది బహిరంగసభ తరువాత "ఆకలి మంటలు" అనే బుర్రకథ చెప్పబడింది

నెల్లూరులో ధర్మరాజ స్వామి బ్రహ్మోత్సవం

అగ్నిగుండాలలో నడక

నెల్లూరు జులై 14. ఇచ్చట బిడేండ్లకొకసారి వచ్చే ధర్మరాజ స్వామి బ్రహ్మోత్సవం సందర్భంలో మొక్కుబళ్లుఉన్నవాళ్లు నిన్న సాయంకాలం 50 వేల ప్రజల సమక్షంలో అగ్నిగుండాలలో నడిచారు.

సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సుందరం గారి ఆధిపత్యాన పోలీసులు చక్కటి బందోబస్తుచేశారు జన సమ్మర్దంలో మూర్ఛపోయిన స్త్రీలకు పిల్లలకు ప్రథమ చికిత్సచేశారు ఉత్సవానికి వేసిన పందిళ్ళలో ఒకటి కూలినందున ఇందరికి కొంతెం ప్రమాదమైన గాయాలు తగిలినవి. (స్వ వి)

విశాఖజిల్లా కాంగ్రెసు

కార్యవర్గం ఉపసంఘాల నియామకం

విజయనగరం, జూలై 9 విశాఖజిల్లా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ మిప్పుల సూర్యనారాయణమూర్తిగారు ఈక్రింది వార్ని జిల్లా కాంగ్రెసు కార్యవర్గంగా నియామకం చేస్తూ ప్రకటించారు

ఉపాధ్యక్షులు పాకలపాటి వెంకటసింహరాజు, మూకల సత్యనారాయణగార్లు, ప్రధాన కార్యదర్శి శ్రీ పసుమర్తి వెంకటసుబ్బరావుగారు, సహాయ కార్యదర్శులు బొలిచిన సత్యనారాయణ, బాబూలాల్ గార్లు, కార్యవర్గ సభ్యులు కోవెలస్వామి, పయిల అప్పారావు, గ్రంథి రంగారావు పప్పల అప్పలనాయుడు, చుండూరు మహాలక్ష్మీరావు, సింగవరపు, సుబ్బారావు, కోమాకుల నారాయణమూర్తి, బి జి, ఎమ్ వి నరసింగరావు, గుడివాడ అప్పలస్వామి, చిట్టిపంతుల అప్పల నరసింహం, సేనాపతి సూర్యనారాయణ, మచ్చరాసి, మచ్చరాజు మధుసూదనరావుగార్లు

జిల్లాలో రైతుల తరఫున పనిచేయుటకు శ్రీ మూకల సత్యనారాయణగారు కన్వీనరుగా ఈ క్రింది వార్ని ఉపసంఘంగా ఏర్పాటు చేయడమయినది బండారు కన్నం నాయుడు, కోవెల స్వామి, బొల్లు చిన సత్యనారాయణ, చిట్టిపంతుల అప్పల నరసింహంగార్లు

శ్రీ సింగవరపు సూర్యారావుగారు విద్యార్థి సంఘ సమావేశ కర్తగాను, శ్రీ పసుమర్తి వెం. సుబ్బారావుగారు యువజన సంఘ సమావేశ కర్తగానూ, జవాబ్ బాబూలాల్ గారు కార్యాలయ వ్యవహర్తగానూ కూడా నియమించబడ్డారు

అడ్‌హాక్ కమిటీ

జిల్లాలో కొన్ని ప్రదేశాలలో కాంగ్రెసు సంఘాలు సక్రమంగా పని చేయకుండుటచే ఈ క్రింది అడ్-హాక్ కమిటీలు ఆయా ప్రదేశాల్లో ఏర్పాటు చేయడమయినది

నర్సీపట్నం, పట్టణ సంఘం

రత్తల లచ్చే పాత్రుడు (అధ్యక్షుడు), వైచర్ల, పోతిరాజు (కార్యదర్శి), కొచ్చర్లకోట చిట్టిరాజు, వ్యాకరణం నరసింహమూర్తి, ఎన్ చిట్టిబాబు

యెలమంచిలి పట్టణ సంఘం

కర్రి సత్యనారాయణ (అధ్యక్షులు) యెల్లాయి అప్పల నరసింహం (కార్యదర్శి), అప్పలవీరభద్రం, వేదుల అమ్ముసెనులు, ఆర్. జి రామకృష్ణయ్యర్,

యెలమంచిలి తాలూకాసంఘం

కోవెల స్వామి (అధ్యక్షుడు) ఇంద్రగంటి కామేశ్వరరావు (కార్యదర్శి) నెల్లిమర్ల విజయరామారావు, మైలాపుభట్ట వెంకోగారావు, శిష్టా పురుషోత్తం, కోటిన అప్పారావు, కె వి. ఎస్ ఎన్ రాజు, జనపరెడ్డి అప్పలనాయుడు, రెడ్డి మారునాయుడుగార్లు వీరవల్లి తాలూకా కాంగ్రెసు సంఘం చుండూరు మహాలక్ష్మీరావు (అధ్యక్షుడు) బొడ్డేడ హనుమలరావు (కార్యదర్శి) మరో 4 సభ్యులు

విశాఖపట్నం తాలూకాసంఘం

పోతిన సత్యనారాయణగారు (అధ్యక్షుడు) టి వి రాఘవాచారి (కార్యదర్శి) గుంటూరు నరసింహం అప్పన సూర్యనారాయణ మూర్తి, పమనకుండ నరసింహమూర్తిరాజుగార్లు (స్వ వి)

తిరుపతిలో పోటీ కాంగ్రెసు సంఘాలు

తిరుపతి, జూలై 13 పట్టణ పంచాయితీ కాంగ్రెసు సభ్యులు 10వ తేదీ సాయంత్రం తమ అధ్యక్షుతన సమావేశమై యీ దిగువ సభ్యులతో పట్టణ కాంగ్రెసు కార్య నిర్వాహక వర్గమును ఏకగ్రీవముగా ఎన్నుకొనినట్లు యన్ రామాచారిగారు తెలుపుతున్నారు అధ్యక్షుడుని రఘువాధరెడ్డి, ఉపాధ్యక్షుడు యర్ల పుల్లయ్యశెట్టి, కార్యదర్శి యన్. రామాచారి, సహాయ కార్యదర్శి పి. వెంకటరత్నం వీరుగాక యింకా 30 మంది కార్యవర్గంలో సభ్యులుగా ఎన్నికైనారు

ఈ ఎన్నికపై టి ఇ రాజగోపాలాచారిగారు ఒక ప్రకటన చేస్తు, యిది అక్రమంగా యేర్పడిన సంఘమని, జిల్లా కాంగ్రెసు కార్యదర్శి ఆదేశం ప్రకారం, తిరుపతి లీడరు యం గోపాలాచారిగారు కన్వీనరుగా నియమితులై, జూన్ 1వ తేదీన పట్టణ కాంగ్రెసు కార్యకర్తలను సమావేశపరచి, కార్యనిర్వాహకవర్గం ఎన్నిక జరిపించారని, తెలుపుతున్నారు ఆ కార్య నిర్వాహక వర్గానికి యీ దిగువవారు ఎన్నికైనారట టి ఇ రాజగోపాలాచారియార్ అధ్యక్షుడు, పి మునుస్వామిరెడ్డి ఉపాధ్యక్షుడు, యం గోపాలాచారియార్ ప్రధాన కార్యదర్శి, యన్ వెంగయ్య, ఎ మునుస్వామి శెట్టి సహాయ కార్యదర్శులు, సి యన్ వీరాస్వామి నాయుడు కోశాధికారి వీరుగాక మరి 30 మంది సభ్యులు

ధర్మవరం తాలూకా కాంగ్రెసు నూతన కార్యాలయ ప్రారంభోత్సవం

ధర్మవరం, జులై 10 నిన్న సాయంకాలము తాలూకా పట్టణ కాంగ్రెసు కార్యముల నిర్వహించుటకు వీలుగా నుండుటకై ప్రత్యేకముగా అద్దెకు తీసికొన్న భవనమున కార్యాలయ ప్రారంభోత్సవము జరిగినది తాలూకా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ఎన్ జి కాశీరావు అధ్యక్షత వహించారు శ్రీ టి. రంగాచార్యులచే జాతీయ పతాకావిష్కరణము జరుపబడినది ఈ సందర్భమున ఇరువురున ప్రస్తుత పరిస్థితులను గూర్చి ఉపన్యసించి, దేశసేవ కై పాటుపడుచున్న ప్రభుత్వమును అన్ని విధములా సమర్థింపవలెనని కోరారు వచ్చినవారి కందరికీ యథోచితసత్కారము జరుపబడెను కార్యదర్శి శ్రీ డి లక్ష్మీనారాయణమూర్తి వందన సమర్పణముతో సమావేశం ముగిసినది. (స్వ వి)



రు 1/9/6 కు 50 - 5 అణాలకు 10 స్థానికవన్నుల వివరణకు పాత్రమగును

బందరువద్ద మడ ఫారెస్టు రిజర్వులు

గ్రామస్తుల ఆందోళన

బందరు, జూలై 10 బందరు కోట సమీపములోయున్న గిలకలదిండి గ్రామపల్లె వారలు శ్రీ తిరుమలపెట్టి పరమేశ్వరుడు అధ్యక్షతన జిల్లా కలక్టరుగారి వద్ద ఈ రోజున ఒక మెమోరాండం దాఖలు చేశారు. గిలకలదిండి సమీపములోయున్న మడ రిజర్వునుంచి మడఆకు పశుగ్రాసమునకు తెచ్చుకొన నివ్వనందున పశువులు మేతకు బాధపడు చున్నవనియు, ఈ గ్రామము చుట్టూయున్న ప్రభుత్వ ఖాళీ ప్రదేశములలోని పచ్చిక ఉప్పుగా మారుటచే పశువులకు

ప్రకటన

అనంతపురం జిల్లా ఇంద్రావతి గ్రామ కౌపురస్తులును, మా కంపెనీ నెం 71683 పట్టాదారులును, బొజ్జ హనుమంతిప్ప గారి కుమారులున్నూ అయిన బొజ్జ రామప్ప గారు తమ కొసంగిన పైపట్టా యెచ్చటనో పోయినదని తెలుపుచూ అందుకు బదులు డూప్లికేటు పట్టా కోరియుండిరి కావున ఈ తేదీ లగాయతు నెల దినముల లోపుగా యెవరు యెటి ఆక్షేపణలు తెలుపనిచో వారికి డూప్లికేట్ పట్టా జారీచేయడమగును

ధూర్జటి సుబ్రహ్మణ్యం,
జనరల్ మేనేజరు
ఆంధ్రఇన్సూరెన్సుకంపెనీ, లిమిటెడ్
11-7-1952, మచిలీపట్నం

కావలెను

ముత్యాలహారములకు ఆర్డరు బుక్కు చేయుటకు ఏజెంట్లు కావలెను ప్రతి కుటుంబమునకు ఆదర్శమైన భూషణము. సవరపు బంగారు పూత గల కెంపు తీగతో చుట్టబడిన పసలని, ప్రకాశవంతమైన ముత్యములు వివిధ రంగు 10 సం॥ గ్యారంటీ. ఒకహారము రు 14/- మాత్రమే వ్యాపార వివరములకు ఏజెన్సీ షరతులకు వ్రాయండి
N Krishnappaia & Co,
Jewellers, Kadri Road,
Mangalore-3.

యస్. యస్. యన్. కాలేజి

నరసరావుపేట.

ఇంటరు జూనియర్ తరగతిలో ఈ క్రింది గ్రూపులందు విద్యార్థులు చేర్చుకొనబడుదురు కొద్ది సీట్లు మాత్రమే ఉన్నవి
(1) యం పి సి, (2) బై పి సి, (3) కామర్సు, (4) రెండు హిస్టరీలు, తెలుగు లేక బ్యాంకింగు

15-7-52 ప్రిన్సిపల్.

ప్రకటన

విజయవాడ ఆంధ్రాయుర్వేద ఫార్మస్యూటికల్ వర్క్సు మేనేజింగు డైరక్టరు వనమర్తి రామకృష్ణయ్యగారు తెనాలి ఎజన్సీ వారు యిచ్చి రెండు వందల రూపాయలు డిపాజిట్ తీసుకున్నారు వారు ఏజన్సీ వద్దని 25-10-51 తేదిన 3 నెలల నోటి నిచ్చినను మా అగ్రిమెంటు ప్రకారము కాన్సిల్ చేయలేదు. ఈ ప్రచురణ తేదినుంచి వారములోగా లెక్క వరిష్కరించనియెడల నా కిచ్చిన మందు లన్నియు నా యిష్టప్రకారము ఆమ్ముకొందు నని రామకృష్ణయ్యగారికి తెలియపర్చడమైనది
శివగవరపు వెంకటేశ్వర్లు.

హైకోర్టు సెకండ్ కోర్టు, మద్రాసు

దావా నెం. 8151/1952

వాది: జ్యోతి కాంపర్ వర్క్సు
ప్రతివాది: శ్రీ దందిన తిప్పయ్య నస్సు
ఉరవకొండ

పై దావా విచారణ నిమిత్తము 3-వ కోర్టులో 24-7-52 తేదికి వాయిదా వేయబడియున్నది యస్ పి శ్రీనివాసన్ వాది అడ్వొకేటు.

సిటి సివిల్ కోర్టు, మద్రాసు

జె యస్. నెం 152/52

వాదులు: పా మోతిజి శంకరలాల్ ప్రతివాద్లు, యన్ పి రాములు గుప్త మరి యిరువురు.

యన్ పి రాములు గుప్త గారికి 1-వ ప్రతివాది, వర్తకులు, స్ట్రాటన్ ముత్తయ్య మొదలిపిళ్ళ, జి టి మద్రాసు
మీ మీద వాదులు చేసిన పైదావా తాలూకు రు 60-8-6 లకు ఖర్చులకు కోర్టు తీర్మానము ద్వారా డిక్రీ పొందగలందులకై 18-7-52 ఉదయం 10-45 గంటలకు గౌ॥ 2-వ అడిషనల్ సిటీ సివిల్ జడ్జిగారి యెదుట విచారణకు వాయిదా వేయబడియున్నది
పి యస్ కోదండపాణి,
వాదుల అడ్వొకేటు,
870, ఎస్ప్లనేడ్, మద్రాసు

పోలీసు డిపార్టుమెంటు

(హైరు సర్వీసుశాఖ)

ఏలం నోటీసు

హైర్ పెండరు యం యస్ పి 8089 (ఫోర్డు V-8-1942)ను అంబులెన్సు యం. యస్ పి. 7403 (చెవ్రొలెట్-1942) న్ను విజయవాడలో నా రిజర్వ్ రేంజి వర్క్సు షాపులవద్ద 24-7-1952 తేదీ గురువారం ఉదయం 10 గంటలకు బహిరంగ వేలమున అమ్మబడును అమ్మకపు షరతులు దిగువ సంతకము గల వారిమండి తెలిసికొనవచ్చును.

బి బి శాస్త్రి,
డిస్ట్రిక్టు హైర్ ఆఫీసరు, కృష్ణా

బళ్లారి అఫిషియల్ రిసీవరుగారి కోర్టునుండి ఇన్సాల్వెంటు ఆక్టు 33/64-వ సెక్షన్ల ప్రకారం నోటీసు

బి సి నెం 1 & 2/51 (సబ్ కోర్టు) ఇన్సాల్వెంటు శ్రీ వి ఎం కృష్ణమూర్తి పై ఇన్సాల్వెన్సీ విషయమున ఋణదాతలు తమ బాకీలను అఫిషియల్ రిసీవరుగారివద్ద 25-7-1952 తారీఖున రుజువు చేయవలెనని ఇందుమూలముగా తెలియజేయడమయినది.

(సం) యం. రామరావు,
అఫిషియల్ రిసీవరు, బళ్లారి

Edited, Printed & Published by S Sambhu Prasad at the Andhra Patrika Press, No 7 Thambu Chetty Street, Madras.

రాష్ట్రవార్తలు

విజయవాడ

- గవర్నరుపేటలో "శ్రీనటరాజ లలితకళా సమితి ప్రారంభోత్సవము యీ నెల 26వ తేది జరుపబడెను రాత్రి శ్రీ గొర్తి రామరాజుగారిచే "శ్రీకృష్ణరాయబారము" శ్రీపట్నాల మల్లేశ్వరరావుగారిచే తులసీ జలంధరము, హరికథాగానములు జరుపబడెను అధ్యక్షులు మాట్లాడుతూ సమితి స్థాపకులు అగు చేవూరి గోవిందాచార్యులుగారును, వెంకటేశ్వరరావుగారును యిందు నూతనవిద్యార్థులకు సంగీత సాహిత్యములు మృదంగము, వీణెలు, హార్మోనియం ఉచితముగా నేర్పుటకు స్థాపించారని చెప్పారు

పెంటపాడు

మదరాసు రివిన్యూశాఖ డిప్యూటీ డైరెక్టరు డా॥ యం డి పాల్ పశ్చిమ గోదావరిజిల్లా విద్యాధికారితో కలిసి గత 26వ తేదీ యిచటి మిక్స్డ్ బేసిక్ ట్రేయినింగ్ స్కూలు కు వచ్చారు విద్యాలయం హెడ్మాస్టరు డి వెంకటస్వామిగారు విద్యాలయంలో నడుపబడుతున్న వివిధ తరగతులకు ముఖ్యంగా నేత తరగతి, మోడల్ స్కూల్ చూపించారు డిప్యూటీ డైరెక్టరు గారు శిక్షణపొందుతున్న వారి సమావేశంలో ప్రసంగించారు విద్యార్థులు ముఖ్యంగా బేసిక్ విద్యాభ్యాసం చేస్తున్నవారు న్యాయానుభవం ద్వారావిద్య నేర్చుకోవాలని హితవుచెప్పారు

జగ్గయ్యపేట

ఈగ్రామములో తుమ్మెపల్లి సూర్యనారాయణగారి యింటియందు, బీదర్వాస్తవ్యులు, దత్తాత్రేయ కేశవదాస్ భాగవతార్ గారిచే "భక్తకులసీదాసు" సంపూర్ణ రామాయణము 8వ తేదీ నుండి హిందీ కీర్తనలతో హరికథా కాలక్షేపము 8 రోజులపాటు జరుపబడినది 6వ తేదీ రాత్రి పట్టాభిషేకము జరిగినది హరిదాసుగారికి పౌరులు సుమారు 600 రూ బహూకరించారు

చీరాల

స్థానిక పత్రికా రచయితల సంఘం ఆర్ జేవేంద్రనాథరం పంతులుగారి అధ్యక్షతన సమావేశమై మధ్యప్రదేశ గవర్నరుగా నియమింపబడిన డాక్టరు భోగరాజు పట్టాభి సీతారామయ్య పంతులుగారికి ఇండియన్ రిపబ్లిక్ ఉపాధ్యక్షుడుగా ఎన్నుకైన సర్వేపల్లి రాధాకృష్ణన్ గారికి అభినందనములు దెల్పుచూ తీర్మానములు చేశారు

ఇచ్ఛాపురం

జూలై 1-న స్థానిక డిప్యూటీ తహశీలుదారు కొండా పాపారావు వ్యవసాయ డివిజనల్ మేజిస్ట్రేటరు ఎన్ ఎం భుక్తాగార్ల అధ్యక్షతన తాలూకాఫీసు ఆవరణలో జాతీయ పతాక ప్రతిష్ఠాపనోత్సవము జరిగింది. హైస్కూలు ఉపాధ్యాయుల విద్యార్థులు మొదలగు వారితో వూరేగింపు జరిగింది పుత్సవానంతరం, పిల్లలకు పాపారావుగారు మిఠాయి పంచిపెట్టారు.

సంగారెడ్డి

స్థానిక ప్రాథమిక పాఠశాల వార్షికోత్సవము మల్లారెడ్డిగారి అధ్యక్షతన జూలై 17-వ జరిగింది రామచంద్రారెడ్డి, వెంకటరెడ్డి, కె లక్ష్మయ్య, ఎల్లయ, ఆగమయ్య, నర్సింహులు మైనులాభోర్డీన్ గార్లు విద్యావిషయమై ఉపన్యాసము లిచ్చారు విద్యార్థులు "మాబడి" అనేనాటకము ప్రదర్శించారు

దిమిలి

30 వ తేదీన ఈ గ్రామ (విశాఖజిల్లా) సేవాసంఘ కార్యవర్గమునకు యీ దిగువవారు ఎన్నికైనారు అధ్యక్షులు శ్రీ పప్పలబాపన్నాయుడు (ఎం. ఎల్ ఎ) ఉపాధ్యక్షుడు శిష్టాపురుషోత్తం పంతులు, ప్రధాన కార్యదర్శి పి సూర్యనారాయణమూర్తి, సహాయ కార్యదర్శి గేదెల దాలినాయుడు కన్వీనర్, గగనం ఆదిమూర్తి ఆంధ్రరాష్ట్రమును వెంటనే యేర్పాటు చేయాలని, కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు ఆహార ధాన్యాలపై కంట్రోలు తొలగించినందుకు రాజాజీ ప్రభుత్వాన్ని అభినందించారు. గ్రామ సేవాసంఘంలో ప్రాథమిక సభ్యులను చేర్చుకొనుటకు అణా సభ్యత్వి రుసుముకు నిర్ణయించడమైనది

తిరుపతి

స్థానిక పత్రికా విలేఖరులసంఘం వారు, 9వ తేదీన సి వెంకటేశ్వర్లు గారి అధ్యక్షతన సమావేశమై "హిందూపత్రిక మాజీ ముఖ్యసహాయ సంపాదకుడగు కె వి విశ్వనాథఅయ్యర్ మృతికి సంతాపం వెల్లడించారు విశ్వనాథ అయ్యర్ దక్షిణభారత పత్రికా విలేఖరులసంఘ మాజీ అధ్యక్షుడుకూడా ఆయన జ్ఞాపకార్థం సముచితమైన స్మారకచిహ్నం యేర్పాటు చేయవలసిందిగా దక్షిణభారత పత్రికా విలేఖరుల సంఘాన్ని కోరుతూ తీర్మానం చేశారు

ఈ రైల్వే స్టేషన్‌మాస్టర్ యస్ అరుణాచలముదలియార్ గారు, ఉద్యోగమందుండి రిటైరు అవుతున్న సందర్భమున, గత 29వ తేదీన, రైల్వే స్టేషన్ సిబ్బంది వీడ్కోలు సభ జరిపారు పురప్రముఖులు చాలామంది హాజరైనారు రిలీవింగ్ స్టేషన్‌మాస్టరు ఆర్ కృష్ణరావుసభకు అధ్యక్షత వహించారు జహీర్ హుసేన్ సాహెబ్ వీడ్కోలుపత్రం సమర్పించారు యన్ ముత్తురెడ్డిగారి వందనాలతో సభ ముగిసింది.

నర్సాపురం చేపల మార్కెట్ తగాదా

చట్టరీత్యా చర్య గైకొనుటకు పంచాయితీ బోర్డు నిర్ణయం

నరసాపురం, జూలై 10 మార్కెటు కంట్రాక్టరు శిధాని పేర్రాజుగార్కి చేపల వమ్ముచారికి రాజీ కుదరకపోవుట వలన 7వ తేదీ ఉదయము బోర్డు సభ్యులు సమావేశమై నూతనముగా ఏర్పడిన చేపల బజారు విషయమై చట్టరీత్యా చర్య తీసికొనుటకు ఎగ్జిక్యూటివు ఆఫీసరుకు అధికారము యిస్తూ తీర్మానం చేశారు

మత్స్య పారిశ్రామిక సంఘము వారు, యితర రాజకీయ పార్టీలవారు మొన్న సాయంకాలము బజారునందు బహిరంగసభ జరిపారు సభికు కె నరసింహారావుగారు అధ్యక్షత వహించారు డైలీ మార్కెటు కార్యదర్శి చెమకు బంగారావుగారు మాట్లాడుతూ, మార్కెట్ కంట్రాక్టరు విక్రయ వారులనుండి దౌర్జన్యముగ పన్నులు వసూలు చేస్తున్నందున, యీ అన్యాయమును అరికట్టుటకు యువజన సంఘంవారు 15 మంది, కాంగ్రెసువారు 8 గురు రోజుకు యిద్దరు చొప్పున పికెటింగ్ ప్రారంభించినందున కంట్రాక్టరు 144వ సెక్షన్ జారీ చేయించినట్లు చెప్పారు

- నోరి నారాయణమూర్తి, కామాని సత్యనారాయణ, కవురు మూర్తన్న, పరకాల రమణారావు, అర్రిరాసు దేవరావు గారలు పంచాయితీ బోర్డు యొక్క పరిపాలనను ఖండిస్తూ ప్రజలకు డైలీ మార్కెటుయందలి విక్రయదార్లు యిక్కట్లను తెలియచేశారు

కె నరశింహారావుగారి తుదిపలుకులతో సభ చాలించబడెను. స్వ వి

చిత్తూరులో కలరా ఉధృతం

8 మంది మరణం

చిత్తూరు, జూలై 14 సుమారు వారంరోజులునుంచి చిత్తూరు పట్టణమందు కొన్నివార్డులలో కలరావ్యాధి ప్రబలంగా ఉన్నది నిన్నటివరకు 34 మందికి తగిలినట్లును, 8 మంది మరణించినట్లున్ను తెలిసినది మునిసిపల్ ఆరోగ్యశాఖవారు వ్యాధి నివారణకై తగు చర్యలు తీసుకుంటున్నారు (స్వ వి)

స్థానిక సంస్థల ఎన్నికలు

ప్రభుత్వ ఉత్తర్వు

రానున్న స్థానిక సంస్థల (జిల్లా బోర్డులు, మున్సిపాలిటీల) ఎన్నికల సందర్భంలో వాచర్లను నియమించవలసిన అవసరం లేదని, రాష్ట్ర ప్రభుత్వం అన్ని స్థానిక సంస్థలకు ఒక సర్క్యులర్ పంపింది

కర్నూలు గుత్తిరోడ్డుపై బస్సు ప్రమాదం:

చనిపోయిన వారిలో 4 గురు బాలికలు ఒకబాలుడు

కర్నూలు, జూలై 14 ఈ నెల 9-వ తేదీన కర్నూలు గుత్తి రోడ్డుపై జరిగిన బస్సు ప్రమాదము (యీ 11 వ తేదీ పత్రిక ప్రకటింపబడినది) లో చనిపోయిన వారు 4 గురు బాలికలు, ఒక బాలుడు మొత్తం ఐదుగురు మాత్రమేనని (ఆరుగురుకాదు) తెలియవచ్చింది. చనిపోయినవారి పేర్లు తిరువాలీ (18 సం॥ రాలు) పన్నబీ (15 సం॥ రాలు) మాసురబీ (7 సం॥ రాలు) జహీరాబి (12 సం॥ రముల బాలుడు) ఈప్రమాదంలో తీవ్రంగా గాయపడిన మాసుంబీ కర్నూలు ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందున్నది

ఈ ప్రమాదమునకు సంబంధించిన బస్సుకు బస్సు డ్రైవరుకు లైసెన్సులు వున్నవి

కోడిగుంపల

ఈ గ్రామంలో యువజనసంఘం 5 తేదిన స్థాపించి వారు 40 మంది సభ్యులుగా చేరారు అధ్యక్షుడు ధనియాల కొండయ్య ఉపాధ్యక్షుడు విరిగినేని చంచయ్య కార్యదర్శి పునుకు బాటి కొండయ్య సహాయ కార్యదర్శి కొల్లా కొండయ్య కోశాధికారి భిట్టరు శెట్టి వెరికలశెట్టి యేకగ్రీవముగా ఎన్నుకొనబడిరి.

మదనపల్లి

రాయలసీమ ఠాగునివారణ కమిటి అధ్యక్షులు శ్రీ ఎన్ పి వెంగల్‌రాయ నాయుడుగారు, స్థానిక మహాత్మా గాంధి విద్యార్థిభవన్ వసతిగృహానకు మూడుమూటలు బియ్యమును విరాళముగా నిచ్చాను

వెంకటగిరి

వెంకటగిరి సివిల్ అసిస్టెంటు సర్జను కెప్టన్ యస్. రామచంద్రరావుగారు గూడూరికి బదిలీకాబడిన సందర్భములో వెంకటగిరి హరిజన సంఘము వారు వారికి బాలికా ఉన్నత పాఠశాలలో వీడ్కోలు విందు చేశారు ఉభయ భాషా ప్రవీణ యం వెంకటసుబ్బయ్యగారు సభకు అధ్యక్షుడు వహించారు సభలో శ్రీ కె మణ్మఖం ఎం ఎల్ ఎ గారు రచించిన పద్య పంచకము సన్మానపత్రము సమర్పించారు. వారిచికిత్సా నిదానము గూర్చి శ్రీ కె మణ్మఖం ఎం ఎల్. ఎ శ్రీ పి వెంకటస్వామి రెడ్డి ఎం ఎల్ ఎ మొదలగు పురప్రముఖులు సభలో ప్రసంగించారు శ్రీ రామచంద్రరావుగారు వారి సన్మాన సత్కారములకు ఉచితరీతి కృతజ్ఞత తెలిపారు.

క్రీడారంగం:

15వ ప్రపంచ ఒలింపిక్ తొలి పోటీలు ప్రారంభం

హెల్సింకీ జూలై 15 15 వ ప్రపంచ ఒలింపిక్ ఆటల పోటీలలో మొదటిరోజు నేడిక్కడ ప్రారంభమైనవి ఒలింపిక్ కమిటీ అధ్యక్షుడు ఫాన్ ఫ్రెంకెల్ ఇండియా, యుగోస్లావియాలమధ్య ఫుట్‌బాల్ పోటీని ప్రారంభిస్తూ ఆరుభాషలల్లో ప్రారంభ ప్రస్తావన చేశారు.

ఒలింపిక్ పోటీదార్లు విడుదలకోసం ఏర్పాటయిన ఒలింపిక్ నగరులో ఈవేళ ఇండియాపతాకంకూడా ప్రతిష్ఠించబడ్డది ఈవేళనే ఇండియాతో పాటుగా ప్రవేశించిన మరి 10 దేశాలతో కలిపి మొత్తం 37 దేశాల జండాలు ఎగురుతున్నవి ఇండియా, ట్రినిడాడ్, (మధ్య అమెరికా దీవులు), జమైకా (మధ్యఅమెరికా దీవులు), బెల్జియం, న్యూజిలాండ్, ఆస్ట్రేలియా, సార్, లక్సెంబర్గ్, పింగపూర్, పయాం, గోల్డ్‌కోస్ట్ (పశ్చిమ ఆఫ్రికా) లు ఈవేళ ఒలింపిక్ నగర్‌లో ప్రవేశించినవి

19 వ తేదీన ఉత్సవాలకు ఒలింపిక్ స్టేడియంలో సమగ్ర-ప్రారంభోత్సవం జరుగుతుంది ఆనాడు పోటీలలో పాల్గొనే వివిధదేశాల ప్రతినిధులు జాబితాలు తీర్చి ఊరేగటం, ఒలింపిక్ స్టేడియంలో ఒలింపిక్ జ్యోతిని వెలిగించటం మొదలైన కార్యక్రమాలు జరుగుతవి

నేటి ఆటల ఫలితాలు

ఈవేళ ఫుట్‌బాల్, బాస్కెట్ బాల్, హాకీపోటీలు కొన్ని జరిగినవి ఫుట్‌బాల్-యుగోస్లావియా ఇండియాను ఓడించింది. (10-1) ఆటమధ్యభాగపు స్కోరు 5-0 డెన్మార్కు గ్రీసును (2-1), పోలెండ్ ఫ్రాన్సును (2-1) హంగరీ రుమేనియాను (2-1) సోవియట్ యూనియన్ బల్గేరియాను (2-1) ఓడించినవి చివరి పోటీకి అరగంట ఎక్కువ వ్యవధి కావలసి వచ్చింది.

బాస్కెట్ బాల్-బెల్జియం స్విట్జర్లాండ్ నూ(59-49), ఇటలీబర్మా నీ (49-37), గ్రీస్ ఇజ్రేల్‌నూ (54-52) కెనడా రుమేనియానూ (72-51), కెనడా ఇటలీనీ (68-57) ఓడించినవి.

హాకీ-బెల్జియంఫ్రాన్సునుఓడించినది (6-0)

ఈతలో సోవియెట్ ప్రతినిధి ప్రతిభ

సోవియెట్ ఈత బృందం ప్రతినిధులు అభ్యాసం చేసుకుంటున్న సందర్భంలో ఒక ప్రతినిధి వెయ్యిమీటర్ల దూరాన్ని (3280 అడుగుల 9½ అంగుళాలు) 12 నిమిషాల 40 సెకండ్లలో ఈది అందరినీ ఆశ్చర్యన కి తు లు గా చేశాడు అతడి పద్ధతిచూస్తే 1500 మీటర్ల పందాన్ని 19 నిమిషాల్లో పూర్తిచేసేటట్లు కనిపిస్తున్నాడు

ఇండియా ఒలింపిక్ హాకీజట్టు ఒలింపిక్ పోటీలయిన తరువాత జర్మనీ, యూరప్‌లలో పర్యటన జరుపుతుంది.

ఇండియా ఒలింపిక్ జట్టుకు ప్రభుత్వ సహాయం

న్యూఢిల్లీ, జూలై 15 ఇండియా ఒలింపిక్ జట్టు ఖర్చులకోసం భారత ప్రభుత్వం 1,25,000 రూపాయల విరాళం ఇస్తున్నదని ప్రధాని నెహ్రూ నేడు పార్లమెంటులో చెల్లడించారు. విదేశాలలో అంతర్జాతీయ పోటీలకు భారత ప్రతినిధులను పంపే నిమిత్తం భారత ప్రభుత్వం 1950-51 లో 37,776 రూపాయలనూ, 1951-52 లో 10 వేల రూపాయలను ఇచ్చినట్లు విద్యాశాఖ కార్యదర్శి కె డి మాలవియా తెలియజేశారు

4 మాస్కోలో ఆగస్టులో జరిగే ప్రపంచ వాలీబాల్ పోటీ, వచ్చే ఇండియా జట్టులో పోటీలకు తిరువాన్కూర్ కొచిన్ ప్రతినిధులు మాదస్వామి సువేరుకాలు పేరు కలకత్తా వచ్చాయి.

ప్రపంచ వాలీబాల్ పోటీకి జపాన్ కు వెళ్ళటానికి వీల్లేదని జపాన్ విదేశాంగ కార్యాలయం నిషేధించింది

మదరాసు పౌర, గ్రంథాలయ చట్టం

పరిశీలనార్థం వచ్చేనెల పటమటలో ప్రత్యేకసమావేశం

పటమట, జూలై 14 ఈ నెల 10 వ తేదీ మధ్యాహ్నం 2½ గంటలకు గుంటూరులో ప్రార్థన సమాజ మందిరములో ఆంధ్రదేశ గ్రంథాలయ సంఘ పాలకవర్గ సమావేశం సంఘాధ్యక్షులు శ్రీ గాడిచర్ల హరిసర్వోత్తమరావు గారి అధ్యక్షతన జరిగినది

సంఘ సేవా పరాయణి కలగరపిచ్చమ్మగారి మరణమునకు సంతాపము తెలిపిన పిమ్మట, ఇండియన్ యూనియన్ ఉపాధ్యక్షులుగ ఎన్నికైన డా॥ సర్వేపల్లి రాధాకృష్ణయ్య గారిని అభినందిస్తూ మధ్యప్రదేశ్ గవర్నరుగ డా॥ భోగరాజు పట్టాభి సీతారామయ్య గారి నియామకముపట్ల హర్షమును ప్రకటిస్తూ తీర్మానములు చేయబడినవి

మదరాసు పౌర గ్రంథాలయ చట్ట పరిశీలనార్థం ఆగస్టు నెలలో పటమటలంకలో జరుపుటకు నిర్ణయించిన ప్రత్యేక సమావేశానికి అధ్యక్షులుగ శ్రీ గాడిచర్ల హరిసర్వోత్తమ రావు గారిని, ప్రారంభకులుగ మదరాసు విద్యామంత్రి గౌ॥ డా॥ యం వి కృష్ణారావు గారిని ఆహ్వానించుటకు నిర్ణయించుకొన్నారు. పై సమావేశానికి పిమ్మట వరుసగా 3 దినాలు ఆంధ్రదేశ గ్రంథాలయ సంఘము, దీని అనుబంధ సంఘాల కార్యదర్శుల సమావేశం కూడ జరుపుటకు నిర్ణయించారు

ఆంధ్ర విశ్వవిద్యాలయ రజతోత్సవ నిధికి సంఘ పక్షాన రు 51 పంపుటకు తీర్మానము జరిగినది. (ఒ వి)

భద్రాచలం హైస్కూలు ప్రభుత్వస్వాధీనం

భద్రాచలం, జూలై 5 ప్రభుత్వ ఉత్తర్వులకు అనుసరించి స్థానికబోర్డు హైస్కూలు మద్రాసు ప్రభుత్వస్వాధీనమైనది ఈ బడిని మోడల్ హైస్కూలుగా చేస్తారు తూర్పు గోదావరిజిల్లా విద్యాశాఖాధికారి కె వీరభద్రస్వామిగారు స్వాధీన పర్చుకొని కొత్త హెడ్మాస్టరు వచ్చేవరకూ లోగడ హెడ్మాస్టరుగా వున్న టి సత్యనారాయణగారిని ఆ పదవికి నియమించారు

ఈ హైస్కూలుకు సంబంధించిన హాస్టలును ప్రభుత్వం తీసుకొనలేదు ఇందుమూలమున కొంతమంది పిల్లలు టి సి లు తీసికొని వెళ్లిపోయారని తెలియచున్నది హాస్టలు 1946 వ ఈ పరిసర పల్లెల పిల్లల కొరకయ్యమునకై స్థాపించారు. (స వి)

హెచ్చుధరకు నూలు అమ్మిన నేరం

మంగళగిరి, జూలై 8 గుంటూరు ఫస్టుక్లాస్ మాజస్ట్రేటు శ్రీ సుబ్బయ్య పంతులుగారు, నూలు వర్తకులు అగు జంజనం సుబ్బయ్య గారికి నూలు హెచ్చుధరకు అమ్మినందులకు కోర్టు లేచువర్కు కి తు, రు50/-లు జుర్మానా విధించారు (స్వ వి)

మంగళగిరి సబ్‌తాలూకా మార్కెటింగ్‌సొసైటీఎన్నికలు

మంగళగిరి సబ్ తాలూకా మార్కెటింగు సొసైటీ ఎన్నికలు జరుపబడినవి అన్నె సంజీవయ్య గారు అధ్యక్షులు, వెనిగండ్ల తాతయ్యగారు ఉపాధ్యక్షులు గా ఏకగ్రీవముగా ఎన్నుకొనబడిరి (స్వ వి.)

గూడ్సు రైలుక్రింద ఒకవ్యక్తి మరణం

కుర్లూరుపేట, జూలై 11 కూర్లూరుపేట గ్రామ వాస్తవ్యుడు మూర్తి వెంకట నారాయణ అను ఒక వ్యక్తి నిన్న రాత్రి గూడ్సు రైలుక్రిందపడి మరణించాడు పంచాయతీదార్లు ఆత్మహత్య అని దృఢపరిచారు.

హాలిడే 77, లోసన్ 69, విల్సన్ 4, లెస్టర్ (అవుటు కాలేదు) 110, వాట్సన్ 12, యార్డ్‌లీ (అవుటుకాలేదు) 18 ఎక్స్‌ట్రాలు 8, మొత్తం 4 వికెట్లకు 298 ఇండియా తొలర్లలో చౌధరి, పిందేలు చెరి 2 వికెట్లనూ తీసుకున్నారు

బెంగుళూరు హాకీ

బెంగుళూరు, జూలై 15. ఇక్కడ జరుగుతున్న మహారాజా గోల్డ్ కప్ హాకీ టూర్నమెంటు క్వార్టర్ ఫైనల్సులో మదరాసు హాకీ ఎసోసియేషన్ జట్టు 515 కమాండ్ వర్క్ షాప్ జట్టును ఓడించి (4-3,) సెమిఫైనల్సులో ప్రవేశించింది. మదరాసు తిరపున జిమ్మీ కార్, సుబైనాథన్‌లు చెరి 2 గోలలనూ, కమాండ్ జట్టుతరపున బోసెఫ్ 2, వోహన్‌రాజ్ ఒక గోలనూ చేశారు మదరాసు జట్టు సెమిఫైనల్స్‌లో టుబాకో మాన్యుఫాక్చరర్స్ జట్టును ఎదుర్కొంటుంది.

రేడియో

జూలై 18 శుక్రవారం

విజయవాడ

ఉ॥ 7 తెలుగున వా॥ 7-15 మద్రాసు (బి) వలె, 7-30 మద్రాసు వలె, 8 ఆంగ్లమున వార్తలు

మ॥ 12-30 మాధ్యమిక పాఠశాలా విద్యార్థులకు, 1 మద్రాసు (బి) వలె 1-30 మద్రాసు (ఎ) వలె, 1-40 హిందీలో వా॥ 1-50 తెలుగున వా॥ 2 మద్రాసు (బి) వలె, 2-15 ఉన్నత పాఠశాలా విద్యార్థులకు, 4 ప్రాథమిక పాఠశాలా విద్యార్థులకు

సా॥ 5-30 త్రోవసుంట షేక్ హాస్సేన్ సాహెబ్ నాదస్వరం, 6-10 స్థానిక ప్రకటనలు, వాతావరణ 6-20 గీతమంజరి (రి) 6-30 గ్రామస్థుల కార్యక్రమం, ఏటివొడ్డున వెదురు జానపదగీతం విశేషాలు, ఆధునిక పరిశ్రమలు (ప్రసంగం), 7 తెలుగున వా॥ 7-15 గ్రామస్థుల కార్యక్రమం; గీతమాలిక (రి) 7-30 సంగీత శిక్షణ, 7-45 చలనచిత్రసమీక్ష, 8 వర్తనశాల హరికథ పి సర్వేశ్వరరావు, 9 ఆంగ్లమున వా॥ 9-15 గానసుధ (రి).

మద్రాసు (ఎ)

ఉ॥ 7 స్వాగతం, 7-15 తమిళమున వా॥ 7-30 కుమారి మణ్యన్, 8 ఆంగ్లమున వా॥ 12-30 మాధ్యమిక పాఠశాలా విద్యార్థులకు (తమిళం) 1 మహిళామండలి (తమిళం) 1-30 గీతమంజరి (రి), 1-40 హిందీలో వా॥ 1-50 గీతమంజరి (రి) 2 తమిళమున వార్తలు, 2-10 మద్రాసు (బి) వలె, 2-15 ఉన్నత పాఠశాలా విద్యార్థులకు (తమిళం); 4 ప్రాథమిక పాఠశాలా విద్యార్థులకు, పాశ్చాత్య సంగీతం (రి),

సా॥ 5-30 ఇంగ్లండు - ఇండియా క్రికెట్‌మాచ్ సమీక్ష (ఆంగ్లం), 6 ఆంగ్లమున వార్తలు, 6-10 స్థానిక ప్రకటనలు వాతావరణం, వాణిజ్య వార్తలు (ఆంగ్లం), 6-20 ఎస్ ఎస్ పంచాపకేశన్, (గాత్రం), 7 పళని జయలక్ష్మి (రి), 7-15 తమిళమున వార్తలు, 7-30 ఎమ్ యస్ సుబ్బలక్ష్మి (రి), 7-45 జంత్ర సమ్మేళనం, 8 వి. శ్రీకంఠయ్యర్ వీణ, 8-30 ఇంగ్లండు - ఇండియా క్రికెట్‌మాచ్ సమీక్ష (ఆంగ్లం), 9 ఆంగ్లమున వార్తలు, పేటాజే పక్షులు (ఆంగ్ల ప్రసంగం); 9-30 మద్రాసు (బి) వలె, 10-15 ఇంగ్లండు - ఇండియా క్రికెట్‌మాచ్ సమీక్ష (ఆంగ్లం),

మద్రాసు (బి)

ఉ॥ 7 తెలుగున వార్తలు, 7-15 పాలఘాట్ కె వి నారాయణస్వామి (రి), 7-30 మద్రాసు (ఎ) వలె;

మ॥ 12 కార్మికుల కార్యక్రమం, 12-30 మాధ్యమిక పాఠశాలా విద్యార్థులకు; 1 గీతమాలిక (రి), 1-30 ఆంగ్లమున వార్తలు, 1-40 గీతమంజరి (రి), 1-50 తెలుగున వార్తలు, 2 వయొలిన్, నిలయవిద్వాంసుడు, 2-15 ఉన్నత పాఠశాలా విద్యార్థులకు, 4 ప్రాథమిక పాఠశాలా విద్యార్థులకు, 4-30 మద్రాసు (ఎ) వలె,

సా॥ 5-30 కె వి జానకి (గాత్రం); 5-45 టి వి గోపాలకృష్ణన్ 6-30 గ్రామస్థుల కార్యక్రమం, ఏటివొడ్డున వదురు (జానపదగీతం), విశేషాలు, ఆధునిక పరిశ్రమలు, ప్రకటనలు, ధరల వాతావరణం, 7-30 పాశ్యపుస్తక ప్రచురణకర్తలు (కన్నడ ప్రసంగం) 7-45 మద్రాసు వలె, 8 ఇరండు బోడిగళే (తమిళ నాటిక), 8-30 టి ఆర్. మహలింగం వేణువు, 9 ఆంగ్లమున వా॥ 9-15 మద్రాసు (ఎ) వలె, 9-30 శ్రోతలు కోరినపాటలు (రి) 10 భజనావళి కె మల్లికార్జునరావు

హైదరాబాదు

ఉ॥ 7 తెలుగున వా॥, 7-15 జి. నాగేశభట్ (గాత్రం), 7-45 ప్రభావతి ముమ్‌తాజ్ (గాత్రం), 8 ఆంగ్లమున వా॥, 8-15 ఘజల్ అబుల్ గనీ, 8-25 తిబ్బా మహమ్మద్ ఖాన్, 8-35 గీత్ (రి), 8-45 ఖ్యాల్ అసావేరి, ప్రభావతి ముమ్‌రఫ్, 9 ఉర్దూలో వా॥

మ॥ 12-30 ఆనంద లహరి (రి), 12-50 మహారాష్ట్రమున వా॥, 1 ముఖేశ్ (రి), 1-10 సంగీతసుధ (రి), 1-30 ఆంగ్లమున వా॥ 1-40 భక్తిమంజరి (రి), 1-50 తెలుగున వా॥.

సా॥ 5-30 మరాఠాష్ట్రమున కార్యక్రమం; 6 ఆంగ్లమున వా॥; 6-10 స్థానిక ప్రకటనలు, 6-15 జి నాగేశభట్, 6-45 గ్రామసీమ. సత్యభామ అలుక (పురాణం); 7 తెలుగున వా॥, 7-15 గ్రామసీమ పదాలు(రి), పెరటితోటలు ప్రసంగం, వీణ (రి), విశేషాలు, మార్కెటుధరలు, వాతావరణం 7-45 కన్నడమున వా॥; 8 ఉర్దూలో వా॥ 8-15 చరిత్రలో పండేళం ఉన్నదా? చర్చ, 8-30 ఘజల్ అబ్దుల్ ఘనీ, 8-40 ఖ్యాల్ దుర్గ ప్రభావతీ ముమ్‌తఖ్, 8-50 ఏ ఐ ఆర్ ఉత్తర ఆర్కెస్ట్రా, 9 ఆంగ్లమున వా॥, 9-15 హిందీలో వా॥, 9-30 నిశీథము (నాటిక), 10 గీతాంజలి (రి)

మదనపల్లిలో వర్షం

మదనపల్లె, జూలై 15 క్రితంవారం యీప్రాంతంలో 4 దుక్కుల వర్షం కురిసింది పేల చల్